12-1Pg1FB 1 VJA_12-1Pg1FB.qxd 12/Jan/26 12:13 AM Page 1

ఆదివారం అనుబంధం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ
: fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
12-1-2026 సోమవారం సంపుటి: 31 సంచిక: 342 పేజీలు: 12 వెల: 6.50

కివీస్ జట్టుపై భారత్ విజయం 2లో

చేనేతలకు సంక్రాంతి శుభవార్త

## పోలవరం-నల్లమలసాగర్‌పై నేడు 'సుప్రీం'లో విచారణ

### తెలంగాణ పిటిషన్‌పై న్యాయపోరాటానికి ఏపి సిద్ధం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.జనవరి11:** పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును సవాలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరగనున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం న్యాయపోరాటానికి పూర్తిస్థాయిలో సన్నద్ధమైనట్లు సమాచారం. ఈ కేసులో రాష్ట్రం తరఫున బలమైన వాదనలు వినిపించేందుకు సిద్ధం కావాలని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు న్యాయ బృందాన్ని, ఉన్నతాధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన ఈ అంశంపై సీనియర్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సుప్రీంకోర్టులో ఆంధ్రప్రదేశ్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించనున్నారు.ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ ఈ కేసుకు సంబంధించిన అన్ని రికార్డులను, కీలకమైన సమాచారాన్ని వెంటనే న్యాయవాదుల బృందానికి అందించాలని అధికారులను ఆదేశించారు. జలవనరుల శాఖ ప్రత్యేక కార్యదర్శి సాయి ప్రసాద్, సలహాదారు వెంకటేశ్వరరావు, ఇంజినీర్ ఇన్‌చీఫ్ నరసింహమూర్తి, అంతర్రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు, న్యాయవాదులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఏటా గోదావరి నది నుంచి సుమారు 3000 టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోతోందని, అందులో నుంచి కేవలం 200 టీఎంసీల నీటిని మాత్రమే ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమకు తరలించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి వివరించారు. దిగువ రాష్ట్రంగా మిగులు జలాలను వాడుకునే హక్కు గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ (బిజూదీగి) అవార్డు ప్రకారమే ఆంధ్రప్రదేశ్‌కు ఉందని ఆయన స్పష్టం చేశారు. 'మేం స్నేహ హస్తం అందిస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేసేలా కోర్టుకు వెళ్లడం విచారకరం' అని మంత్రి నిమ్మల వ్యాఖ్యానించారు. సముద్రంలో కలిసిపోతున్న నీటిని కరవు పీడిత ప్రాంతమైన రాయలసీమను సస్యశ్యామలం చేయడానికి వాడుకోవడంలో తప్పేంటని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఇతర రాష్ట్రాల హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లదని, కేవలం మిగులు వరద జలాలను మాత్రమే వినియోగించుకుంటామని ఆయన పునరుద్ఘాటించారు. ఇప్పటికే ప్రాజెక్టు సాధ్యాసాధ్యాల నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించామని, వారి సూచనల మేరకు మార్పులు చేస్తున్నామని తెలిపారు.ప్రస్తుతం డీపీఆర్ కోసం పిలిచిన టెండర్లు కేవలం ప్రాథమిక సన్నాహక చర్యలు మాత్రమేనని, అన్ని చట్టపరమైన అనుమతులు పొందిన తర్వాతే ప్రాజెక్టు పనులను ప్రారంభిస్తామని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు.



## శాంతి భద్రతలకు విఘాతం సహించం

### విశాఖ పోలీసుల పనితీరును ప్రశంసించిన సిఎం చంద్రబాబు

### పోలీసుల అదుపులో మహిళపై దాడి కేసు నిందితుడు

**విజయవాడ, జనవరి 11,ప్రభాతవార్తప్రతినిధి:** శాంతి భద్రతల పరిస్థితులకు విఘాతం కలిగిస్తే ఏమాత్రం సహించనని సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు.ప్రత్యేకించి మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాల విషయం కఠినంగా ఉంటామన్నారు. విశాఖపట్నంలో ఓ మహిళపై జరిగిన దాడి వెనుక వాస్తవాలను ఛేదించి, నిందితుడిని అదుపులోకి తీసుకున్న విశాఖ నగర పోలీసులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. రెండు రోజుల క్రితం విశాఖలో విజయదుర్గ అనే మహిళను జగదాంబ సెంటర్‌లో ఓ వ్యక్తిదాడి చేసి, దుర్భాష లాడినట్టు ఆమె సోషల్‌మీడియాలో పోస్ట్ చేసిన అనంతరం పోలీసులకు సమాచారం అందించారు.దీనిపై తక్షణమే స్పందించిన పోలీసులు ఈ ఘటనకు >>2



## నేడు నింగిలోకి 'అన్వేష్'

### ఉదయం గం.10.18కి పిఎస్ఎల్‌వి-సి62 రాకెట్ ప్రయోగం

**సూళ్లూరుపేట, జనవరి 11 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి ప్రయోగించనున్న పిఎస్ఎల్‌వి-సి62 రాకెట్ ప్రయోగానికి కౌంట్‌డౌన్ ఆదివారం ప్రారంభమైంది. ఇందుకు సంబంధించి 11 గంటల 48 నిమిషాలకు ప్రారంభమైన కౌంట్‌డౌన్ 22 గంటల 30 నిమిషాలు కొనసాగుతుంది. అనంతరం సోమవారం ఉదయం 10 గంటల 18నిమిషాలకు పిఎస్ఎల్‌వి-సి62 రాకెట్ శ్రీహరికోటలోని మొదటి లాంచ్ ప్యాడ్ నుంచి నింగిలోకి దూసుకెళుతుంది. ఈ రాకెట్ ద్వారా న్యూస్పేస్ ఇండియా రూపొందించిన 9వ వాణిజ్య ఉపగ్రహం ఇఓఎస్-ఎన్1 (అన్వేష్)ను కక్ష్యలోకి ప్రవేశపెడతారు. వీటితో పాటు మరో 15మైక్రో శాటిలైట్లను సూర్యావర్తన కక్ష్యలోకి పంపుతారు. ఇందులో 8 విదేశీ, 7 స్వదేశీ మైక్రో శాటిలైట్లు ఉన్నాయి. 260టన్నుల బరువుగల ఈ రాకెట్ 44.4మీటర్ల ఎత్తు ఉంటుంది. నాలుగు దశల్లో ఈ ప్రయోగం జరుగుతుంది. 600 కిలో మీటర్ల ఎత్తుకు చేరుకుని సూర్యావర్తన కక్ష్యలోకి అన్వేష్ ఉపగ్రహాన్ని ప్రవేశపెడుతుంది. పిఎస్ఎల్‌వి సిరీస్‌లో ఇది 64వ ప్రయోగం. షార్ నుంచి 165వ ప్రయోగం. 1485 కేజీల బరువు గల అన్వేష్ ఉపగ్రహం డిఆర్‌డిఎ సహకారంతో అభివృద్ధి చేసిన ఈ శాటిలైట్ పర్యావరణం,భూపరిశీలన, ప్రకృతి వైపరిత్యాలపై సమగ్ర సమాచారాన్ని అందిస్తుంది. అలాగే దేశ సైనిక అవసరాల నిమిత్తం నిఘా నేత్రంగా పనిచేస్తుంది. భూమికి 600 కిలోమీటర్ల ఎత్తులో ఉంటూ నిరంతరం భూపరిశీలన >>2

## ఇక 'నీటి బడ్జెట్'

### 2026- 27 నీటి సంవత్సరానికి ప్రత్యేక బడ్జెట్ రూపొందిస్తున్న ప్రభుత్వం


### నీటి అవసరాలు, లభ్యత ఆధారంగా కేటాయింపులు, నిధులు మంజూరు

**విజయవాడ,జనవరి 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ కీలక నిర్ణయం తీసుకుంది. 2026- 27 నీటి సంవత్సరానికి రాష్ట్ర నీటి బడ్జెట్ సిద్ధమైంది. సీఎం చంద్రబాబు ఆదేశాలతో జలవనరులశాఖ తొలిసారి ఈ నీటి బడ్జెట్‌ను తయారు చేసింది. ఈ మేరకు వచ్చే నీటి సంవత్సరంలో నీటిలభ్యతను 15 వందల 65 టీఎంసీలుగా, అవసరాలను 14 వందల 90 టీఎంసీలుగా అంచనాలు రూపొందించారు. రైల్వే, వ్యవసాయ రంగాలకు ప్రత్యేక బడ్జెట్ తరహాలో రాష్ట్ర ప్రభుత్వం సరికొత్తగా నీటి బడ్జెట్‌కు శ్రీకారం చుడుతోంది. ఈ ఏడాది జూన్ 1 నుంచి వచ్చే ఏడాది మే 31 వరకు నీటి అవసరాలు, లభ్యత వంటి లెక్కలతో బడ్జెట్ లెక్కలు వేశారు. అసలు నీటిలభ్యతను ఎలా లెక్క కడతారనే సందేహాలు రావడం సహజమే. సాధారణంగా జిల్లాల్లో నీటి అభివృద్ధి మండలి సమావేశాల సమయంలో నదీ బోర్డుల్లో ముందే నీటి అంచనాలు లెక్కిస్తారు. పాత సంవత్సరాల్లో నీటి లభ్యత సరళి ఆధారంగా లెక్కలు కడతారు. ఈ అంచనాలు ఒక్కోసారి సరిపోవచ్చు, తప్పనూవచ్చు. వాతావరణ పరిస్థితులనూ అంచనాలోకి తీసుకుంటారు. ఆ రకంగా లెక్కించి రాష్ట్రంలోని నదుల్లో వచ్చే నీటి సంవత్సరంలో 15 వందల 65 టీఎంసీల నీటి లభ్యత ఉంటుందని లెక్కలు వేశారు. అన్నీ పోనూ 2027 రబీ ముగిసే సమయానికి 75 టీఎంసీల మిగులు జలాలు ఉంటాయనేది జలవనరులశాఖ ప్రస్తుతం లెక్క వేస్తుంది.రాష్ట్రంలో భారీ, >>2

## మిగులు నీటిపై హక్కు ఎపికి ఉంది: మంత్రి నిమ్మల



**విజయవాడ.జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏటా వృథాగా సముద్రంలో కలుస్తున్న 3,000 టీఎంసీలలో 200 టీఎంసీలు మాత్రమే తీసుకునేలా పోలవరం నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టును ప్రతిపాదించామని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.ఈ ప్రాజెక్టుపై సోమవారం సుప్రీం కోర్టులో విచారణ >>2





ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న మయన్మార్ నుంచి తిరిగి వచ్చిన తెలుగు యువకులు

# మంత్రి చేయూతతో స్వదేశానికి..

## మయన్మార్‌లో చిక్కుకుని ఎపి, తెలంగాణకు తిరిగి వచ్చిన 27 మంది 'తెలుగు' యువకులు

## ఉద్యోగాల పేరిట మోసం నుంచి బాధితులకు విముక్తి కలిగించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**విజయనగరం, జనవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చొరవతో.. మయన్మార్ దేశంలో చిక్కుకున్న బాధితులు తిరిగి భారత దేశానికి చేరుకున్నారు. వివరాల్లోకి వెళితే మంచి ఉద్యోగ హామీతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలకు చెందిన సుమారు ఇరవై ఏడు మంది యువకులు కొన్ని నెలల క్రితం మయన్మార్ చేరుకున్నారు. అయితే ఇచ్చిన హామీ ఒకటి వారికి అక్కడ అందుతున్న ఉపాధి మరో రకంగా ఉండేది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం వారికి మయన్మార్‌లో తమను బలవంతపు సైబర్ స్కాం, శారీరక దుర్వ్యవహారాలు, ఇతర ఇబ్బందులకు గురి చేసారని తమ కష్టాలను కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చెంతకు వీడియో రూపంలో చేర వేశారు. తప్పుడు వాగ్దానంతో తమను మయన్మార్ తీసుకువెళ్లారని, ఇప్పుడు సరిహద్దులో ట్రాఫికింగ్ అయ్యామని తమ గోడు చెప్పుకున్నారు. వారి పరిస్థితి చూసి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చలించిపోయారు. వారికి ఉపశమనం కలిగేలా చర్యలు ప్రారంభించారు. మయన్మార్‌లో చిక్కుకున్న 27 మంది భారతీయులను సురక్షితంగా తిరిగి తీసుకురావాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ విదేశాంగశాఖ మంత్రి డాక్టర్ జై శంకర్‌కు లేఖ రాశారు. ఆ తర్వాత విదేశాంగ మంత్రిత్వశాఖ, యాంగోన్‌లోని భారత రాయబారి కార్యాలయం వేగంగా చర్యలు తీసుకుని, శనివారం రోజున బాధితులను సురక్షితంగా తిరిగి భారత్‌కు తీసుకొచ్చారు. శనివారం ఉదయం న్యూఢిల్లీకి చేరుకున్న బాధితులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. తమను తిరిగి స్వదేశానికి తీసుకువచ్చేందుకు పూర్తి తోడ్పాటు అందించిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు ధన్యవాదాలు తెలుపారు. కాగా తిరిగి రాష్ట్రానికి రాబోతు వ్యక్తులు విజయనగరం, విశాఖపట్నం, అన్నమయ్య, హైదరాబాద్, జగిత్యాల జిల్లాలకు చెందినవారు. వారికి వారి స్వస్థలాలకు వెళ్ళే ఏర్పాటును ఢిల్లీ నుండి అక్కడి అధికారులు ఏర్పాటు చేశారు. ప్రతీ భారతీయుని భద్రత, గౌరవం, శ్రేయస్సు కాపాడటానికి, కష్టాల్లో ఉన్నవారికి తోడ్పాటును అందించేందుకు కూటమి సర్కారు ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. మయన్మార్ బాధితులలో విజయనగరం జిల్లాకు చెందిన ముగ్గురు ఉన్నట్లు విమానయాన శాఖ మంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి.

## మిగులు నీటిపై హక్కు ఎపికి ఉంది: మంత్రి నిమ్మల

>> నేపథ్యంలో అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ (జీడబ్ల్యుడీటీ) అవార్డు ప్రకారం మిగిలిన నీటిని వినియోగించే హక్కు ఏపీకే ఉందని మంత్రి నిమ్మల ఈ సందర్భంగా అన్నారు.పోలవరం నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టుపై సోమవారం సుప్రీం కోర్టులో విచారణ నేపథ్యంలో అధికారులతో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష నిర్వహించారు. ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ సాయిప్రసాద్, సలహాదారు వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహామూర్తి, న్యాయవాదులు, ఇంటర్ స్టేట్ ఇరిగేషన్ ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున బలమైన వాదనలు వినిపించాలని మంత్రి నిమ్మల లీగల్ టీమ్‌కు సూచించారు. కేసుకు సంబంధించిన అన్ని రికార్డులు లీగల్ టీంకు అందించాలని ఇరిగేషన్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఏటా వృథాగా సముద్రంలో కలుస్తున్న 3వేల టీఎంసీలలో 200 టీఎంసీలు మాత్రమే తీసుకునేలా ఈ ప్రాజెక్టును ప్రతిపాదించామని తెలిపారు. గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం మిగిలిన నీటిని వినియోగించే హక్కు ఏపీకే ఉందని రామానాయుడు స్పష్టం చేశారు. గోదావరి బేసిన్‌లో ఆంధ్రప్రదేశ్ దిగువ ప్రవాహ రాష్ట్రం కావడంతో ఇతర రాష్ట్రాల హక్కులకు భంగం కలగకుండా మిగిలిన వరద నీటిని వాడుకోవచ్చని వివరించారు. వృథాగా సముద్రంలోకి పోతున్నటువంటి విలువైన నీటిని రాయలసీమ ప్రాంతానికి తరలించి ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే ఈ ప్రాజెక్టు లక్ష్యమని మంత్రి నిమ్మల తెల్చి చెప్పారు. కేంద్రానికి ప్రాజెక్ట్ ఫీజిబులిటీ రిపోర్ట్ సమర్పించాం, వారి సూచనల మేరకే మార్పులు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. డీపీఆర్ కి సంబంధించిన టెండర్లు కేవలం ముందస్తు సన్నాహక చర్యమాత్రమేనని తెలిపారు. చట్ట పరమైన అన్ని అనుమతులు వచ్చాకే పోలవరంనల్లమలసాగర్ ప్రాజెక్టు చేపడతామని స్పష్టం చేశారు.



# ఎపిలో రికార్డు స్థాయిలో జాతీయ రహదారి నిర్మాణం

## బెంగళూరు- కడప - విజయవాడ ఎకనామిక్ కారిడార్ నిర్మాణ పనుల్లో గిన్నిస్ రికార్డులు

## 6 రోజుల్లో 156 లేన్ కిలోమీటర్ల రహదారి నిర్మాణం చేపట్టిన ఎన్‌హెచ్ఎఐ

## బికెవి ఎకనామిక్ కారిడార్ పనుల్లో నాలుగు గిన్నిస్ రికార్డులు

## ఎన్‌హెచ్ఎఐ నిర్మాణ సంస్థ రాజ్ పథ్ ఇన్ఫ్రాకాన్‌కు సిఎం చంద్రబాబు అభినందనలు

**విజయవాడ, జనవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం సరికొత్త చరిత్రను సృష్టించింది. బెంగళూరు కడప విజయవాడ (తీరీజు) ఎకనామిక్ కారిడార్ పనుల్లో భాగంగా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (విబీతి) నాలుగు గిన్నిస్ రికార్డులను దక్కించుకుంది. నేషనల్ హైవే అథార్టీ, కాంట్రాక్ట్ సంస్థ రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా ఒకే హైవే స్ట్రెచ్‌పై ఏకంగా నాలుగు గిన్నిస్ వరల్డ్ రికార్డులను సాధించి రికార్డు నెలకొల్పాయి. ఈ అసాధారణ ఇంజనీరింగ్ ప్రతిభను ప్రశంసిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్‌హెచ్ఏఐ అధికారులకు, రాష్ట్ర యంత్రాంగానికి, రాజ్‌పథ్ ఇన్ప్రాకాన్ సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

**ఆరు రోజుల్లో అద్భుతం 156 లేన్ కిలోమీటర్ల నిర్మాణం:** సత్యసాయి జిల్లా పుట్టపర్తి పరిధిలోని వానవోలు వంకరకుంట ఓదులపల్లె సెక్షన్‌లో (ప్యాకేజీ2, 3) ఈ రికార్డు స్థాయి పనులు జరిగాయి. ఈనెల 5వ తేదీ ఉదయం 10:07 గంటల నుండి 11వ తేదీ ఉదయం వరకు, అంటే కేవలం ఆరు రోజుల వ్యవధిలోనే 52 కిలోమీటర్ల మేర (156 లేన్ కిలోమీటర్లు) రోడ్డు నిర్మాణాన్ని రికార్డు స్థాయిలో పూర్తి చేశారు. ఈ ప్రక్రియలో భాగంగా 57,500 మెట్రిక్ టన్నుల బిటుమినస్ కాంక్రీటును నిరంతరాయంగా వేసి ఇంతకుముందున్న 84.4 లేన్ కిలోమీటర్ల నిర్మాణం చేసి ఉన్న రికార్డును బద్దలు కొట్టారు. ఇదే కాకుండా.. జనవరి 6వ తేదీన ఇదే కారిడార్‌లో రెండు గిన్నిస్ రికార్డులు నమోదయ్యాయి. 24 గంటల వ్యవధిలోనే 28.896 లేన్ కిలోమీటర్ల మేర బిటుమినస్ కాంక్రీట్ వేయడం ద్వారా ఒక రికార్డు, అలాగే 10,655 మెట్రిక్ టన్నుల కాంక్రీటును ఉపయోగించి ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా ఈ స్థాయి ఘనతను సాధించి మరో రికార్డును నెలకొల్పారు. తాజా విజయాలతో కలిపి ఈ ఎకనామిక్ కారిడార్‌లో మొత్తం 4 గిన్నిస్ రికార్డులు నమోదైనట్లయింది.

**అత్యాధునిక యంత్రసామగ్రి క్వాలిటీతో నిర్మాణం:** ఈ రికార్డు నెలకొల్పడం కోసం 70 టిప్పర్లు, 5 హాట్ మిక్స్ ప్లాంట్లు, 17 రోలర్లు, అత్యాధునిక సెన్సార్ పేవర్లను వినియోగించారు. నిర్మాణ నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా ఐఐటీ బాంబే వంటి ప్రతిష్టాత్మక సంస్థల పర్యవేక్షణలో పనులు చేపట్టారు. ఈ ఎకనామిక్ కారిడార్ పూర్తయితే బెంగళూరు విజయవాడ మధ్య ప్రయాణ దూరం 100 కిలోమీటర్లు, ప్రయాణ సమయం 4 గంటల మేర తగ్గనుంది. ఇదే స్ఫూర్తితో మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి, కారిడార్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి సూచించారు.

# శాంతి భద్రతలకు విఘాతం సహించం

>> కారణమైన వ్యక్తిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అయితే అతని మానసిక పరిస్థితి బాగోలేదని ప్రాథమిక విచారణలో తేలింది. సంఘటన సమాచారం అందిన వెంటనే పోలీసులు స్పందించి, వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం, నిందితుడి గుర్తింపు వివరాలు తెలియకపోయినా, కేసును ఛేదించడంపై బాధిత మహిళ సంతృప్తి వ్యక్తం చేశారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు స్పందించారని చెప్పారు. సదరు మహిళ స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి, ఆ వ్యక్తి మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నారని నిర్ధారించుకున్నారు. అతన్ని మానసిక ఆసుపత్రిలో చేర్పించాలని కోరారు. అలాగే నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవద్దని బాధితురాలు విజ్ఞప్తి చేశారు. విశాఖలో శాంతిభద్రతలు అద్భుతంగా ఉన్నాయనేందుకు ఇది నిదర్శనమని ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసుల పనితీరును ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ప్రజల భద్రతకు కట్టుబడి పనిచేస్తోందన్నారు. మహిళలకు రక్షణవిషయంలో దేశంలోనే విశాఖ మొదటి స్థానంలో ఉందని, భవిష్యత్‌లోనూ ఎటువంటి ఘటనలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీస్ ఉన్నతాధికారులకు సీఎం సూచించారు. ఇదే సమయంలో ఇలాంటి ఘటనలపై రాజకీయం చేస్తూ, ప్రభుత్వంపై బురద జల్లాలని ప్రయత్నించేవారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విశాఖ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

# మంత్రులు, సెక్రటరీలతో నేడు సిఎం సమావేశం

## వర్చువల్‌గా హాజరుకానున్న జిల్లా కలెక్టర్లు

**విజయవాడ,జనవరి 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర మంత్రులు, సెక్రటరీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం సమావేశంకానున్నారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 02.00 గంటలవరకు సచివాలయంలో వారితో సమావేశం అవుతారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్లు వర్చువల్‌గా హాజరుకానున్నారు. జీఎస్డీపీ, 2047 విజన్‌లోని 10 సూత్రాలపై సంబంధిత అధికారులు సమావేశంలో ప్రజంటేషన్ ఇస్తారు.

# ఇక 'నీటి బడ్జెట్'

>> మధ్య, చిన్న తరహా, APSIDC కింద నీటి లభ్యత ఉన్న ఆయకట్టు 106 లక్షల 54 వేల ఎకరాలు ఉంది. 202627 ఖరీఫ్ సాగుకు భారీ, మధ్య తరహా కింద ప్రతిపాదన 62 లక్షల 15 వేల ఎకరాలు కాగా, ఖరీఫ్ నీటి డిమాండ్ 760 టీఎంసీలుగా లెక్కలు కట్టారు. రబీ ఆయకట్టు ప్రతిపాదన 26 లక్షల 77 వేల ఎకరాలు కాగా రబీ నీటి అవసరాలు 343 టీఎంసీలుగా అంచనా వేశారు. అటు చిన్న నీటి వనరుల కింద ఆయకట్టు ఖరీఫ్ ప్రతిపాదన 12 లక్షల 50 వేల ఎకరాలుగా, వీటికి నీటి డిమాండ్ 155 టీఎంసీలుగా లెక్క వేశారు. APSIDC పథకాల కింద ఖరీఫ్‌లో ఆయకట్టు ప్రతిపాదన 6లక్షల 77వేల ఎకరాలుగా, నీటి అవసరాలు 47 టీఎంసీలుగా అంచనా కట్టారు. తాగునీటి అవసరాలు 157 టీఎంసీలు, పరిశ్రమలకు 28 టీఎంసీలుగా లెక్కలు వేశారు. మొత్తం నీటి అవసరాలు 14 వందల 90 టీఎంసీలుగా అంచనా వేస్తున్నారు. తాగునీటి అవసరాలు 157 టీఎంసీలు, పరిశ్రమలకు 28 టీఎంసీలుగా లెక్కలు వేశారు. మొత్తం నీటి అవసరాలు 14 వందల 90 టీఎంసీలుగా అంచనా వేస్తున్నారు. గడిచిన ఐదేళ్లలో సగటున రాష్ట్రంలో అన్ని వనరుల నుంచీ కలిపి 2 వేల 308 టీఎంసీల నీటిలభ్యతఉంది. భారీ జలాశయాల్లో 18 వందల 15 టీఎంసీలు, మధ్యతరహా జలాశయాల్లో 493 టీఎంసీల లభ్యతఉంది. ఆ లెక్కన వచ్చే నీటి సంవత్సరంలో 15 వందల 65 టీఎంసీల లభ్యతను జలవనరులశాఖ అంచనా వేసింది. అవసరాలకు సరిపడా నీరు అందుబాటులో ఉండటమే కాకుండామిగులు కూడా ఉంటుందనేది వారిలెక్క. ఆ లెక్కలకు మరిన్ని తుది మెరుగులు దిద్దుతున్నారు.

**జనవరి 1 నాటికి 504 టీఎంసీలు:** ప్రస్తుత నీటి సంవత్సరంలో 2026 జనవరి 1 నాటికి 504 టీఎంసీలు అందుబాటులో ఉన్నాయి. భారీ నీటిపారుదల ప్రాజెక్టుల్లో 475 టీఎంసీలు, మధ్యతరహా ప్రాజెక్టుల్లో 29 టీఎంసీలు ఉన్నాయి. రాష్ట్రంలోని అన్ని జలాశయాల మొత్తం నీటి నిల్వ సామర్థం 11 వందల 6 టీఎంసీలు. ఈ రిజర్వాయర్లలో వినియోగించుకునేందుకు నిల్వ చేయదగ్గ నీరు 846 టీఎంసీలు కాగా మిగిలిన నీళ్లు డెడ్ స్టోరేజీ కింద లెక అవుతుంది. ఈ మే నెలాఖరు వరకు రాష్ట్రంలో 412 టీఎంసీల నీటి అవసరాలు ఉంటాయన్నది అధికారుల అంచనా. రబీ సాగుకు 318 టీఎంసీలు, పరిశ్రమలకు 17 టీఎంసీలు, తాగునీటి అవసరాలకు 77 టీఎంసీలు అవసరమవుతాయి. అన్నీ పోను వచ్చే నీటి సంవత్సరం ప్రారంభం నాటికి 133 టీఎంసీలు వినియోగానికి అందుబాటులో ఉంటాయి. పులిచింతలలో ఉన్న 41 టీఎంసీలను కలిపి ఈ లెక్కలు వేశారు. వచ్చే ఖరీఫ్ ముందుగా ప్రారంభించేందుకు వీలవుతుందని అంచనా వేస్తున్నారు.




# కివీస్ జట్టుపై భారత్ విజయం

## నాలుగు వికెట్ల తేడాతో న్యూజిలాండ్ ఓటమి

## అంతర్జాతీయ క్రికెట్‌లో 28 వేల పరుగులు చేసిన కోహ్లీ

## ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచిన రన్‌మెషీన్

**వడోదర, జనవరి 11:** భారత్ న్యూజిలాండ్‌లమధ్య జరిగిన వన్డే ఇంటర్నేషనల్‌లో న్యూజిలాండ్‌జట్టుపై భారత్ నాలుగు వికెట్ల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్‌చేప్టిన కివీస్ జట్టు ఎనిమిది వికెట్ల నష్టానికి 300 పరుగులుచేయగా తదనంతరం బ్యాటింగ్‌చేసిన భారత్ జట్టు ఆరు వికెట్ల నష్టానికి 306 పరుగులుచేసి విజయం కైవసం చేసుకుంది. ఆరు బంతులు మిగిలి ఉండగానే భారత్ గలిచింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా విరాట్‌కోహ్లీ నిలిచారు. 91 బంతుల్లో 93 పరుగులుచేసి తన బ్యాట్‌ను ఝుళిపించాడు. ఆఖరి వరకూ ఉత్కంఠ రేపిన వడోదర వన్డేలో భారత జట్టునే విజయం వరించింది. ఛేదనలో విరాట్ కోహ్లీ(93), శుభ్‌మన్ గిల్(56) అర్ధ శతకాలతో అలవోకగా గెలుస్తుందనుకున్న టీమిండియా కైలీ జేమీసన్ (4-41) తన ఆఖరి స్పెల్‌లో మూడు వికెట్లు తీయడంతో కష్టాల్లో పడింది. శ్రేయస్ అయ్యర్(49) బౌల్డ్ అయ్యాక. కేఎల్ రాహుల్(29 నాటౌట్) ఒత్తిడిలోనూ ఖతర్నాక్ ఇన్నింగ్స్ ఆడాడు. గాయంతో బాధపడుతున్న వాషింగ్టన్ సుందర్(7 నాటౌట్) సాయంతో జట్టును గెలిపించాడు రాహుల్. క్లార్క్ వేసిన 49వ ఓవర్లో వరుసగా రెండు ఫోర్లు, సిక్సర్‌తో టీమిండియాకు థ్రిల్లింగ్ విక్టరీ అందించాడు. దాంతో, మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఫామ్‌లేమితో బాధపడుతున్న కెప్టెన్ శుభ్‌మన్ గిల్(56) ఆచితూచి ఆడగా విరాట్ కోహ్లీ(93) ఫోర్ల మీద ఫోర్లు కొడుతూ స్కోర్‌బోర్డును ఉరికించాడు. ఈ క్రమంలోనే అతడు అంతర్జాతీయ క్రికెట్‌లో 28వేల పరుగుల మైలురాయిని అధిగమించాడు. గిల్‌తో కలిసి విరాట్ సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పి జట్టును గెలుపు దిశగా నడిపాడు. అర్ధ శతకంత తర్వాత గిల్ ఔటైనా కోహ్లీ మాత్రం క్రీజును వదల్లేదు. శ్రేయాస్ అయ్యర్(49)తో కలిసి కివీస్ బౌలర్లను ఒత్తిడిలో పడేశాడు. సెంచరీకి చేరువైన విరాట్‌ను జేమీసన్ ఔట్ చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. అదే ఓవర్లో జడేజాను వెనక్కి పంపిన అతడు తర్వాత ఓవర్లో అయ్యర్‌ను బౌల్డ్ చేయడంతో ఉత్కంఠ మొదలైంది. అప్పటికీ విజయానికి 53 బంతుల్లో 59 రన్స్ కావాలి. రాహుల్ కూల్‌గా చూస్తుండగానే మూడు బిగ్ వికెట్లు పడడంతో స్టేడియంలోని ప్రేక్షకులంతా స్టన్ అయ్యారు. హర్షిత్ రానా(29) జతగా కేఎల్ రాహుల్(29 నాటౌట్) సమయోచితంగా ఆడాడు. రన్‌రేటు పెరిగిపోతుండడంతో హర్షిత్ దూకుడుగా ఆడాడు. రానా ఔటయ్యాక వాషింగ్టన్ సుందర్(7 నాటౌట్) అండగా రాహుల్ జట్టును విజయతీరాలకు చేర్చాడు. క్లార్క్ వేసిన 49వ ఓవర్లో చివరి మూడు బంతుల్ని 4, 4, 6గా మలిచిన అతడు 4 వికెట్ల విజయాన్ని కట్టబెట్టాడు. మిచెల్, నికోల్స్ మెరవగా టాస్ ఓడిన జట్టుకు కివీస్ ఓపెనర్లు హెన్రీ నికోల్స్(62), డెవాన్ కాన్వే(56)లు అర్ధ శతకాలతో శుభారంభమిచ్చారు. 21 ఓవర్ల వరకూ వికెట్ పడకపోవడంతో అలవోకగా మూడొందలకు పైగా కొడుతుందనిపించింది. కానీ, హర్షిత్ రానా(2-65) ఈ ఇద్దరిని వెనక్కి పంపి పరుగులకు అడ్డుకట్ట వేశాడు. ప్రసిధ్ కృష్ణ(2-60) పొదుపుగా బౌలింగ్ చేయగా మిడిలార్డర్ తోకముడిచింది. ఓవైపు వికెట్లు పడుతున్న డారిల్ మిచెల్ (84) ఒంటరి సైనికుడిలా పోరాడాడు. హాఫ్ సెంచరీ తర్వాత గేర్ మార్చిన అతడిని ప్రసిధ్ వెనక్కి పంపడంతో న్యూజిలాండ్ 300లకే పరిమితమైంది.

# ఢిల్లీపై గుజరాత్ విజయం

**నవీముంబయి, జనవరి 11:** మహిళల ప్రీమియర్‌లీగ్‌లో ఢిల్లీ కేపిటల్స్‌లో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్ విక్టరీ నమోదుచేసింది.నాలుగు పరుగుల తేడాతో గెలిచి రెండో విజయం ఖాతాలో వేసుకుంది. 210పరుగుల లక్ష్యంతో దిగిన ఢిల్లీ కేపిటల్స్ ఐదు వికెట్లు కోల్పోఇ 205 పరుగులకుపరిమితం అయింది. ఓపెనర్ లిజెల్లే లీ 54 బంతుల్లో 86 పరుగులు చేసింది. లారా వాల్వర్డ్ 77 పరుగులుచేసి అర్ధశతకాలతో అద్భుత ప్రదర్శనచేసారు. మిగిలిన బ్యాటర్లు తేలిపోవడంతో ఢిల్లీకి ఓటమి తప్పలేదు. గుజరాత్ బౌలర్లలో సోఫీ డివైన్ రాజేశ్వరి చెరో రెండు వికెట్లు తీస్తే కష్వీగౌతమ్ ఒక వికెట్ తీసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌చేసిన గుజరాత్ సరిగ్గా 20 ఓవర్లలో 209 పరుగులకు ఆలౌట్ అయింది. సోఫీ డివైన్ 95, ఆష్లే గార్టనర్ 49 మినహా ఎవ్వరూరాణించలేదు. బెత్‌మూనీ 19, అనుష్కశర్మ 13, కష్వీగౌతమ్ 14 రెండంకెల స్కోరుచేసారు. నందినీశర్మ 33పరుగులిచ్చి ఐదు వికెట్లుతీసింది. మిగిలినబౌలర్లలో హెన్రీ రెండు, శ్రీచరణి రెండు, షెఫాలీ వర్మ ఒక వికెట్‌తీసారు.




ఆదివారం వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సిఎం చంద్రబాబు

# ఓబన్న జీవితం ఆదర్శనీయం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి 11,ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డే ఓబన్న జీవితం ఆదర్శనీయమని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు.ఆయన త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా అన్నారు.ఓబన్న పండుగను కూటమి ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు.

# నేడు నింగిలోకి 'అన్వేష్'

>> చేస్తూ ఉంటుంది. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ అన్వేష్ శాటిలైట్ తయారైంది. గత పిఎస్ఎల్‌వి-సి61 ప్రయోగంలో నాలుగో దశలో సాంకేతికపరమైన సమస్యలతో అవరోధాలు ఎదురు కావడంతో ఇస్రో శాస్త్రవేత్తలు వీటన్నింటినీ అధిగమించి ప్రయోగం విజయం కోసం అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. దీంతో ఈ ప్రయోగంపై ఇస్రో వర్గాల్లో ఉత్కంఠ నెలకొని ఉంది.

# సిబిఐ మాజీ జెడి భార్యకే సైబర్‌నేరగాళ్ల టోకరా!

## రూ. 2.5 కోట్లు కాజేసిన వైనం

**హైదరాబాద్, జనవరి 11:** మాజీ ఐపీఎస్ అధికారి భార్య ఒకరు సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయారన్న వార్త వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఆ మాజీ ఐపీఎస్ అధికారి సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వీవీ లక్ష్మీనారాయణ అని, బాధితురాలు ఆయన భార్య ఊర్మిళ అని తెలియడంతో ఈ ఘటన అందరినీ విస్మ యానికి గురిచేస్తోంది. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడుల పేరుతో ఆమె నుంచి సైబర్ కేటుగాళ్లు ఏకంగా రూ.2.58 కోట్లు కాజేశారు. ఊర్మిళ వాట్సప్‌కు సైబర్ నేరగాళ్ల నుంచి ఓ మెసేజ్ వచ్చింది.తాము సూచించిన విధంగా స్టాక్స్‌లో పెట్టుబడి పెడితే అతి తక్కువ సమయంలోనే అత్యధిక లాభాలు వస్తాయని నమ్మబలికారు. అనంతరం ఆమెను స్టాక్ మార్కెట్ ప్రాఫిట్ గైడ్ ఎక్స్చేంజ్ 20 అనే వాట్సాప్ గ్రూపులో చేర్చారు. ఈ గ్రూప్‌లో దినేష్ సింగ్ అనే వ్యక్తి, తాను చెప్పినట్లు చేస్తే 500 శాతం లాభాలు ఖాయమని, కొన్ని స్క్రీన్‌షాట్లు పంపి నమ్మించాడు. అతనికి సహకరిస్తూ, అదే ముఠాకు చెందిన ప్రియసఖి అనే మహిళ తనకు కూడా లాభాలు వచ్చాయంటూ గ్రూప్‌లో పోస్టులు పెట్టింది. వీరి మాయ మాటలు నమ్మిన ఊర్మిళ, యాపిల్ యాప్ స్టోర్ నుంచి "ఎంకేసీఎం" అనే నకిలీ అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. అనంతరం డిసెంబర్ 24 నుంచి జనవరి 5 మధ్య కాలంలో పలు దఫాలుగా రూ.2.58 కోట్లను నేరగాళ్లు చెప్పిన ఖాతాలకు బదిలీ చేశారు. ఇందుకోసం తన వద్ద ఉన్న బంగారంతో పాటు, భర్త లక్ష్మీనారాయణకు చెందిన బంగారాన్ని కూడా ఆమె తాకట్టు పెట్టడం గమనార్హం. యాప్‌లో లాభాలు కనిపిస్తున్నా, డబ్బును వెనక్కి తీసుకునే (విత్‌డ్రా) ఆప్షన్ లేకపోవడంతో తాను మోసపోయానని ఆమె గ్రహించారు. వెంటనే బాధితురాలు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు, ఊర్మిళ పంపిన డబ్బును సైబర్ నేరగాళ్లు మ్యూల్ ఖాతాలకు మళ్లించి నట్లు గుర్తించారు.ప్రస్తుతం ఆఖాతాలను గుర్తించి, నిందితు లను పట్టుకునే పనిలో ఉన్నామని పోలీసులు తెలిపారు.

# చేనేతలకు సంక్రాంతి శుభవార్త

## సహకార సంఘాలకు రూ.5 కోట్ల బకాయిల విడుదల

## రేపు సంఘాల ఖాతాల్లో రూ.5 కోట్ల బకాయిల జమ

**విజయవాడ, జనవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి:** చేనేత సహకార సంఘాలకు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత సంక్రాంతి ముంగిట శుభవార్త తెలిపారు. ఆప్కో బకాయిల్లో రూ.5 కోట్లు చెల్లించనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో చేనేత సహకార సంఘాల నుంచి చేనేత వస్త్రాల కొనుగోలుకు సంబంధించి మరో విడత బకాయిలు విడుదల చేయనున్నట్లు తెలిపారు. గత నెలలో రూ.2.42 కోట్ల మేర బకాయిలను చేనేత సహకార సంఘాలకు చెల్లించామన్నారు. సంక్రాంతి పండగ దృష్ట్యా మరో రూ.5 కోట్లు చెల్లించాలని ఆప్కో యాజమాన్యాన్ని మంత్రి సవిత ఆదేశించారు. మంత్రి సవిత ఆదేశాల మేరకు సోమవారం చేనేత సహకార సంఘాల బ్యాంకు ఖాతాల్లో బకాయిలు జమ చేయడానికి ఆప్కో సిద్ధమైంది. చేనేత సహకార సంఘాల ఆర్థిక బలోపేతానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని మంత్రి సవిత తెలిపారు. నేతన్నలకు వ్యక్తిగత లబ్ధి పొందేలా పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.

అదే సమయంలో సామూహికంగా చేనేత సహకార సంఘాల ద్వారా లబ్ధి కలిగేలా మరి కొన్ని పథకాలు వర్తింపజేస్తున్నామన్నారు.

చేనేత సహకార సంఘాలకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించడంతో పాటు నూతన కొనుగోళ్లను సైతం ప్రారంభించినట్లు మంత్రి సవిత తెలిపారు. నేతన్నలు గౌరవప్రదమైన జీవనం సాగించడంతో 365 రోజులూ వారికి ఉపాధి కల్పించాలన్నది సిఎం చంద్రబాబు నాయుడి లక్ష్య మన్నారు. నేతన్నలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు.

చేనేత ఉత్పత్తుల విక్రయాల పెంపుదలకు కో ఆప్టెక్స్, టాటా తనేరియా, ఆద్యం బిర్లా గ్రూప్‌తో ఒప్పందాలు చేసుకున్నామన్నారు. ముఖ్యంగా ఈ కామర్స్‌లో దిగ్గజ సంస్థలైన ఫ్లిప్ కార్ట్, అమెజాన్, జియో మార్ట్, ఓఎన్డీసీ ద్వారా ఆన్‌లైన్‌లో చేనేత దుస్తుల అమ్మకాలను ప్రారంభించామన్నారు. నేటి తరం అభిరుచులకు అనుగుణంగా రెడీమేడ్ చేనేత వస్త్రాలను తయారు చేయించి, ఆప్కో షో రూమ్‌లతో పాటు ఆన్‌లైన్‌లోనూ అమ్మకాలు చేస్తున్నామన్నారు నేతన్నలకు రెడీమేడ్ దుస్తుల తయారీపై శిక్షణ సైతం అందజేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో గతంలో ఎన్నడూ లేనివిధంగా చేనేత అమ్మకాలు ఊపందుకున్నాయని మంత్రి సవిత తెలిపారు.

సంక్రాంతి ముంగిట రూ.5 కోట్ల బకాయిల చెల్లింపు చేయడంపై చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, నేతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సిఎం చంద్రబాబుకు, మంత్రి సవితకు ధన్యవాదాలు తెలియజేశారు.

## వారం - వర్జ్యం

12-01-2026, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, కృష్ణపక్షం,ఉత్తరాషాఢ కార్తె
నవమి మ.12.43
స్వాతి రా.9.06
వర్జ్యం : రా.3.24-5.12
దు.మ.12.39-1.24
2) మ.2.54-3.39
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక విషయాలలో తవపర భేదం ఉండదన్న విషయాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకుటారు. శ్రమ అధికం.

**వృషభం:** ఋణాలకు సంబంధించిన అంశాలు కీలకమవుతాయి. సహోదరీ వర్గానికి సహాయసహకారాలను అందిస్తారు.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాల్లో ఆచితూచి అడుగువేయండి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**కర్కాటకం:** సన్నిహితులనుండి సహాయ సహకారాలను అందుకుంటారు. నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**సింహం:** పెట్టుబడుల విషయాలలో నిదానం అవసరం. పారిశ్రామిక, రాజకీయ రంగాలవారికి కొంత అనుకూలంగా ఉంటుంది.

**కన్య :** మాటల చాతుర్యంతో అందరినీ ఆకట్టుని పనులు చక్కదిద్దుకుంటారు. శుభవార్తలు అందుకుంటారు.

**తుల :** కొత్త విషయాలు తెలుసుకుంటారు. మీ ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. వాహనసౌఖ్యం.క్రయ విక్రయాలలో లాభాలు.

**వృశ్చికం:** అనుకోని అతిథులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిని పొందుతారు.

**ధనుస్సు:** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. ఖర్చులు అధికంగా ఉంటాయి.

**మకరం:** ఎగుమతి, దిగుమతి వ్యాపారాలలో లాభాలు లభిస్తాయి. పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లుగా మీరు భావిస్తారు.

**కుంభం:** వ్యక్తిగత పురోభివృద్ధికి ఉపకరించే ఏ చిన్నపాటి అంశాన్ని కూడా నిర్లక్ష్యం చేయరు.సంఘంలో ప్రత్యేక గౌరవం పొందుతారు.

**మీనం :** చర్చలు, మంతనాలు, కుటుంబ వ్యవహారాలలో క్షణం తీరక లేకుండా కాలం సమానంగా పరుగులు పెడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

12-01Pg3exHMNWJQE-ff 3_12-01Pg3exHMNWJQE-ff.qxd 11/Jan/26 11:38 PM Page 1






జపనీస్ మార్షల్ ఆర్ట్స్ దుస్తుల్లో పవన్ కళ్యాణ్

# మార్షల్ ఆర్ట్స్‌లో మేటి పవన్ కళ్యాణ్

## పురాతన జపనీస్ కత్తిసాము 'కెంజుట్సు'లో అధికారిక ప్రవేశం పొందిన డిప్యూటీ సీఎం

**విజయవాడ,జనవరి 11,ప్రభాతవార్త:** మార్షల్ ఆర్ట్స్ లోనూ ప్రావీణ్యులైన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఓ అరుదైన ఘనతను ఖాతాలో వేసుకున్నారు. ప్రాచీన జపనీస్ కత్తిసాము కళ అయిన కెంజుట్సులో అధికారికంగా ప్రవేశం పొందడం ద్వారా ఒక గొప్ప అంతర్జాతీయ గౌరవాన్ని సాధించారు. మూడు దశాబ్దాలకు పైగా ఆయన క్రమశిక్షణతో సాగించిన సాధన, పరిశోధన, మార్షల్ ఆర్ట్స్ పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనంగా ఈ అరుదైన ప్రపంచ స్థాయి గుర్తింపు లభించింది. సినిమాలు, రాజకీయాల్లోకి ప్రవేశించకముందే పవన్ కళ్యాణ్ మార్షల్ ఆర్ట్స్ ప్రయాణం ప్రారంభమైంది. కరాటే మరియు సంబంధిత యుద్ధకళల పట్ల అమితమైన ఆసక్తి కలిగిన పవన్ కళ్యాణ్, చెన్నైలో ఉన్న సమయంలో కఠినమైన శిక్షణతో పాటు నిరంతర సాధన చేసి, సాంకేతికంగా మరియు తాత్వికంగా బలమైన పునాది ఏర్పరుచుకున్నారు. కాలక్రమేణా, శారీరక సాధనకే పరిమితం కాకుండా, జపనీస్ సమురాయ్ మార్షల్ సంప్రదాయాలపై లోతైన అధ్యయనం చేసి, పరిశోధించి, అత్యంత నిబద్ధతతో వాటిని అనుసరించారు. మార్షల్ ఆర్ట్స్ పై ఆయన అవగాహన సినిమాల రూపంలోనూ ప్రతిబింబించింది. అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి, తమ్ముడు, ఖుషి, అన్నవరం, ఓజీ వంటి చిత్రాల ద్వారా ఈ మార్షల్ కళలను తెరపై ప్రదర్శిస్తూ, వాటికి విస్తృత గుర్తింపు మరియు ప్రజాదరణ తీసుకొచ్చారు. మార్షల్ ఆర్ట్స్ పట్ల ఆయన చూపిన నిరంతర, దీర్ఘకాలిక అంకితభావాన్ని గుర్తించిన అంతర్జాతీయ సంస్థలు, పవన్ కళ్యాణ్‌కు పలు ప్రతిష్ఠాత్మక గౌరవాలు అందించాయి. జపాన్ సంప్రదాయ యుద్ధకళల్లో అత్యంత గౌరవనీయమైన సంస్థలలో ఒకటైన ఖిసోగో బుడో కన్‌రి క్కైఖి నుంచి ఆయనకు ఫిఫ్త్ డాన్ (ఐదవ డాన్) పురస్కారం లభించింది. అలాగే, జపాన్ వెలుపల ఖిసోకే మురమత్సు సెన్సై ఖిలోని ఖిటకెడా షింగెన్ క్లాన్‌ఖిలో ప్రవేశం పొందిన తొలి తెలుగు వ్యక్తిగా ఆయన నిలిచారు. ఇది జపాన్ వెలుపల చాలా అరుదుగా లభించే గౌరవం. అంతేకాకుండా, గోల్డెన్ డ్రాగన్స్ సంస్థ ద్వారా ఆయనకు "టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్" అనే విశిష్ట బిరుదుతో సత్కారం కూడా జరిగింది. అధునాతన శిక్షణలో భాగంగా, భారతదేశంలో జపాన్ యుద్ధకళలలో అగ్రగణ్యులలో ఒకరైన ప్రముఖ బుడో నిపుణుడు హాన్షి ప్రొఫెసర్ డాక్టర్ సిద్ధిక్ మహ్మూదీ వద్ద పవన్ కళ్యాణ్ శిక్షణ పొందారు. ఆయన మార్గదర్శకత్వంలో పవన్ కళ్యాణ్ ఖికెండోఖిలో సమగ్ర శిక్షణ పొంది, ఉన్నత స్థాయి సాంకేతిక నైపుణ్యం మరియు లోతైన తాత్విక అవగాహనను సంపాదించారు. ఈ మైలురాయి ద్వారా సినిమా, శాస్త్రీయ యుద్ధకళలు, యుద్ధ తత్వశాస్త్రం.. ఈ మూడింటినీ అంతర్జాతీయ వేదికపై సమన్వయం చేయగలిగిన అతి కొద్దిమంది భారతీయ ప్రముఖుల్లో ఒకరిగా పవన్ కళ్యాణ్ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.

## డిప్యూటీ సీఎం పవన్‌కు మంత్రి లోకేశ్ అభినందనలు

**విజయవాడ.జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను మంత్రి నారా లోకేష్ అభినందించారు. లోకేశ్ పవన్ కళ్యాణ్ నేటి తరానికి ఆదర్శమని కొనియాడిన మంత్రి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అరుదైన ఘనత సాధించడంపై రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రశంసలు కురిపించారు. పురాతన జపనీస్ కత్తిసామ కళ కెంజుట్సులో పవన్ అధికారికంగా ప్రవేశం పొందారని, ఈ సందర్భంగా ఆయనకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నానని లోకేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు లోకేశ్ ఓ ప్రకటన విడుదల చేశారు. "పురాతన జపనీస్ కత్తిసామ కళ కెంజుట్సులో అధికారికంగా ప్రవేశం పొందిన పవనన్న జిజ్ఞాస అద్భుతం. తెలుగు వారి అభిమాన కథానాయకుడై సినీ రంగంలో బహుముఖ ప్రతిభతో పవర్ స్టార్ గా ఎదిగారు. రాజకీయాల్లో ప్రజాభిమానం సంపాదించారు. సినిమాల్లో ప్రవేశించక ముందే మార్షల్ ఆర్ట్స్‌లో నిష్ణాతులయ్యారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం, ఎంత విజ్ఞానం సంపాదించినా ఇంకా కొత్త అంశాలు నేర్చుకోవాలనే పవనన్న తపన నేటి తరానికి స్ఫూర్తి" అని కొనియాడారు.

## యుద్ధ కళల్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు అరుదైన అంతర్జాతీయ గుర్తింపు దక్కడంపై మంత్రి కందుల దుర్గేష్ అభినందనలు

**విజయవాడ,జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేనాని పవన్ కళ్యాణ్ కు మార్షల్ ఆర్ట్స్ (యుద్ధ కళలు) రంగంలో అత్యంత అరుదైన ప్రపంచ స్థాయి గుర్తింపు లభించడం ఆనందంగా ఉందని మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాలకు పైగా ఆయన చూపిన క్రమశిక్షణ, సాధన, పరిశోధన, అంకితభావానికి నిదర్శనంగా జపాన్ కు చెందిన గోల్డెన్ డ్రాగన్ సంస్థ ద్వారా టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ బిరుదు దక్కడం పట్ల ప్రత్యేక అభినందనలు తెలిపారు.సినిమాలు, రాజకీయాల్లోకి ప్రవేశించకముందే పవన్ కళ్యాణ్ మార్షల్ ఆర్ట్స్‌పై ప్రత్యేక మక్కువ పెంచుకున్నారని, చెన్నైలో కరాటే,వివిధ యుద్ధ కళల్లో ఆయన చేసిన కఠోర సాధన నేడు ఈ అరుదైన ఘనతకు పునాది వేసిందని వివరించారు. పురాతన జపనీస్ కత్తిసామ కళ కెంజుట్సులో జనసేనాని పవన్ కళ్యాణ్ అధికారికంగా ప్రవేశం పొందడం విశేషమని, తమ్ముడు, ఖుషి, అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి, అన్నవరం, ఇటీవల విడుదలైన ఓజీ చిత్రాల్లో ఈ తరహా కళలను ప్రదర్శించారని గుర్తుచేశారు. ప్రపంచస్థాయి గుర్తింపు అత్యంత క్లిష్టమైనదని భావించే ఈ విద్యలో ఆయన సాధించిన ప్రగతి గర్వకారణమన్నారు. మూడు దశాబ్దాలు పాటు ఒక విద్య పట్ల నిబద్ధత, అంకితభావంతో సాధన చేయడం ఆయనలోని పట్టుదలకు, క్రమశిక్షణకు నిదర్శనమని మంత్రి దుర్గేష్ కొనియాడారు. రాజకీయాల్లోనూ, సినిమాల్లోనూ బిజీగా ఉంటూనే తనకిష్టమైన యుద్ధ కళల్లో నిరంతరం సాధన చేస్తూ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం పవన్ కళ్యాణ్ గారి వ్యక్తిత్వానికి నిదర్శనమని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం,ఆయన రాజకీయంలో భాగం :సిపిఐ నారాయణ



**విజయవాడ,జనవరి 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇటీవల కాలంలో సనాతన ధర్మాన్ని ప్రచారం చేయడంపై సీపీఐ అగ్రనేత కె. నారాయణ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పవన్ కళ్యాణ్‌కు వ్యక్తిగతంగా సనాతన ధర్మంపై ఎలాంటి నమ్మకం లేదని, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఆయన ఈ నినాదాన్ని భుజానికెత్తుకున్నారని సంచలన ఆరోపణలు చేశారు. కేంద్రంలోని బీజేపీ పెద్దలైన ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షాల ప్రశంసలు పొందడానికే పవన్ తన వేషభాషలను మార్చుకుని సనాతన ధర్మం గురించి మాట్లాడుతున్నారని నారాయణ విశ్లేషించారు. పవన్ వ్యక్తిగత జీవితాన్ని ప్రస్తావిస్తూ నారాయణ మరింత ఘాటుగా వ్యాఖ్యానించారు. సనాతన ధర్మంలో విడాకులకు స్థానం లేదని చెబుతూ, మూడుసార్లు వివాహం చేసుకున్న పవన్ కళ్యాణ్ ఆ ధర్మం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. పవన్ జీవన విధానం సనాతన ధర్మ సూత్రాలకు పూర్తిగా విరుద్ధంగా ఉందని, అలాంటి వ్యక్తి దాని గురించి ప్రచారం చేసే నైతిక అర్హతను కోల్పోయారని అన్నారు. ఆయన విధానాలు, వ్యక్తిగత జీవితం ఆ ధర్మానికి వ్యతిరేకంగా ఉన్నాయని స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ ఒకప్పుడు తనది కమ్యూనిస్టు భావజాలమని చెప్పేవారని, తనతో తరచూ సమావేశమై రాజకీయ అంశాలు చర్చించేవారని నారాయణ తెలిపారు. కమ్యూనిస్టులతో కలిసి ఎన్నికల్లో పోటీ చేసిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. రాజకీయాల్లో అవకాశాలను బట్టి సిద్ధాంతాలు మార్చే వ్యక్తిగా పవన్‌ను అభివర్ణించారు. ఒకప్పుడు ప్రగతిశీల భావాలు పలికిన వ్యక్తి, ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉండి తిరోగమన భావజాలమైన సనాతన ధర్మాన్ని ప్రోత్సహించడం రాష్ట్ర ప్రజల దురదృష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. పవన్ తన వైఖరిని మార్చుకోకపోతే, అభ్యుదయవాదులైన ప్రజలు ఆయనకు తగిన సమయంలో కచ్చితంగా బుద్ధి చెబుతారని నారాయణ హెచ్చరించారు. తన రాజకీయ వ్యూహంలో భాగంగానే పవన్ కమ్యూనిస్టులకు దూరమై, ఇప్పుడు బీజేపీ అజెండాను అమలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

## రిజిస్ట్రేషన్ ప్రక్రియలో తీసుకొచ్చిన మార్పులు, జాతీయ స్థాయిలో గుర్తింపు : మంత్రి అనగాని

**విజయవాడ,జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ పాలనా సంస్కరణలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో తీసుకొచ్చిన మార్పులు, జాతీయ స్థాయిలో గుర్తింపును తీసుకొచ్చాయని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్రంలో అవలంభిస్తున్న విధానంపై ఉత్తరాఖండ్ ఎన్నికల ప్రధానాధికారి బివిఆర్‌సి పురుషోత్తం ప్రశంసలు అందజేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. విశాఖ జిల్లా ఆనందపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తన కుటుంబ ఆస్తి రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన ఆయన ఇక్కడి పనితీరును చూసి ఆశ్చర్యపోయారు. కేవలం 10 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యిందని, ఎక్కడా జాప్యం లేకుండా పనులు జరగడం గర్వకారణమని ఆయన తెలిపారన్నారు. స్లాట్ బుకింగ్ విధానంతో ప్రజల సమయం ఆదా కావడమే కాకుండా , వ్యవస్థలో పారదర్శకత పెరిగిందని, ఇది ఇతర రాష్ట్రాలకు ఆదర్శమని సిఇఒ తెలిపారు.

# నేడు గద్దెకు రానున్న పోలమాంబ



**మక్కువ (పార్వతీపురం మన్యం జిల్లా), జనవరి 11 ప్రభాతవార్త:** శంబర గ్రామంలో ఉన్న ప్రముఖ ఇలవేల్పు, ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత రాష్ట్ర ప్రభుత్వ జాతరగా గుర్తింపు పొందిన పోలమాంబ అమ్మవారి 2026 సంవత్సరం జాతర మహోత్సవంలో భాగంగా పోలమాంబ అమ్మవారిని నేడు సాయంత్రం 7 గంటలకు గ్రామంలోనికి కొని తెచ్చుట కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగును. ముందుగా చదురుగుడి పోలమాంబ అమ్మవారి ఆలయంలో ఘటాలకు పూజ జరిపించుకొని గోముఖి నది ఒడ్డున ఉన్న చిన్నమ్మ వారి గద్దె వద్దకు ఆలయ ఛైర్మన్, కార్య నిర్వహణ అధికారి, గ్రామ ప్రజలు, సేవకులు,భక్తులు,అందరూ గద్దె వద్దకు చేరుకొని, పోలమాంబ అమ్మవారికి పసుపు కుంకుమలు నైవేద్యములు సమర్పించి ప్రత్యేక పూజలు,మొక్కులు చేసిన తరువాత అమ్మవారిని గ్రామములోనికి కొనితెచ్చుట కార్యక్రమం వేదమంత్రాలతో అత్యంత వైభవోపేతంగా అమ్మవారిని గ్రామంలోనికి కొనితెచ్చుట కార్యక్రమం జరుగుతుందన్నారు.

# తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు 'వడ్డే ఓబన్న' జయంతి వేడుకలు

## ఘన నివాళుర్పించిన వడ్డెర సంఘం నాయకులు



**విజయవాడ జనవరి 11 ప్రభాత వార్తప్రతినిధి:ఎన్టీఆర్ జిల్లా** కంచికచర్ల మండల కేంద్రంలోని కంచికచర్ల ఇందిరా కాలనీ లోని స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఘనంగా నిర్వహించారు. వద్ద వడ్డెర సంఘం నాయకుల ఆధ్వర్యంలోఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘ నాయకులు మాట్లాడుతూ... భారత తొలి స్వాతంత్ర్య సంగ్రామానికి పదేళ్ల ముందే బ్రిటిష్ పాలకుల అరాచకాలపై తిరుగుబాటు చేసి, పోరాడిన యోధుడు, వీరుడు, రేనాటి సూర్యుడు వడ్డే ఓబన్న. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యానికి అధ్యక్షుడి గా ఉన్న వడ్డే ఓబన్న చేసే యుద్ధ వీరత్వానికి బ్రిటిష్ పాలకులు భయ భ్రాంతులకు గురయ్యారు. 1807జనవరి 11 న జన్మించిన ఓబన్న చిన్న వయసు నుండే యుద్ధ విద్యలు నేర్చుకుని గొప్ప యోధుడిగా ఎదిగారు. ఓబన్న నేతృత్వంలోని సైన్యంతో 1846 జూలై 10 న కోవెలకుంట్ల సబ్ ట్రెజరీపై దాడి చేసిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, ఓబన్న లు ఆ తర్వాత మూడు నెలల పాటు, బ్రిటిష్ పాలకులతో వీరోచిత పోరాటం చేశారు. అందులో ఓబన్న పాత్ర గణనీయం. ఆ పోరాటంలో నల్లమల అడవిని స్థావరంగా చేసుకున్న నరసింహారెడ్డి, ఓబన్న నాయకత్వంలో దాడులకు వ్యూహరచన చేసేవారు. చివరకు సంజామల మండలం, గిద్దలూరు గ్రామ సమీపం లోని జగన్నాథ కొండ వద్ద బ్రిటిష్ పాలకులతో జరిగిన చివరి యుద్ధంలో వీరోచితంగా పోరాడిన వడ్డే ఓబన్న 1846 అక్టోబర్ 6 న వీర మరణం పొందారు. వడ్డే ఓబన్న మొదటి తరం స్వాతంత్ర్య సమర యోధుడిగా ఆయన చేసిన సేవలను గుర్తించి తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు జనవరి 11 వడ్డే ఓబన్న జయంతి అధికారికంగా నిర్వహిస్తున్నందుకు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు వడ్డెర సంఘం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఒంటిపులి ప్రసాద్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఓర్సు నరసింహారావు, మాజీ వార్డు సభ్యులు వల్లెపు శ్రీనివాసరావు, వడ్డెరకుల సంఘ నాయకులు వేముల గురవయ్య, చింతల చంద్రకళ, ఉప్పతల అప్పారావు, ఓర్సు రాజేష్, నాగ రాములు, ఒంటిపులి బాబు, ఓర్స్ వెంకటనారాయణ, వెంకటేశ్వరావు, పల్లపు వేణుగోపాల్, దండగల నాగరాజు, జెరిపిటి గోపి, రాము, దీనకుమారి, శివకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలపై నేడు డయల్ యువర్ ఎస్పీడిసిఎల్ సిఎండి

**తిరుపతి,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం పరిధిలోని తొమ్మిదిజిల్లాల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేటి ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు "డయల్ యువర్ ఎస్పీడిసిఎల్ సిఎండి కార్యక్రమం" నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ సిఎండి సిఎండి శివశంకర్ లోతేటి స్వయంగా పాల్గొని వినియోగదారుల సమస్యలపై పరిష్కారం చూపుతారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు. సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని సిఎండి తెలిపారు. జిల్లాస్థాయిలో తమ విద్యుత్ సమస్యలను సూపరింటెండింగ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా వినియోగదారులు తిరుపతి: 8712652679 చిత్తూరు: 7993147979నెల్లూరు: 08612320 427అన్నమయ్య: 9440817449కడప: 08562 242457కర్నూలు: 7382614308 నంద్యాల: 7382618976 అనంతపురం: 9154790350 శ్రీసత్యసాయి: 9963707847 సదవకాశాన్ని విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# బందీగా ఉన్న మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వ ఆర్థిక సాయం



**భోగాపురం (విజయనగరం జిల్లా), జనవరి 11 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లా భోగాపురం మండలం కొండ్రాజుపాలెం గ్రామంలో చేపలవేట కోసం సముద్రంలోకి వెళ్లి ప్రమాదవశాత్తు సరిహద్దులు దాటడంతో బంగ్లాదేశ్ ప్రభుత్వానికి చిక్కుకున్న భోగాపురం మండలం మరియు పూసపాటిరేగ మండలానికి చెందిన 9 మంది మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున చెక్కులను మరియు నిత్యావసర సరుకులను రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మరియు ఏపీ మార్క్‌ఫెడ్ ఛైర్మన్, నెల్లిమర్ల టిడిపి ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేట నిమిత్తం సముద్రంలోకి వెళ్లి అనుకోకుండా అంతర్జాతీయ సరిహద్దులు దాటి బంగ్లాదేశ్ ప్రభుత్వానికి చిక్కుకున్న మత్స్యకారుల పరిస్థితి తమను ఎంతో కలచి వేసిందన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం పూర్తి అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. మత్స్యకారుల విడుదల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. బాధిత కుటుంబాలకు తక్షణ సహాయంగా ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులను అందజేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో కూడా వారి కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. మత్స్యకారులు సురక్షితంగా స్వదేశానికి చేరుకునే వరకు ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతుందని, ఈ విషయంలో ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని స్పష్టంగా పేర్కొన్నారు.

# బంగాళాఖాతంలో బలహీనపడిన వాయుగుండం

## ఎపిలో రెండు రోజుల పాటు తేలికపాటి వర్షాలు

**విజయవాడ,జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో శ్రీలంక సమీపంలోని వాయుగుండం బలహీనపడింది. సాయంత్రం శ్రీలంకకు ఈశాన్యంగా ముల్లయిట్టివుకు సమీపంలో తీరం దాటినట్లు భారత వాతావరణ విభాగం (ఐఎండీ) పేర్కొంది.ముల్లయిట్టివుకు 30 కిలోమీటర్లు, జాఫ్నా (శ్రీలంక)కు 70 కి.మీ, మన్నార్ (శ్రీలంక)కు 90 కి.మీ, కరైకల్ (పుదుచ్చేరి)కి 190 కి.మీ, చెన్నైకు 400 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది పశ్చిమ దిశగా కదులుతూ ఆదివారం ఉదయంలోగా తీవ్ర అల్పపీడనంగా బలహీనపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఆదివారం తమిళనాడులోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. దక్షి ణ కోస్తా, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో ఆదివారం(నేడు) తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. ఇదిలా ఉండగా మరోవైపు నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం కొనసాగుతోంది. తొలుత ఇది తుపానుగా బలపడుతుందని ఐఎండీ తొలుత అంచనా వేసినా పరిస్థితులు అనుకూలించకపోవడంతో బలపడలేదని వాతావరణ నిపుణులు చెప్పారు. తీవ్ర వాయుగుండం ప్రస్తుతం వాయవ్య దిశగా కదులుతూ శ్రీలంకలో ట్రింకోమలి, జాఫ్నా మధ్యలో శనివారం మధ్యాహ్నానికి తీరం దాటుతుందని ఐఎండీ అంచనా వేసింది. శని, ఆదివారాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు.

# తిరుమల సమాచారం

## 25న గోవిందరాజస్వామి ఆలయంలో సాలకట్ల రథసప్తమి



**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం సప్తమితిథి వేళ 25వతేదీ ఆదివారం తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో సూర్యజయంతి(రథసప్తమి) పర్వదినాన్ని వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్వామివారు ఉభయదేవేరులతో కలసి ఏడువాహనాలపై ఊరేగి భక్తులను కటాక్షించనున్నారు. తెల్లవారుజామున 3గంటల నుండి 5గంటల వరకు చక్రత్తాళ్వార్‌ను ఊరేగింపుగా కపిలేశ్వరస్వామి ఆలయంలోని ఆళ్వారు తీర్థానికి వేంచేపు చేసి చక్రస్నానం నిర్వహిస్తారు. ఆ తరువాత అదేరోజు ఉదయం 5.30గంటల నుండి సూర్యప్రభవాహనంతో మొదలై ఉదయం 9.30గంటలకు హనుమంతవాహనం, ఉదయం 11,30గంటలకు పెద్దశేషవాహనం, మధ్యాహ్నం 1.30గంటలకు ముత్యపుపందిరి వాహనం, సాయంత్రం 3.30గంటలకు సర్వభూపాల వాహనంపై అమ్మవార్లతో కలసి గోవిందరాజస్వామి ఊరేగుతూ భక్తులను అనుగ్రహించనున్నారు. రాత్రి 8గంటలకు గరుడవాహనసేవ నిర్వహిస్తారు. ఒకేరోజు ఏడువాహనాలపై గోవిందరాజస్వామి తిరుపతి ఆలయ మాఢవీధుల్లో ఊరేగనున్నారు. తిరుపతిలో రథసప్తమి పర్వదినం ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాలు, భద్రత అంశాలపై టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, జెఇఒ వీరబ్రహ్మం, విజిలెన్స్,పోలీసు విభాగాల అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

## దేవుని ఆశీస్సులతో అంతా శుభాలు జరగాలి

### - శ్రీవారిసేవకు తరలివచ్చిన ప్రముఖులు



**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో మనసు అనుభూతి కలుగుతుందని, ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. ఆదివారం తిరుమలకు పలువురు ప్రముఖులు తరలివచ్చారు. ఉదయం వేళ విఐపిల తాకిడితో శ్రీవారి ఆలయం రద్దీగా మారింది. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, సిబిఐ డిజి వీరేశ్‌ప్రభు, సిఆర్‌పిఎఫ్ డిజి జ్ఞానేంద్ర ప్రతాప్‌సింగ్, సినీ దర్శకుడు మలినేని గోపీచంద్, నటుడు బాబీసింహ,కొరియోగ్రాఫర్ బాబామాస్టర్, ఛత్తీస్‌ఘడ్‌రాష్ట్ర మంత్రి కేదార్‌నాథ్‌కశ్యప్, సినీనటి అరుణ కుటుంబం, మాజీమంత్రి కొడాలి నాని ఉదయం వేర్వేరుగా ఆలయం మహద్వారం వద్దకు చేరుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నడకమార్గాల్లో భద్రతే ధ్యేయం!

### - అలిపిరి నడకదారిలో భక్తులపై ఆంక్షలు - చిరుతల సంచారంతో టిటిడి అప్రమత్తత

**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవాడ గోవిందా...గోవింద అంటూ నిత్యం కాలినడకన రెండు మార్గాల్లో తిరుమలకొండకు వస్తున్న భక్తుల భద్రతే ధ్యేయంగా టిటిడి అధికారులు చర్యలు తీసుకున్నారు. అవసరమైన ప్రణాళికలు సిద్ధంచేసి, భక్తులను గుంపుగా పంపుతున్నారు. అలిపిరి నడకమార్గంతోబాటు శ్రీవారిమెట్టు మార్గంలో తరచూ చిరుతపులి సంచరించడం, సిసిటివికెమెరాల్లో గుర్తించడంతో భక్తులను అప్రమత్తం చేస్తూ పూర్తిస్థాయిలో భద్రత కల్పిస్తున్నారు. వేసవికి ముందే చిరుతపులులు నడకమార్గంలో, ఘాట్‌రోడ్లలో సంచరిస్తుండటంతో టిటిడి అధికారులు అటవీ,విజిలెన్స్ సిబ్బంది ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. ఇక ఉదయం 6గంటల నుండి రాత్రి 9గంటల వరకు మాత్రమే ద్విచక్రవాహనదారులను అనుమతిస్తున్నారు. మెట్ల మార్గాల్లో 70మంది వరకు భక్తులను విజిలెన్స్ సిబ్బంది గుంపుగా పంపుతున్నారు. ఇలా చేయడం వల్ల చిరుతలు దారితప్పి వచ్చినా భయంతో జనానికి దగ్గరరావని చెబుతున్నారు. రాత్రి 9.30గంటలకు అలిపిరి కాలినడక మార్గాన్ని మూసివేస్తున్నారు. గత మూడేళ్ళుగా వరుసగా జరిగిన చిరుతల దాడులు, చిన్నారులను హతమార్చడం వంటి ఘటనలు దృష్టిలో ఉంచుకుని టిటిడి ఇప్పుడు మరింత జాగరూకతతో వ్యవహరిస్తోంది. పూర్తిగా అటవీప్రాంతానికి ఆనుకునే ఉన్న అలిపిరి కాలినడక మార్గంలో గాలిగోపురం నుండి 7వ మైలువరకు, మొదటిఘాట్‌రోడ్డు కలిసే లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు ఇప్పటికే విజిలెన్స్, అటవీశాఖ సిబ్బంది అలర్ట్‌గా ఉంటున్నారు. కాలినడక మార్గంలో,ఆనుకుని ఉన్న అటవీప్రాంతంలో సిసికెమెరాలు నిఘా ఉన్నాయి. శ్రీవారిమెట్టుదారిని కూడా సాయంత్రం 5గంటలకే భక్తులను అనుమతిస్తున్నారు. అలిపిరి నుండి తిరుమలకు కాలినడకన 25వేలమంది వరకు భక్తులు రోజూ వస్తున్నారు. నడకదారిలో ఇప్పటికే 50మంది టిటిడి భద్రత సిబ్బంది, 30మంది అటవీశాఖ సిబ్బంది గస్తీ తిరుగుతున్నారు. ప్రస్తుతం చిరుతల సంచారంతో భద్రత సిబ్బంది మరింత అప్రమత్తమయ్యారు.

## ఇదే స్ఫూర్తితో అర్ధబ్రహ్మోత్సవం నిర్వహిస్తాం

### - వైకుంఠ దర్శనాల విజయవంతంపై అధికారుల్లో ఆనందోత్సాహాలు



**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** ఇటీవల ముగిసిన పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలను అన్ని విభాగాలు, అందరు అధికారులు తారతమ్యబేధం లేకుండా సమష్టిగా, సమన్వయంతో సేవలందించడంతో విజయవంతంగా ముగించామని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ అభిప్రాయం వ్యక్తం చేశారు. అందరి సహకారంతోనే అంతా సవ్యంగా ప్రశాంతంగా ముగిసిందని సంతృప్తి వెలిబుచ్చారు. పదిరోజులపాటు సుమారు 7.83 లక్షలమంది భక్తులకు ఎక్కడి చిన్నపాటి అసౌకర్యం కలగకుండా చక్కగా నిర్వహించడంలో అనుసరించిన వ్యూహం సామాన్యభక్తుల నుండి అభినందనలు అందుకునే రీతిలో ఉండటం శుభపరిణామమన్నారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు విజయవంతంగా,ప్రశాంతంగా ముగించడం వెనుక అందరి సహాయ సహకారాలు,ఎప్పటికప్పుడు భక్తులకు సూచనలు,సలహాలు, సమాచారం అందించడంలో అధికారులకు మీడియాప్రతినిధుల పాత్ర అభినందనీయమన్నారు. ఆదివారం తిరుమలలో జిల్లాయంత్రాంగం ఉన్నతాధికారులు, టిటిడి ఉన్నతాధికారులు కలసి మీడియాప్రతినిదులతో సమావేశమయ్యారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాల్లో అత్యంత ప్రధానమైన డిసెంబర్ 30 వైకుంఠ ఏకాదశి, 31న వైకుంఠద్వాదశి, జనవరి 1 నూతన ఆంగ్ల సంవత్సరంతోబాటు వైకుంఠ ద్వార దర్శనాలు ఉండటంతో అత్యంత చాకచక్యంగా, ప్రణాళికలతో వ్యూహాత్మకంగా వ్యవహరించామన్నారు. తొలిమూడురోజులు ఆన్‌లైన్‌లో ఇ డిప్ టోకెన్లు ఉన్న భక్తులకే స్వామివారి దర్శనం చేయించేలా చూడటం మాత్రం కొంతవరకు టోకెన్ లేని భక్తులను నియంత్రించడం క్లిష్టంగా మారినా పోలీసు అధికారులు సంయమనంతో వ్యవహరించి భక్తులకు తెలియజేయడంలో విజయవంతమయ్యారన్నారు. ఆ రెండురోజులు భారీగా ప్రముఖులు వచ్చినా ఎక్కడా లోటుపాట్లు, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూడటంతోనే ఆశించిన ఫలితాలు వచ్చాయని అధికారులు హర్షం వ్యక్తం చేశారు. మిగిలిన వారం రోజులు జనవరి 2నుండి 8వరకు ఎటువంటి దర్శన టోకెన్‌లు, టిక్కెట్‌లేని భక్తులను సర్వదర్శనంలో క్యూలైన్లలో క్రమబద్ధీకరణ చేస్తూ అనుమతించడంలో ప్రశాంతంగా నిర్వహణలో అందరూ శ్రమించారన్నారు. గతంలో కంటే అదనంగా భక్తులకు సౌకర్యాలు కల్పించి,భక్తుల పరవశం వెనుక కృషిచేసిన పోలీసు,టిటిడి,విజిలెన్స్,శ్రీవారిసేవకులు, ఆలయం ఉద్యోగుల పనితీరును జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. ఎవరూ ఊహించని రీతిలో ఈ ఏడాది పూర్తి ప్రశాంతంగా పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలు చేయించడంలో అందరూ సమష్టి కృషితో ,బాధ్యతగా సేవలందించడమే తమవంతు సేవగా అభిప్రాయపడ్డారు. చిన్నపాటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా ,పూరి_స్థాయిలో భద్రత, అన్నప్రసాదాల పంపిణీ తదితర సేవలందించి భక్తుల మన్ననలు అందుకున్నామన్నారు. ఇదేరీతిలో ,ఇదేస్ఫూర్తితో 25న జరగనున్న ఒకరోజు బ్రహ్మోత్సవం ఏడువాహనసేవల వీక్షణకు వచ్చే భక్తులకు మెరుగైన సేవలందిద్దామని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ, తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, తిరుపతి ఎస్‌బి డిఎస్పీ జె,వెంకటనారాయణ, టిటిడి విజిలెన్స్ అధికారులు, పోలీసు అధికారులు,శ్రీవారి ఆలయ అధికారులు పాల్గొన్నారు.

వార్త

పుస్తకాలను మాత్రమే చదవకు. మనుషులను కూడా చదువు. ముఖ్యంగా నిన్ను నీవు చదువుకో!

-ఆస్కార్ వైల్డ్ న

# ప్రజాస్వామ్యంలో ఇది తగునా?


అధికార విపక్షాల మధ్య పొత్తు పొసగనప్పుడు, స్నేహపూర్వక సంబంధాలు నెరపుకోలేనప్పుడు విపక్షాల మీద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, దాడులు చేస్తుందన్నది మామూలే. ఇడికి అజమాయిషీ సంస్థ కేంద్రమే కనుక ఎక్కడ ఇడిదాడులు జరిపినా అవి కేంద్రప్రభుత్వం తరపున జరిగినట్లుగానే అందరూ భావిస్తారు. రాజకీయ కక్ష సాధింపుల్లో భాగంగానే ఇడి విపక్షాల నేతలు, వారి సంబంధీకుల మీద దాడులకు సమాయత్తమౌతోందని సకల భారత జనులకు వచ్చే అనుమానమే. ప్రజాస్వామ్యదేశంలో రాజకీయ కక్షలు, వేధింపులు ఏమాత్రం సమ్మతం కావు. అయినా కేంద్ర దర్యాప్తు సంస్థలు సిబిఐ, ఇడి దృష్టిపెట్టే కేసులన్నీ అధికార పక్షాన్ని సంతృప్తిపరచడానికేనన్నట్లు భావిస్తుండటం సర్వసాధారణం. పశ్చిమ బెంగాల్‌లో గురువారం ఇడి అధికారులు చేపట్టిన దాడులు మళ్లీ ఆ కోవకే చెందినవన్న అనుమానాలు లేకపోలేదు. దాడులు జరిపింది రాజకీయ కన్సెల్టెన్సీ సంస్థ ఐప్యాక్ డైరెక్టర్ ప్రతీక్ జైన్ నివాసంలో ఇడి చెప్తున్న కారణం చూస్తే బొగ్గు అక్రమ రవాణాకు సంబంధించి మనీ లాండరింగ్ కేసులో ఆధారాల కోసం ఆయనింట్లో సోదాలు జరిపినట్లుచెబుతోంది. ఐప్యాక్ డైరెక్టర్‌గా ప్రతీక్ జైన్ విధులు పార్టీ అభివృద్ధి, జరుగుతున్న రాజకీయ వ్యవహారాలకు, వ్యూహ ప్రతివ్యూహాలను ప్రతిపాదించడం వరకే. కానీ ఆయనకు మనీ లాండరింగ్‌తో ఏం సబంధముంటుంది కానీ ఆయనమీద వచ్చిన ఆరోపణ తన విధి నిర్వహణలోది కాదు. అందుకే ప్రతీక్ జైన్ ఇల్లు, కార్యాలయంలో ఇడి సోదాలు ఒక హైడ్రామా నడిచాయి. పార్టీ ఆఫీసులో పార్టీ కార్యక్రమాలను చక్కబెట్టి సర్వేలకు సమయం వెచ్చించే ఐప్యాక్ డైరెక్టర్ వద్ద పార్టీ వ్యహారాల నివేదికలు ఆయా నియోజక వర్గాలపై సర్వే నివేదికలు తప్ప వేరొకటి ఉంటాయని అనుకునే అవకాశం ఉండదు. 'తుంటి మీద కొడితే పళ్లు రాలాయన్నట్లు' మనీలాండరింగ్‌తో ప్రతీక్ జైన్‌కేమి పని అనుకుంటూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యానం. అంతేకాదు విషయం తెలిసి ఆ తరుణంలోనే మమతా బెనర్జి అక్కడికి చేరుకోగానే ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. సిఎం కోల్‌కత్తా పోలీసు కమిషనర్ మనోజ్ వర్మతో అక్కడికి చేరుకున్నారు. దాంతో కార్యకర్తల్లో అలజడి బయలుదేరింది. ఐప్యాక్ కార్యాలయంలో ఇడి దాడి చేయడం రాజ్యాంగ విరుద్ధమని ఆమె విమర్శించింది. కేంద్ర దర్యాప్తు సంస్థల విధులకు ఆటంకం కలిగించడంలో ఆమె చిచ్చరపిడుగై కలయతిరిగారు.జనం భయభ్రాంతులయ్యారు. సిఎం ప్రత్యేక చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని దర్యాప్తు సంస్థలను భారతీయ జనతాపార్టీ కోరింది. పైగా మమతా ఈ సందర్భంగా దర్యాప్తు సంస్థలు పరిశీలనకు ముందే వారి వద్దనున్న తమ పార్టీకి సంబంధించిన కొన్ని పత్రాలతో పాటు హార్డ్ డిస్క్‌లను తీసుకెళ్లి పోయారని ఆరోపణలు ఎదుర్కొంటోంది. 2020లో నమోదైన బొగ్గు అక్రమ రవాణా కేసులో బెంగాల్‌లో ఆరు చోట్ల,ఢిల్లీలో 4చోట్ల తనిఖీలు చేసింది. ఈకేసులో నిందితుడైన హవాలా నిర్వాహకుడొకరుఐప్యాక్‌తో కోట్లాది రూపాయల మేరకు నగదు లావాదేవీలు జరిగినట్లు ఆధారాలున్నందునే సోదాలు నిర్వహించినట్లు ఇడి వెల్లడించింది.మమతా బెనర్జి, కోల్‌కత్తా పోలీస్ కమిషనర్‌లు తమ దర్యాప్తునకు ఆటంకం కలిగించారని కూడా పేర్కొంది.ఈఆరోపణలపై పిటిషన్ దాఖలు చేసేందుకు అనుమతి ఇవ్వాలంటూ ఇడి కోల్‌కత్తా హైకోర్టును ఆశ్రయించింది.బెంగాల్‌లోని ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్ మైన్స్‌లోవందల కోట్లరూపాయల విలువైన బొగ్గు దొంగతనానికి గురైనట్లు 2020లో సిబిఐ ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న విషయాలపై విచారించింది. అందులో నగదు అక్రమ చెలా మణీ జరిగినట్లు తేల్చారు. స్థానికవ్యాపారి అనూప్ మాంఝు నుంచినగదు లావాదేవీలు,హవాలా వ్యవహారాలు ప్రతీక్ జైన్ ద్వారానే జరిగినట్లు రికార్డులు చెబుతున్నాయి.ఇదిలా ఉండగా ఐప్యాక్ కార్యాలయంలో ఉదయం 6 గంటల నుంచే సోదాలు ప్రారంభించి తమ పార్టీరాజకీయ వ్యూహాలకు సంబంధించిన వివరాలన్నీ వారి కంప్యూటర్లలోకి ట్రాన్స్‌ఫర్ చేసుకున్నారని తృణమూల్ కాంగ్రెస్‌నేత ఆరోపించారు.రాజకీయ పార్టీ సమాచారాన్ని సేకరించడమే ఇడి పనిగా పెట్టుకుందని మమతా ఆరోపిం చారు.తమ పార్టీ ఎన్నికలకమిషన్ వద్ద నమోదైన క్రమం తప్పకుండా ఆదాయం పన్ను చెల్లిస్తున్నట్లు ఆమె చెప్పిన విషయాలు కాదనలేం. కానీ బిజెపికి వ్యతిరేకంగా పనిచేస్తున్న తృణమూల్ కాంగ్రెస్‌ను ఎలాగైనాతొక్కేయాలన్న మిషతో ఇడి చేతదాడులు చేయిస్తోందని ఆరోపణలున్నాయి. తమపార్టీ ఎన్నికల వ్యూహరచన చేసి నివేదికలు రూపొందించి ఐప్యాక్ కార్యాలయంపై బిజెపి దాడులు చేయిస్తుండగా తాముకూడా బిజెపి కార్యాలయంపై దాడులు చేస్తే ఎలా ఉంటుందన్న విమర్శను కూడా మమతా బెనర్జి జనం ముందుంచారు. అంతేకాదుప్రజాస్వామ్యంలో ఏ పార్టీకి ఆపార్టీ తమఎన్నికల వ్యూహాలు జరుపుకుంటుండగా వాటికి సంబంధించిన వివరాలనుతస్కరించేందుకేనన్నట్లు ఇడి దాడులు జరపడం సబబు కాదని ఆమె వివరణ. ఇడిదాడుల సమయంలో సిఎం తమ అనుచరులతో వచ్చిన సందర్భంగా మరికొన్ని ఉదంతాలు జరిగాయి. సమాచారంమేరకు ఇడిఅధికారులు సోదాల అనంతరం జైన్‌భార్య తమఇంట్లో అత్యవసరమైన పత్రాలను ఇడి చోరీచేసిందని పోలీసులకు ఫిర్యాదు చేశారు.బెంగాల్ లో తనను రాజకీయంగా ఎదుర్కోవాలంటే ఇడిని ప్రయోగించడం కరెక్టు కాదని ముఖ్యమంత్రి అన్నారు.ఈవిధమైన డ్రామాలురాజకీయంగా ఏ మేరకు రక్తికడతాయో వేచి చూడాల్సిందే.

గొప్పవారి గొప్పతనం వారు చిన్నవాళ్ల పట్ల ప్రవర్తించే తీరును బట్టి తెలుస్తుంది.



ఐ.జాన్సన్

జీవితంలో విజయం సాధించాలంటే మెట్లవైపు చూస్తూ ఉండక, వాటివైపు పయనం సాగించాలి.



బైరన్

## ప్రజావాక్కు



### మారుతున్న విలువలు

ఇటీవలి కాలంలో పట్టణప్రాంతాల్లో 'లివింగ్ రిలేషన్‌షిప్' అనే ధోరణి వేగంగావిస్తరిస్తోంది.వివాహం చేసుకోకుండానే ప్రేమజంట కలిసి జీవించడం అనే ఈ విధానం పాశ్చాత్య ప్రభావంతో మన సమాజంలో స్థిరపడుతోంది. కొందరు దీన్ని స్వేచ్ఛాజీవనానికి ప్రతీకగాచూస్తే, మరికొందరు సాంప్రదాయ విలువలకు వ్యతిరేకంగా భావిస్తున్నారు. యువతలో ఈ ధోరణి పెరగడానికి వ్యక్తిగత స్వాతంత్ర్యం, పరస్పర అర్థన, వివాహానికి ముందు అనుకూలత పరీక్షించుకోవాలనే ఆలోచన ప్రధాన కారణాలు. సోషల్ మీడియా ప్రభావంకూడా దీనినిమరింత ప్రోత్సహిస్తోంది. చట్టపరంగా లివింగ్ రిలేషన్‌షిప్‌కి కొంత రక్షణ ఉన్నప్పటికీ, సామాజిక అంగీకారం ఇంకా పూర్తిగా లభించలేదు. గ్రామీణప్రాంతాల్లో దీనినిప్రతికూలంగాచూడటంసహజం.

- టి. శ్రీనివాస్, చొప్పదండి

### నిబంధనలను పాటించాలి

వైద్యుల ప్రెస్క్రిప్షన్ చీటీ లేకుండా మందులు కొనడం, అమ్మడం రెండూనేరమే కానీ,తెలంగాణలో అన్ని జిల్లాల్లో మెడికల్ షాప్స్ ఈనిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నాయి.ధనార్జనే ధ్యేయంగా ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడుతున్నాయి. వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందులు అమ్మి సొమ్ము చేసుకొంటున్నారు. ఒక్కొక్క మందుల షాప్‌లో ఫార్మాసిస్ట్ లేదు. పర్యవేక్షణ లేదు. నిబంధనల ప్రకారం ప్రతి మందుల దుకాణంలో అర్హత పొందిన ఫార్మాసిస్ట్ తప్పనిసరిగా ఉండాలి. యాంటీబయాటిక్ మందుల అమ్మకాలకు సంబంధించిన హెచ్1 రిజిస్టర్‌ను చాలా దుకాణాలు నిర్వహించడం లేదు.

- పి. జగదీశ్వర్, కరీంనగర్ జిల్లా

### పుర ప్రణాళిక అవసరం

గ్రామీణ ఆత్మను పోగొట్టకుండా పట్టణ స్థాయిలో ఉండే ప్రయోజనాలు సౌకర్యాలు గ్రామీణప్రాంతాలలో కల్పించడమే వీటి ప్రధాన ఉద్దేశం. అయితే ఉమ్మడి పాలన లో కేవలం అభివృద్ధి హైదరాబాద్ చుట్టూనే తిరిగింది. ఇప్పుడు దానిని వికేంద్రీకరణ చేయవలసి ఉంది. అందుకే కోచ్ ఫ్యాక్టరీ లాంటివి వరంగల్ రావడం కూడా అదే మోడల్‌లో భాగం.కోచ్ మైంటైనెన్సు ఫ్యాక్టరీ కాజీపేటలో పెడితే యువతకు ఉద్యోగాలు లభిస్తాయి.

-భారత అవినాష్, జనగామ

### నిధుల కొరత

వాతావరణ మార్పులు గ్లోబల్ పాలనను పునర్నిర్వచిస్తున్న ఈ దశలో, కాప్30లో భారత్ ప్రకటించిన వైఖరి ఒక ప్రతిస్పందన మాత్రమేకాదు, అది వాతావరణ న్యాయం, సమానత్వం, చారిత్రక బాధ్యతలపై ఆధారపడిన ఒక సుస్థిర దృక్కోణం. ప్యారిస్ ఒప్పందానికి పునాది అయిన సాధారణ కానీ విభిన్న బాధ్యతలు సూత్రం,సర్వదేశాలకు ఒకేరకం బాధ్యతలను పెట్టడం అసంబద్ధమని స్పష్టంగా చెబుతుంది. భారత్ ఈ నిర్మాణాన్ని రక్షించడానికి ప్రయత్నించడం వెనకఉన్న తర్కం చరిత్రపరమైన కర్బన ఋణాన్ని గుర్తించాలనే డిమాండ్. పారిశ్రామికీకరణ ద్వారా శతాబ్దాలుగా అధిక ఉద్గారాలు విడుదల చేసిన అభివృద్ధి చెందిన దేశాలు తమ పాత్రను సక్రమంగా నిర్వర్తించకపోవడం,కానీ అదేసమయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలపై కఠిన బాధ్యతలను మోపాలని కోరుకోవడం, వాతావ రణ చర్చల్లో ఏర్పడుతున్న అసమతౌల్యాన్ని బహిర్గతం చేస్తుంది. ఈ నేపథ్యంలో భారత్ విమర్శ సమానత్వం లేకుండా వాతావరణ చర్యలు న్యాయం సాధించలేవు అనేది సరళమైన వ్యాఖ్య కాదు. ఒక నిర్మాణాత్మక విశ్లేషణ.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వికలాంగులకు తగిన వసతి కల్పించాలి

మేడారం జాతరకు వచ్చే వికలాంగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీద్వారా తగినన్నిఅనుకూలమైన బస్సులను ఏర్పాటు చేయాలి. మేడారం జాతరలో వికలాంగుల కోసం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలి. చలి, దుమ్ము ధూళి, వైద్య సదుపాయాలు కల్పించాలి, దేవాదాయ శాఖ,రెవెన్యూశాఖ, వైద్యశాఖ, పోలీస్ శాఖ మేడారంకు వచ్చే వికలాంగులకు తగిన వసతి కల్పించాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

### కల్తీ నూనె విక్రయాల జోరు

వంట నూనెల ధరలు విపరీతంగా పెరిగిపోతుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్నిజిల్లాలలో కల్తీనూనె విక్రయాలు జోరుగా సాగుతున్నాయనే ఆరోపణలు వినవస్తున్నాయి. కొంతమంది వ్యాపారులు కల్తీనూనె విక్రయిస్తున్నారు. అధికారులు మొక్కుబడిగా తనిఖీలు నిర్వహించి వెళ్తున్నారే తప్ప కల్తీ నూనె విక్రయాలను అరికట్టలేకపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, వివిధప్రాంతాల నుంచి డ్రమ్ములు, క్యాన్లలో నూనెను వివిధ ప్రాంతాలకు తరలించి విక్రయిస్తున్నారు.

-కె. సతీశ్ రెడ్డి, భూపాలపల్లి జిల్లా

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# యువతే భవిష్యత్ నిర్మాతలు

**ఏ దేశభవిష్యత్తైనా అక్కడి యువశక్తి నైపుణ్యాలు, విలువలపైనే ఆధారపడి ఉంటుంది. పాలకులు వస్తారు పోతారు. కానీ స్వేచ్ఛాస్ఫూర్తి, జాతీయ భావం, సమసమాజనిర్మాణం యువత చేతుల్లోనే ఉంది. ప్రపంచంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులను అనివార్యమని భావించకండి. మేమేం చేయలేం అన్న అపోహను విడిచిపెట్టండి.యువత ఏకమైతే ప్రపంచాన్ని తప్పకుండా మార్చగలదు.అందరికీ మెరుగైన భవిష్యత్తును అందించగలదు. ఇలా యువతరం జీవితాన్ని కొత్త సంకల్పంతో రీస్టార్ట్ చేసుకునే క్షణం.రేపు మనదవ్వాలంటే? భవిష్యత్తును చూసి భయపడటంకాదు, దాన్ని ఎదుర్కొనే ధైర్యం పెంచుకోవాలి.సంసిద్ధతే మన కవచం,మన ఆయుధం.కాలం అమూల్యం అనిచెప్పడమే కాదుదాన్ని గౌరవించాలి.కాలాన్ని వృథాచేయడం అంటే మనల్ని మనం మోసం చేసుకోవడమే. కాలం పిరికివారిని వెనక్కి నెట్టివేస్తుంది. ధైర్యవంతులను మాత్రం ముందుకు తోస్తుంది. యువతరం చిత్తశుద్ధితో చేసే ప్రయత్నాలు ఫలించాలని ఆశిద్దాం.**



మేకిరి దామోదర్

ప్రపంచంలోనే మన దేశంలో యువజనాభా అధికంగా ఉంది. ఈ సంఖ్య గర్వకారణమే కాదు, అది ఒక గొప్ప బాధ్యత కూడా. యువశక్తి సద్వినియోగమైతే దేశం ఉన్నత శిఖరాలను అధిరోహిస్తుంది. అదే శక్తి దారి తప్పితే సమాజం అనేక సమస్యల్లో చిక్కుకుంటుంది. యువత అంటే ఉత్సాహం, వేగం, సంకల్ప బలం, కలలు. కానీ అదే సమయంలో సంయమనం, నియంత్రణ, బాధ్యత కూడా ఉండాలి. భావోద్వేగాలు మనిషి ఆధీనంలో ఉంటే మహనీయుడిగా నిలబెడతాయి, కాని భావోద్వేగాలే నిర్ణయాధిపతులైతే జీవితం అదుపు తప్పుతుంది. నేడు యువతరం ఎదుర్కొంటున్న అసలైన సవాలు బయటి పరిస్థితులు కాదు, అంతర్గత అస్థిరత. క్రమశిక్షణ, అంకితభావం, మనోనిగ్రహం లేకుండా ఎవరూ మన జీవితాన్ని బాగుచేయలేరు. మార్పు కావాలంటే గతాన్ని నిందించడం కాదు, రేపటి నుంచి మన ప్రవర్తనను మార్చుకోవడమే అసలైన మార్గం. అంతేకాదు? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇన్నాళ్ల ప్రజాస్వామ్య పాలనలో కూడా నిరుద్యోగం, పేదరికం, అవినీతిని నిర్మూలించలేకపోవడం పాలన విధానాల వైఫల్యంగా చూడాల్సి వస్తోంది. సేవ పేరుతో పాలకులైన వారు ఈ సామాజిక రుగ్మతులను సమూలంగా నిర్మూలించాలి. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు'స్వామి వివేకానందుడి జయంతిన జాతీయ యువజన దినోత్సవ స్ఫూర్తితో పాలన వైఫల్యాలు సమీక్షించుకొని సంపన్నులపై ప్రత్యేక అదనపు పన్నుతో యువతరం ఆశయాలు నెరవేర్చాల్సి ఉంది. ప్రశ్నిస్తూ పాలనాపగ్గాలు చేపట్టేలా యువత మారితే,భారత్ మారుతుంది. మన కులం, మతం, ప్రాంతం, రాజకీయ గుర్తింపు ఇవేవీ మన భవిష్యత్తును నిర్మించవు. నాయకులు, సినిమా హీరోలు, పారిశ్రామికవేత్తలు ప్రేరణ ఇవ్వవచ్చు గానీ, మన జీవితానికి దిశానిర్దేశం మనమే చేసుకోవాలి. ఎవరైనా వచ్చి నన్ను బాగు చేస్తారు అన్న భావన యువతను బలహీనులను చేస్తుంది. నేనే నా భవిష్యత్తు శిల్పిని అన్న ఆలోచన యువతను శక్తివంతులను చేస్తుంది.

నిరుద్యోగం, తీవ్రమైన పోటీ, కుటుంబ ఒత్తిళ్లు ఇవన్నీ వాస్తవాలు. కానీ వాటిని సాకులుగా మార్చుకోవాలా? సాధనగా మలచుకోవాలా? అన్నది యువత నిర్ణయించుకోవాలి. కుటుంబ భవిష్యత్తు కూడా యువత విజయంపై ఆధారపడి ఉంటుంది. అందుకే యువత సమయాన్ని అత్యంత విలువైన సంపదగా భావించాలి. టైమ్ మేనేజ్‌మెంట్ గురించి చాలా మంది మాట్లాడతారు. కానీ దాని కంటే ముఖ్యమైనది సెల్ఫ్ మేనేజ్‌మెంట్. మనం నిర్ణయించిన గడువులో పని పూర్తికాకపోతే?,ఎక్కడో కాలం వృథా అవుతోందన్న మాట. కుళాయి పైపులో చిల్లులు పడితే



నీళ్ల నేలపాలవుతాయి. అది పైపు తప్పు కాదు,లోపాన్ని గుర్తించని మన నిర్లక్ష్యం. మన జీవితాల్లోనూ కాలం అలా జారిపోతూనే ఉంటుంది. నిపుణులు చెబుతున్న సత్యం ఒక్కటే.'ఈ ప్రపంచంలో నిరుపేదలంటూ ఎవరూ లేరుప్రతి ఒక్కరూ టైం బిలియనీర్లే'. రోజుకు ఇరవై నాలుగు గంటలు కూలీకి అయినా, కుబేరుడికి అయినా ఒకటే. తేడా ఏమిటంటే?ఎవరు ఆ కాలాన్ని ఎలావినియోగిస్తున్నారు అన్నదే. అరవై ఏళ్ల కోటీశ్వరుడితో పోలిస్తే, పాతికేళ్ల పేద యువకుడే నిజమైన 'కాలసంపన్నుడు'. చిత్తశుద్ధితో ప్రయత్నిస్తే, ఎంచుకున్నరంగంలో అగ్రస్థానానికి చేరుకోవడం సుసాధ్యమే. విజయం అంటే సంపద మాత్రమే కాదు. సంపద విజయానికి ఒక రూపం మాత్రమే. మంచి ఆరోగ్యం, శక్తి, ఉత్సాహం, ఇతరులతో సత్సంబంధాలు, స్వేచ్ఛ, మానసిక స్థిరత్వం, ప్రశాంతత ఇవన్నీ విజయానికి విభిన్న రూపాలు. కానీ యువత ఈ సత్యాన్ని ఆలస్యంగా గ్రహిస్తోంది. యువత ఎదుర్కొంటున్న మరో పెద్ద సమస్య దురలవాట్లు, వ్యసనాలు. వ్యసనాలు ఆరోగ్యాన్ని కుప్ప కూలుస్తాయి. ఆర్థికంగా నష్టపరుస్తాయి. ఆత్మీయులను దూరం చేస్తాయి.సమాజం ముందు దోషిగా నిలబెడతాయి. దురలవాట్లను వదిలించుకోవాలన్న ఆలోచన మంచిదే.కానీ అది అనుకున్నంత సులువు కాదు. దానికి ప్రణాళిక అవసరం. మన చుట్టూ ఉన్నపరిస్థితులను మార్చుకోకుండా ఏ చిన్న వ్యసనాన్నైనా దూరం చేయలేం.ప్రతి దురలవాటు పది మంచి అలవాట్లను మింగేస్తుంది. అందుకే చిన్న వ్యసనాన్ని కూడా తేలిగ్గా తీసుకోకూడదు. ఆరోగ్యం కావాలంటే మంచి అలవాట్లపై పెట్టుబడి పెట్టాలి. చేతినిండా డబ్బు కావాలంటే కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మెరుగైన జీవితం కావాలంటేఆలోచనలు, మాటలు, ప్రవర్తన మూడింటిపైనా నియంత్రణ అవసరం. జీవితం మెరుగ్గా ఉండాలంటే ఒంటరిగా ఉన్నప్పుడు ఆలోచనలను అదుపులో ఉంచాలి, స్నేహితులతో ఉన్నప్పుడు నాలుకను నియంత్రించాలి, సమూహంలో ఉన్నప్పుడు ప్రవర్తన సంస్కారంగా ఉండాలి. సమస్యల్లో ఉన్నప్పుడు భావోద్వేగాలను కట్టడి చేయాలి. పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడు అహంకారం దరిచేరనివ్వకూడదు.స్వామి వివేకానంద స్ఫూర్తితో 'యువతే దేశ నిర్మాత స్వామి వివేకానందుడు యువతను ఉద్దేశించి' చెప్పిన మాటలు నేటికీ మార్గదర్శకాలు. స్ఫూర్తి,పట్టుదల, సద్భావనతో యువత ముందుకు సాగితే ఈ దేశ భవిష్యత్తు భద్రమైన చేతుల్లో ఉన్నట్లే. ఏ దేశభవిష్యత్తైనా అక్కడి యువశక్తి నైపుణ్యాలు, విలువలపైనే ఆధారపడి ఉంటుంది. పాలకులు వస్తారు పోతారు. కానీ స్వేచ్ఛాస్ఫూర్తి, జాతీయ భావం, సమసమాజనిర్మాణం యువత చేతుల్లోనే ఉంది. ప్రపంచంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులను అనివార్యమని భావించకండి.మేమేం చేయలేం అన్న అపోహను విడిచిపెట్టండి. యువత ఏకమైతే ప్రపంచాన్ని తప్పకుండా మార్చగలదు. అందరికీ మెరుగైన భవిష్యత్తును అందించగలదు. ఇలా యువతరం జీవితాన్ని కొత్త సంకల్పంతో రీస్టార్ట్ చేసుకునే క్షణం.రేపు మనదవ్వాలంటే? భవిష్యత్తును చూసి భయపడటంకాదు, దాన్ని ఎదుర్కొనే ధైర్యం పెంచుకోవాలి. సంసిద్ధతే మన కవచం, మన ఆయుధం. కాలం అమూల్యం అనిచెప్పడమే కాదుదాన్ని గౌరవించాలి. కాలాన్ని వృథాచేయడం అంటేమనల్ని మనం మోసం చేసుకోవడమే. కాలం పిరికివారిని వెనక్కి నెట్టివేస్తుంది. ధైర్యవంతులను మాత్రం ముందుకు తోస్తుంది. యువతరం చిత్తశుద్ధితో చేసే ప్రయత్నాలు ఫలించాలని ఆశిద్దాం. •

# పుతిన్ నివాసంపై దాడితో ఉక్రెయిన్ తప్పు చేసిందా?

జి.సత్యనారాయణరాజు

ఉక్రెయిన్ దూకుడు మీద ఉంది. ఒకవైపు యుద్ధ విరమణకు ప్రయత్నాలు జరుగుతున్న వేళ ఉక్రెయిన్ దుందుడుకు స్వభావం చర్చనీయాంశంగా మారింది. పలు దేశాలు ఈఘటనను ఖండిస్తున్న నేపథ్యంలో దాడి నిజమేనని నిరూపించుకునే పనిలో పడింది రష్యా. ఇందులో భాగంగా దాడికి సంబంధించి లభ్యమైన కొన్ని ఆధారాలను అమెరికాకు అందజేసింది. దాడికి ఉపయోగించిన మానవ రహిత విమానం శకలాలను కనుగొన్నారు. ఉక్రెయిన్ తమపై దాడి చేసిందంటూ రష్యా చేస్తున్న ఆరోపణలను ఆ దేశం ఖండించింది. నాటో దేశాలు కూడా మాస్కోకు మద్దతివ్వకపోవడం చర్చకి దారితీస్తోంది. మరోవైపు కీవ్ దాడికి యత్నించినట్లు ఎలాంటి ఆధారాలు లేవని యూఎస్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ కూడా వెల్లడించినట్లు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. రష్యా ఉక్రెయిన్ యుద్ధం దాదాపు నాలుగున్నరేళ్లుగా ప్రపంచాన్ని ప్రభావితం చేస్తోంది. ఈ సంఘర్షణకు ముగింపు పలకడానికి అంతర్జాతీయ సమాజం ఎదురుచూస్తున్న తరుణంలో, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ జోక్యం చేసుకున్నారు. ఎన్నికల ప్రచారంలో 24 గంటల్లో యుద్ధాన్ని ఆపుతానని ప్రకటించిన ట్రంప్, తన రెండవసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి శాంతి చర్చల కోసం విస్తృతంగా కృషి చేస్తున్నారు. పుతిన్, జెలెన్స్కీలతో వరుస సమావేశాలు నిర్వహించి శాంతి ప్రణాళికను రూపొందించారు. ఇటీవల ఫ్లోరిడాలోని తన ఎస్టేట్‌లో జెలెన్స్కీతో సమావేశమైన తర్వాత, శాంతి ప్రణాళిక 95 శాతం పూర్తయిందని జెలెన్స్కీ ప్రకటించారు. పుతిన్ కూడా ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడగా, యుద్ధ పరిష్కారానికి ఇరుపక్షాలు ఎన్నడూ లేనంతగా దగ్గరయ్యాయని ట్రంప్ వెల్లడించారు. అయితే, ఈ సానుకూల పరిణామాల మధ్య ఒక సంచలనాత్మక ఘటన వెలుగులోకి వచ్చింది. డిసెంబర్ 28, 29 తేదీల్లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మాస్కో సమీపంలోని నోవ్‌గోరోడ్ ప్రాంతంలో గల తన వ్యక్తిగత నివాసం వాల్డాయిలోని ఉజిన్ కాంప్లెక్స్‌పై డ్రోన్ దాడి జరిగిందని రష్యా ఆరోపించింది. ఈ దాడిలో 91 లాంగ్ రేంజ్ డ్రోన్లను ఉక్రెయిన్ ఉపయోగించిందని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ పేర్కొన్నారు. రష్యన్ వైమానిక రక్షణ దళాలు ఈ డ్రోన్లను సమర్థవంతంగా తిప్పికొట్టాయని, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని రష్యా తెలిపింది. ఈ దాడిని ఉగ్రవాద చర్యగా



రష్యా అభివర్ణించి, దీనికి గట్టి ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించింది. రష్యా ఆరోపణలను ఉక్రెయిన్ తీవ్రంగా ఖండించింది. పుతిన్ నివాసంపై దాడులకు సంబంధించి రష్యా ఎలాంటి ఆధారాలనూ చూపలేదని, ఇవి కేవలం నిరాధార ఆరోపణలని కొట్టిపారేసింది. శాంతి చర్చలను దెబ్బతీసేందుకు రష్యా డ్రామాలు చేస్తోందని ఉక్రెయిన్ విమర్శించింది. ఈ ఘటనపై డోనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపడం తనకు రాజకీయంగా, వ్యక్తిగతంగా కీలకమైనదని పేర్కొంటూ, పుతిన్ స్వయంగా ఫోన్ చేసి దాడి జరిగిందని చెప్పినట్లు తెలిపారు. యుద్ధంలో దాడులు సహజమే అయినప్పటికీ, అధ్యక్షుడి నివాసాన్ని లక్ష్యంగా చేసుకోవడం సరైన పద్ధతి కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, దాడి జరగకపోవడానికి కూడా కారణం ఉండవచ్చని, ఇంటెలిజెన్స్ నివేదికల కోసం ఎదురుచూస్తున్నానని ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరిగింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఈ దాడిని 'నీచమైనది' గా ఖండిస్తూ, ప్రాంతీయ భద్రతకు ముప్పుగా మారే ఇలాంటి ఘటనలను నివారించాలని పిలుపునిచ్చింది.భారత ప్రధాని నరేంద్ర మోడీ సైతం పుతిన్ ఇంటిపై దాడి ఆందోళన కలిగించిందని పేర్కొన్నారు. రష్యా ఉక్రెయిన్‌ల మధ్య ప్రస్తుతం జరుగుతున్న దౌత్య ప్రయత్నాలు శత్రుత్వాలను అంతం చేయడానికి, శాంతిని సాధించడానికి మంచి మార్గాన్ని అందిస్తాయని, వాటిని దెబ్బతీసే చర్యలను నివారించాలని సూచించారు. పుతిన్ వ్యక్తిగత నివాసమైన వాల్డాయిలోని ఉజిన్ కాంప్లెక్స్ చుట్టూ అత్యంత పటిష్టమైన వైమానిక రక్షణ వ్యవస్థలు ఉన్నాయని ఉపగ్రహ చిత్రాల ద్వారా వెల్లడైంది. ఇందులో 12 పాంట్సీర్‌ఎస్1 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్స్ ఉన్నట్లు నిపుణులు పేర్కొన్నారు. ఇవి చిన్న డ్రోన్లు, క్షిపణులను కూల్చేసే సామర్థ్యం కలిగి ఉంటాయి. గాల్లోని చిన్న కదలికనైనా వెంటనే గుర్తించేలా ఈ వ్యవస్థ రూపొందించబడింది. ఇంతటి పటిష్టమైన భద్రత ఉన్నప్పటికీ డ్రోన్లు లక్ష్యాన్ని చేధించాయన్న రష్యా వాదనపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదివరకు మే నెలలో మాస్కో సమీపంలోని నోవోఒగరియోవోలోని పుతిన్ మరో నివాసంపై కూడా డ్రోన్ దాడి జరిగిందని గుర్తుచేశారు. ఈ డ్రోన్ దాడి ఘటన రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని కొత్త మలుపు తిప్పడం ఖాయంగా కనిపిస్తోంది. శాంతి చర్చలు మళ్లీ పక్కకు వెళ్లే అవకాశం ఉందని, యుద్ధం మరికొన్నేళ్లు కొనసాగే అవకాశాలు లేకపోలేదని విశ్లేషకులు భావిస్తున్నారు. రష్యా కీవ్‌తో పాటు ఇతర ఉక్రెయిన్ నగరాలపై ప్రతీకార దాడులకు దిగే అవకాశం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. •

# ఆహార చిత్రపటంలో మహోన్నత శక్తి భారత్



డా. చిట్యాల రవీందర్

భారతదేశం నేడు ప్రపంచ ఆహార చిత్రపటంలో ఒక మహోన్నత శక్తిగా విరాజిల్లుతోంది. ముఖ్యంగా వరి పండించడంలో మనం సాధించిన ప్రగతి అద్వితీయం. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక జనాభా కలిగిన దేశాల్లో ఒకటైన భారత్, తన కోట్లాది మంది ప్రజల ఆకలిని తీర్చడమేకాకుండా, ప్రపంచానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా అవతరించింది. తాజా గణాంకాల ప్రకారం భారత దేశం 157.5 మిలియన్ టన్నుల బియ్యం ఉత్పత్తిని సాధించి, పొరుగు దేశమైన చైనాను వెనక్కి నెట్టి అగ్రస్థానానికి చేరుకుంది. చైనా ఉత్పత్తి సుమారు 145.5 మిలియన్ టన్నుల వద్ద నిలవగా, భారత్ తన వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం ద్వారా ఈ అద్భుతాన్ని ఆవిష్కరించింది. ఇది కేవలం విత్తనాలు, ఎరువుల కలయిక మాత్రమే కాదు, కోట్ల మంది రైతుల శ్రమశక్తి, శాస్త్రవేత్తల మేధోసంపత్తి కలయిక అని అర్థమవుతుంది. భారతదేశంలో హరిత విప్లవం తర్వాత వ్యవసాయ రంగం అనేక మలుపులు తిరిగింది. ఒకప్పుడు విదేశాల నుండి గోధుమలు, బియ్యం దిగుమతి చేసుకున్న మనం, నేడు 150 మిలియన్ టన్నుల మార్కును దాటి అంతర్జాతీయ మార్కెట్‌ను శాసిస్తున్నాం. భారతీయ వాతావరణం, విభిన్నమైన నేలలు, నదుల అనుసంధానం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ఈ విజయానికి పునాది వేశాయి. ముఖ్యంగా గంగా, కృష్ణ, గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో వరి సాగు అత్యంత విస్తారంగా జరుగుతోంది. పంజాబ్, హర్యానా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలు దేశ ఆహార భాండాగారాలుగా నిలుస్తున్నాయి. ఆహార భద్రత అనేది ఒక దేశ సార్వభౌమాధికారానికి ప్రతీక. ప్రజలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని సరసమైన ధరలకు అందించడమే దీని ప్రధాన ఉద్దేశం. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రపంచంలోనే అతిపెద్ద సామాజిక భద్రతా పథకాల్లో ఒకటి. దీని ద్వారా సుమారు 80 కోట్ల మంది ప్రజలకు అతి తక్కువ ధరకే రేషన్ బియ్యం అందుతోంది. 155 మిలియన్ టన్నుల రికార్డు స్థాయి ఉత్పత్తి వల్ల దేశంలో బఫర్ స్టాక్ లేదా అత్యవసర నిల్వలు పుష్కలంగా ఉన్నాయి. ఇది యుద్ధాలు, కరువులు లేదా కరోనా వంటి మహమ్మారుల సమయంలో దేశాన్ని ఆకలి నుండి కాపాడింది. చైనాతో పోల్చినప్పుడు భారత్ కేవలం ఉత్పత్తిలోనే కాకుండా, వైవిధ్యంలో కూడా ముందంజలో ఉంది. మన దగ్గర దాదాపు వందల రకాల వరి వంగడాలు ఉన్నా



యి. సువాసన వెదజల్లే బాస్మతి నుండి పౌష్టిక విలువలున్న చిట్టిముత్యాలు, నల్ల బియ్యం (బ్లాక్ రైస్) వరకు అనేక రకాలు ఇక్కడ పండుతాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో భారతీయ బాస్మతి బియ్యానికి విపరీతమైన గిరాకీ ఉంది. మధ్య ప్రాచ్య దేశాలు, యూరప్,అమెరికా దేశాలకు భారత్ ప్రతి ఏటా వేలకోట్ల రూపాయల విలువైన బియ్యాన్ని ఎగుమతి చేస్తోంది. ఎగుమతుల విషయంలో భారత్ వాటా ప్రపంచ మార్కెట్‌లో సుమారు 40 శాతంగా ఉంది. అంటే ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి అయ్యే ప్రతి ఐదుకిలోల బియ్యంలో రెండు కిలోలు భారతదేశానికి చెందినవే. ఇది మన ఆర్థిక వ్యవస్థకు పెద్ద ఎత్తున విదేశీ మారక ద్రవ్యాన్ని తెచ్చిపెడుతోంది. సాంకేతికత వినియోగం కూడా ఈ వృద్ధిలో కీలక పాత్ర పోషించింది. డ్రోన్ల ద్వారా ఎరువుల జల్లడం, భూసార పరీక్షలు, నాణ్యమైన విత్తనాల సరఫరా, సూక్ష్మ సేద్యం (మైక్రో ఇరిగేషన్) వంటి పద్ధతులు దిగుబడిని పెంచాయి. గతంలో ఒక ఎకరాకు పండే దానికంటే ఇప్పుడు రెట్టింపు దిగుబడి వస్తోంది. అయితే ఈ ప్రస్థానంలో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. వరి పండించడానికి విపరీతమైన నీరు అవసరమవుతుంది. దీనివల్ల భూగర్భ జలాలు తగ్గిపోయే ప్రమాదం ఉంది. అందుకే ఇప్పుడు 'డైరెక్ట్ సీడెడ్ రైస్' లేదా తక్కువ నీటితో పండే రకాలను శాస్త్రవేత్తలు ప్రోత్సహిస్తున్నారు. అలాగే వాతావరణ మార్పుల వల్ల వచ్చే అకాల వర్షాలు, తుఫానులు పంటను దెబ్బ తీస్తున్నాయి. వీటిని తట్టుకోవడానికి ఉప్పునీటిలో కూడా పండే రకాలను,గాలివానలకు పడిపోని గట్టి రకాలను రైతులకు పరిచయం చేస్తున్నారు. చైనా తన సాగు భూమిని పారిశ్రామిక అవసరాలకు మళ్లిస్తుండటం, అక్కడి జనాభా వృద్ధాప్యం వైపు మళ్లడం వల్ల వారి ఉత్పత్తి తగ్గుముఖం పట్టి ఉండవచ్చు. కానీ భారత్ తన యువశక్తిని,వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను బలోపేతం చేస్తూ ముందుకు వెళుతోంది. ఆహార శుద్ధి పరిశ్రమలు పెరగడం వల్ల రైతులు పండించిన ధాన్యానికి మంచి ధర లభిస్తోంది. బియ్యం నుండి తీసే నూనె (రైస్ బ్రాన్ ఆయిల్) వంటి ఉప ఉత్పత్తులకు కూడా మంచి మార్కెట్ ఏర్పడింది. ముగింపులో చెప్పాలంటే, 155 మిలియన్ టన్నుల బియ్యం ఉత్పత్తి అనేది కేవలం ఒక గణాంకం కాదు, అది భారత్ సాధించిన ఆత్మనిర్భరతకు సంకేతం. చైనా వంటి అగ్రరాజ్యాన్నిఉత్పత్తిలో మించిపోవడం ద్వారా భారత్ తన సత్తాను చాటింది. రాబోయే కాలంలో మరింత ఆధునిక పద్ధతులను అవలంబిస్తూ, ప్రకృతిని కాపాడుకుంటూ వ్యవసాయం చేస్తే భారత్ ప్రపంచానికి తిరుగులేని ఆహార సరఫరాదారుగా నిలుస్తుంది. ఆకలి లేని భారతదేశాన్ని నిర్మించడంలో రైతన్నల పాత్ర చిరస్మరణీయం. ఈ ఆహార భద్రత భవిష్యత్తులో దేశాన్ని ఆర్థికంగా మరింత ఉన్నత స్థానానికి చేరుస్తుంది. కేవలం బియ్యమే కాకుండా పప్పు ధాన్యాలు, నూనె గింజల ఉత్పత్తిలో కూడా మనం ఇదే తరహా వృద్ధిని సాధించాల్సిన అవసరం ఉంది. అప్పుడే సంపూర్ణ ఆహార భద్రత సాధ్యమవుతుంది. •

# విజయవాడ వార్త



## ప్రజారాజధాని అమరావతి దేదీప్యమానంగా వెలిగిపోతోంది : షేక్ బాలాజీ

**గుంటూరు,జనవరి11,ప్రభాతవార్త :** టీం వన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రాజెక్టు



డైరెక్టర్ షేక్ బాలాజీ ఆదివారం జనవరి 11న 2026న విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్లో క్రెడాయ్ ఏర్పాటు చేసిన 11వ ప్రాపర్టీ షోను సందర్శించినారు. ఏపి సిఆర్డిఏ వారికి తమ సంస్థ సిద్ధం చేసిన అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్(ఏజిసి) 3డిమినియేచర్ మోడల్‌ను సందర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజారాజధాని అమరావతి దేదీప్యమానంగా వెలిగిపోతోందన్నారు. మంత్రివర్యులు నారా లోకేశ్, డా.పొంగూరు నారాయణ సమగ్ర పర్యవేక్షణలో మన రాజధాని అమరావతి నిర్మాణం వేగంగా జరుగుతోందన్నారు. రాజధానిలో వేలాది కోట్ల రూపాయల పనులు ప్రస్తుతం ఏపిసిఆర్డిఏ ఆధ్వర్యంలో వేగంగా జరుగుతున్నాయన్నారు. విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్ వేదికగా దిలిదితి కమిషనర్ కన్నబాబు ఆదేశాలమేరకు, విజయవాడ క్రెడాయ్ చాప్టర్ వారి సౌజన్యంతో మూడు రోజులపాటు "క్రెడాయ్ 11వ ప్రాపర్టీ షో"లో అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్(ఏజిసి) 3డి మినియేచర్ మోడల్ ప్రదర్శనకు ఉంచడం జరిగిందన్నారు. ఈ మోడల్ సందర్శించిన ప్రజలు...అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్(ఏజిసి)లో ఏపిసిఆర్డిఏ చేపట్టిన నిర్మాణ పనులను గురించి పూర్తి వివరాలను తెలుసుకొని గలుగుతున్నారు. 3డి మిని యేచర్ మోడల్ ప్రదర్శనను విజయవంతంగా నిర్వహించేలా సహకరించిన ఏపిసిఆర్డిఏ కమిషనర్ కె.కన్నబాబు,సిఆర్డిఏ సిబ్బందికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని బాలాజీ స్పష్టం చేశారు. టీం వన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్మాణ రంగంలో పలు కీలక ప్రాజెక్టులను చేపట్టిందన్నారు.

## ఘనంగా లాల్ బహదూర్‌శాస్త్రీ వర్ధంతి

**గంపలగూడెం జనవరి 11 ప్రభాతవార్త:** గంపలగూడెం మండలం పెనుగొలనులో ఆదివారం దివంగత భారత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రీ వర్ధంతి కార్యక్రమాన్ని షిర్డిసాయిబాబా సేవా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. లాల్ బహదూర్ చిత్రపటానికి సేవా కమిటీ అధ్యక్షుడు ఊటుకూరు. నారాయణరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేంద్రమంత్రిగా, ప్రధానిగా దేశానికి నిస్వార్థంగా సేవలందించిన లాల్ బహదూర్ మచ్చలేని రాజకీయ నేతగా చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. రిటైర్డు ఉపాధ్యాయిని వేమవరపు శ్రీదేవి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# బహుముఖ అభివృద్ధికి కేంద్రంగా మన ప్రజారాజధాని అమరావతి

## ఏపీ సిఆర్డీఏ కమిషనరు కన్నబాబు



**విజయవాడ,జనవరి 11, ప్రభాతవార్త :** విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్‌లో మూడు రోజులపాటు నిర్వహించిన "క్రెడాయ్ 11వ ప్రాపర్టీ షో"ను చివరి రోజైన ఆదివారం ఏపీ సిఆర్డీఏ కమిషనర్ కె.కన్నబాబు ఐ.ఏ.ఎస్. సందర్శించారు. ప్రాపర్టీ షోలో పలు స్టాళ్లను సందర్శించిన అనంతరం ఏపీ సిఆర్డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్(ఏజిసి) మినియేచర్ మోడల్‌ను కమిషనర్ సందర్శించి మీడియాతో మాట్లాడారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ,రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రివర్యులు డా.పొంగూరు నారాయణ సూచనల మేరకు రాజధాని అమరావతిలో వేగంగా నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. బహుముఖ అభివృద్ధికి కేంద్రంగా మన ప్రజారాజధాని అమరావతిని నిర్మిస్తున్నామని, అమరావతిని వివిధ రంగాలలో పెట్టుబడులకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు.పిపిపి మోడల్, జాయింట్ డెవలప్మెంట్ మోడల్ అనుసరిస్తూ అమరావతిలో పలు ప్రాజెక్టులను నిర్మించేలా విస్తృత ప్రణాళికలు రూపొందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. క్రెడాయ్ ప్రాపర్టీ షో ద్వారా రియల్ ఎస్టేట్ డెవలపర్లు, ప్రమోటర్స్, భవన నిర్మాణంలోని తదితర రంగాలవారు కలసి పనిచేసే అవకాశం లభించిందన్నారు. ప్రస్తుతం రాజధాని అమరావతిలో కోట్లాది రూపాయల మేర నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం.. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే రియల్ ఎస్టేట్, భవన నిర్మాణ రంగానికి విస్తృతంగా ప్రోత్సాహం అందిస్తోందన్నారు. రియల్ ఎస్టేట్ రంగం చూపించే ప్రభావంతో ఆర్థికవృద్ధి, అనుబంధ రంగాల వృద్ధి సాధ్యమవుతుందన్నారు. లక్షలాది మందికి ఉపాధి కల్పించే రంగం ఈ రంగమేనన్నారు. ఈ రంగానికి ఏపీ సిఆర్డీఏ నుంచి ఊతం అందించేలా కృషి చేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో, రాజధాని అమరావతిలో భవన నిర్మాణరంగానికి విస్తృత ప్రోత్సాహం అందించేలా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు. 'క్రెడాయ్ ప్రాపర్టీ షో'లో ప్రదర్శించిన 3డి మినియేచర్ మోడల్ ద్వారా "అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్" నమూనాలో ఐకానిక్ అసెంబ్లీ, హైకోర్టు, జిఏడి టవర్, వాచ్ఓడి టవర్లు, తదితర ప్రభుత్వ కార్యాలయాలను, ప్రభుత్వ అధికారులు, మంత్రులు, న్యాయమూర్తులు,ఐఏఎస్ అధికారులు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, నాన్ గెజిటెడ్ అధికారుల(ఎన్‌జిఒ) నివాస సముదాయాలను ప్రదర్శనకు ఉంచామన్నారు. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో నిర్మిస్తున్న భవనాల గురించి ఈ మోడల్ ద్వారా ప్రజలకు మరింత అవగాహన, సమాచారం కల్పిస్తున్నామన్నారు.

## రూ.72లక్షలతో 2హెల్త్ సెంటర్లు : ఎమ్మెల్యే వసంత

**మైలవరం, జనవరి 11, ప్రభాతవార్త:** మైలవరం నియోజకవర్గంలో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పల్లెపండుగ 2 కార్యక్రమం కింద రు.6కోట్లు మంజూరు చేసినట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ వెల్లడించారు. ఇందులో ఇబ్రహీంపట్నం మండలనికి రు.70లక్షలు, జి కొండూరు మండలానికి రు.70 లక్షలు, మైలవరం మండలానికి రు.1.50 కోట్లు, విజయవాడ రూరల్ మండలానికి రు.1.85 కోట్లు కేటాయించామన్నారు. మైలవరంలో రు.1కోటి ఎన్ఆర్ఇజిఎస్ నిధుల్తో సిసి రహదారుల నిర్మాణం, రు.72లక్షల 15వ ఆర్థిక సంఘ నిదుల్తో రెండు ఆరోగ్య భవనాల నిర్మాణానికి ఆయన ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పల్లెను అభివృద్ధి చేయడమే లక్ష్యం అని, అభివృద్ధితో పాటు పేదల సంక్షేమం కోసం పెద్ద పీ వేస్తున్నామన్నారు. మైలవరం దేవుని చెరువులో నూరుశాతం సిమెంట్‌రోడ్లు పూర్తి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లు అని అన్నారు. స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ మైలవరం కార్యక్రమంలో భాగంగా పల్లె వాతావరణం, సంక్రాంతి పండుగ శోభ ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహన్‌రావు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# దారి లేని ప్రభుత్వ లే అవుట్

**-దారి లేక నిర్వాసితుల ఇక్కట్లు**
**-శాఖల మధ్య సమన్వయ లోపం**
**- ఆరు వేల మందికి శాపం**
**-రేపు గృహ నిర్మాణశాఖ మేనేజింగ్ డైరెక్టర్ రాక**

**విజయవాడ, జనవరి 11,ప్రభాతవార్త:** విజయవాడ నగరంలోని ఇళ్ళు లేని పేదల కోసం గత వైఎస్సార్ ప్రభుత్వం విజయవాడ సమీపంలో ఏర్పాటు చేసిన వెదురుపావులూరు, ముస్తాబాద లేఅవుట్ దారీ తెన్నూ లేకుండా పోయింది. ఆరు వేల మందికి ఇళ్ళ నిర్మాణం చేపట్టిన అధికారులు ఈ కాలనీలోకి రోడ్డు వేయడం మాత్రం మరచిపోయారు. దీంతో అక్కడ ఇళ్ళు నిర్మించుకున్న వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విజయవాడ నగర ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన లే అవుట్లలో వణుకూరు, నున్న లేఅవుట్ తర్వాత ఎక్కువ మంది లబ్దిదారులు ఇళ్ళు నిర్మాణం చేసుకున్న లే అవుట్ ఇదే. విజయవాడ నగరానికి దగ్గరగా ఉండటంతో చాలా మంది లబ్దిదారులు ఇక్కడ ఇళ్ళ నిర్మాణం మొదలుపెట్టారు. కానీ, వాహనాలు లోపలికి వెళ్ళే దారి లేక



ఎక్కడికక్కడ పనులు నిలిపివేశారు. విజయవాడ నగరానికి చెందిన ఆరువేల మందికి గత ప్రభుత్వ హయాంలో ముస్తాబాద రైల్వే స్టేషన్ కు సమీపంలో 120 ఎకరాలలో లేఅవుట్ ను ఏర్పాటు చేసి ప్లాట్లు కేటాయించారు. అందులో నాలుగు వేల మందికి ఇళ్ళ నిర్మాణానికి కేంద్ర గృహ నిర్మాణశాఖ అనుమతులు మంజూరు చేసి నిధులు కూడా విడుదల చేసింది. ఇంత చేసిన వారు లేఅవుట్ కు దారి వేయడం మరిచారు. ఇక్కడే ఉన్న ప్రైవేటు స్థలంలోని రోడ్డుని ఉపయోగించుకుని లేఅవుట్ లోపలి రోడ్లను నిర్మించేశారు. కానీ, అది ప్రైవేటు స్థలం కావడంతో ఆ స్థల యజమాని తన స్థలం వద్ద అడ్డుగా గోడ కట్టేయడంతో ఇప్పుడు ఆ లేఅవుట్ లోనికి వెళ్ళేందుకు దారి లేకుండా పోయింది. లబ్దిదారులు ఈ సమస్యను పలు సార్లు విజయవాడ మున్సిపల్ కమిషనరుకు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లా కలెక్టర్ లకు తెలిపినా ఎటువంటి ఫలితం లేకుండా పోయింది. జిల్లా కలెక్టర్లు కూడా తమ సమస్యను పట్టించుకోకపోతే తమ పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. ఇళ్ళు నిర్మించుకుని నివాసం ఉంటున్న వారు స్వంత ఇంటిలో ఉన్నామన్న సంతోషం ఇట్టే ఆవిరి అయిపోయిందని అధికారుల అలసత్వమే యిందుకు కారణమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిధులకు తోడుగా తాము కూడా కొంత బయటి నుంచి అప్పులు తెచ్చుకుని ఇళ్ళు నిర్మించుకున్నామని, ఇప్పుడు అక్కడికి వెళ్ళే దారి లేక మళ్ళీ విజయవాడ నగరంలోకి వచ్చి అద్దెకు ఉంటున్నామని వాపోతున్నారు. మరో వైపు తెచ్చుకున్న అప్పులకు వడ్డీలు కట్టలేక నానా బాధలు పడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం శీతాకాలం కావడంతో పక్కనే చిన్నదారి చేసుకుని లోపలికి వెళ్తున్నారు. వర్షం వస్తే లేఅవుట్ లోని తమ ఇళ వద్దకు వెళ్ళే అవకాశమే లేకుండా పోయిందని నిర్వాసితులు వాపోతున్నారు. ముస్తాబాదలోని లేఅవుట్ ను ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఉండగా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఇళ్ళు లేని పేదలకు కోసం ఏర్పాటు చేశారు. తర్వాత కాల క్రమంలో కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాలుగా విభజన జరగడంతో లబ్దిదారులు ఎన్టీఆర్ జిల్లావాసులుగానూ, స్థలం ఉన్న ప్రాంతం కృష్ణాజిల్లా గానూ విడిపోయింది. దీంతో ఇక్కడి వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కాలనీలో సౌకర్యాల గురించి పట్టించుకునే వారే లేకుండా పోయారు. ఇక్కడ రోడ్ల నిర్మాణాన్ని తొలుత కృష్ణాజిల్లా ఉపాధి హామీ పథకం కింద చేపట్టగా అందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి వ్యతిరేకత రావడంతో హౌసింగ్ గ్రాంట్ల నుంచి విజయవాడ కార్పొరేషన్ భరించింది. లబ్దిదారులు విజయవాడ కార్పొరేషన్ కు చెందిన వారు కావడంతో ఇక్కడ సౌకర్యాల కల్పన కూడా గతంలో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ భరించింది. లేఅవుట్ లోపల రోడ్ల నిర్మాణం చేపట్టిన విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు లేఅవుట్ లోపలికి వెళ్ళే దారిని మాత్రం నిర్మించలేదు. ప్రైవేటు స్థలంలో ఉన్న రోడ్డునే వినియోగించుకుని ఆ తర్వాత వదిలేశారు. రెండు జిల్లాల కలెక్టర్లు, మున్సిపల్ కమిషనరు సైతం సదరు కాలనీలోకి 200 మీటర్ల దూరం రోడ్డు నిర్మించ లేక చేతులెత్తేశారు. ఇప్పుడు ఈ సమస్యపై రెండు జిల్లాల అధికారులు మాకు సంబంధం లేదంటే మాకు సంబంధం లేదని చేతులు దులుపుకొంటున్నారు. ఈ కాలనీ కృష్ణాజిల్లాలో ఉన్నప్పటికీ లబ్దిదారులు ఎన్టీఆర్ జిల్లా వాసులు కాబట్టి మాకు సంబంధం లేదని కృష్ణాజిల్లా అధికారులు అంటున్నారు. ఆ కాలనీ కృష్ణాజిల్లాలో ఉంది కాబట్టి మేము ఏమీ చేయలేం అని ఎన్టీఆర్ జిల్లా అధికారులు పేర్కొంటున్నారు. విజయవాడ మున్సిపాలిటీ లబ్దిదారులు కాబట్టి మీరైనా పట్టించుకోవాలని కార్పొరేషన్ అధికారులను అడిగితే మాకు నిధులు లేవు కాబట్టి మేం ఏం చేయలేం అంటున్నారు. ఇలా అధికారులు ఒకరిపై ఒకరు నెపం వేసుకుంటే మా పరిస్థితి ఏమిటని లబ్దిదారులు ప్రశ్నిస్తున్నారు. ఇళ్ళ నిర్మాణం పూర్తయినా కూడా ఆ ఇళ్ళలో ఉండటానికి మాకు కనీసం దారి కూడా లేకపోతే ఎలా అని లబ్దిదారులు వాపోతున్నారు. మేం ఏమైనా పాకిస్తాన్ లో ఉన్నామా ఏ అధికారి మాకు సంబంధం లేదని పట్టించుకోకపోతే మా పరిస్థితి



ఏమిటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి సభ నిర్వహిస్తున్నారని కేసరపల్లి వద్ద కోట్ల రూపాయలు ఖర్చు చేసి హడావుడిగా వేదిక నిర్మాణం చేపట్టిన అధికారులు పేదలపై మాత్రం ఎందుకు చిన్నచూపు చూస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. గతంలో రెండు, మూడు సార్లు కృష్ణాజిల్లా కలెక్టర్ కు విన్నవిస్తే ఎమ్మార్వో వచ్చి చూసి సమస్య పరిష్కారమై పోయిందని ఇక మాకు సంబంధం లేదని అర్జీ ఫైలు మూసేశారు. తర్వాత స్థానిక ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావును కలిసి విన్నవించుకోగా ఆయన మాట దాటవేశారు గానీ పట్టించుకోలేదని లబ్దిదారులు వాపోయారు. విజయవాడ మున్సిపల్ కమిషనరును, ఎన్టీఆర్ జిల్లా కలెక్టరును కలిసినా అది కృష్ణాజిల్లా కాబట్టి మాకు సంబంధం లేదు అన్నట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముస్తాబాద పంచాయతీ నిధులతో రైల్వేస్టేషన్ వరకు సిమెంటురోడ్డు నిర్మించిన పంచాయతీ అధికారులు ఈ కాలనీకి అడ్డుగా ఉన్న ఇళ్ళను తొలగించి కాలనీలోనికి రోడ్డు నిర్మాణం చేయాలని కాలనీవాసులు కోరుతుంటే అది విజయవాడ లబ్దిదారుల ఇళ్ళు కాబట్టి మేం ఏం చేయలేం, ఆ రోడ్లు మా పంచాయతీకి అప్పగిస్తే అప్పుడు చూస్తాం అని పంచాయతీ అధికారులు చెబుతున్నారని లబ్దిదారులు తెలిపారు. ఇక ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రే మాకు దిక్కు అంటూ వారు ఉన్నతస్థాయిలో ఫిర్యాదులు చేయడానికి ఉద్యుక్తులవుతున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారంనాడు గృహ నిర్మాణశాఖ మేనేజింగ్ డైరెక్టర్ ఈ లేఅవుట్ ను సందర్శించడానికి వస్తున్నారని తెలియడంతో ఆయనను కలిసి తమ సమస్యలు విన్నవిద్దామని లబ్దిదారుల సమాయుత్తమవుతున్నారు.

## కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం కిట్లు పంపిణీ

**ఎ కొండూరు, జనవరి 11, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూఉ ఎ కొండూరు గంపలగూడెం మండలాల్లో కిడ్నీ మహమ్మారి వ్యాధిని శాశ్వితంగా నివారించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారని విజయవాడ ఎంపి కేశినేని చిన్ని అన్నారు. ఎ కొండూరు మండలంలోని స్థానిక జడ్పీ హైస్కూల్లో కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిడ్నీ బాధితులకు ఎంపి చిన్ని పౌష్టికాహారం కిట్లను పంపిణీ చేశారు. కిడ్నీ రోగులకు నెల రోజులకు సరిపడ మరమాలు ఉండలు, నువ్వులుండలు, అటుకులు, జొన్నపిండితో కూడిన పౌష్టికాహారం కిట్లను అందచేశారు. జనవరి నెలాఖరుకు ఈ ప్రాంతానికి జలజీవన్ మిషన్ పథకం ద్వారా కృష్ణాజలాలు పూర్తి స్థాయిలో సరఫరా జరుగుతుందని ఎంపి చిన్ని అన్నారు. వ్యాధిగ్రస్తులను గుర్తించి నెఫ్రాలజిస్ట్ ద్వారా మెరుగైన వైద్య సేవలందించడంతో పాటు పౌష్టికాహారం కిట్లు బాధితో రోగులకు చికిత్సకు తోడ్పాటు సరైన పోషణ అత్యంత కీలకంగా భావించి కేశినేని ఫౌండేషన్ ద్వారా వీరికి అందించడం ద్వారా తనకు ఆత్మ సంతృప్తి కలుగుతుందని ఎంపి చిన్ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, తిరువూరు ఆర్డీవో కె.మాధురి, విజయవాడ ఫ్లోర్ డిపార్ట్‌మెంట్ టిటిడి అధికార ప్రతినిధి అలవాల రమేష్‌రెడ్డి తిరువూరు నియోజకవర్గం జనసేన సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు తదితరులు అధికారులు పాల్గొన్నారు.





## బూటకపు హామీలతో ఎన్నికల్లో ప్రజలను ఎన్‌డిఏ కూటమి వంచించింది

**మీ వెంటే మేము జగనన్న కార్యక్రమంలో దేవినేని అవినాష్ విమర్శ**

**ఎ కొండూరు, జనవరి 11, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం రేపూడి గ్రామంలో సర్పంచ్ వజ్రాల సత్యవేణి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో మీ వెంటే మేము జగనన్న కార్యక్రమాన్ని



ఆదివారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ తిరువూరు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలకు బూటకపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చి 19నెలలు కావస్తున్నా ఏ ఒక్క అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టకుండా ప్రజలకు తీరని మోసం చేశారని అవినాష్ స్వామిదాస్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. తిరువూరు లో ఎంపి ఎమ్మెల్యే వర్గాలు వాటల కోసం కొట్టుకుంటున్నారని పోలీసులు కూటమి కార్యకర్తలు పనిచేస్తూ ప్రజాస్వామ్యాన్ని చట్టాలను అవహేళన చేస్తున్నారని అవినాష్, స్వామిదాస్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వజ్రాల బ్రహ్మారెడ్డిని అరెస్ట్ చేసి పోలీసులు స్టేషన్‌లో నిర్బందించడం చట్టాన్ని అపహాస్యం పాలు చేస్తున్నారని వీరు బ్రహ్మారెడ్డి అక్రమ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా గ్రామంలో వైసిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు భారీ ప్రదర్శన నిర్వహించారు.

## జూద క్రీడలకు యువత దూరంగా ఉండి గ్రామాల్లో శాంతికి సహకరించాలి : ఎస్సై మహాలక్ష్ముడు


**ఎ కొండూరు, జనవరి 11, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖర్‌బాబు , డిసిపి లక్ష్మీ నారాయణ, ఎసిపి వై.ప్రసాదరావు ఆదేశాల మేరకు సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని ఎ కొండూరులో తిరువూరు సిఐ కె.గిరిబాబు, ఎస్సై గంధం మహాలక్ష్ముడు ఆదివారం క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ గిరిబాబు, ఎస్సై గంధం మహాలక్ష్ముడు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల ముసుగులో యువత జూద క్రీడల వైపు మరలకుండా సాంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యతనిచ్చి గ్రామాల్లో కోడి పందాలు పేకాట కోసాట ఇంకా ఇతర జూద క్రీడలకు దూరంగా ఉండి గ్రామాల్లో ప్రజా శాంతికి భంగం కలుగకుండా పోలీసులకు సహకరించి పండుగ 3రోజులు కుటుంబ సభ్యులతో సంతోషంగా ఆహ్లాద



కరంగా ఆనందంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా సిఐ గిరిబాబు ఎస్సై మహాలక్ష్ముడు కోరారు. ఎ కొండూరు పోలీస్ ఫర్ సొసైటీ చాపియన్స్ ట్రోఫీ 2026 పేరుతో క్రికెట్ టోర్నమెంట్ ఈ నెల 11 నుండి 15వరకు కంభంపాడు జడ్పీ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రికెట్ టోర్నీలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించాలని తద్వారా క్రీడా స్ఫూర్తి ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని సిఐ గిరిబాబు ఎస్సై మహాలక్ష్ముడు ఈ క్రీడాపోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ ద్వితీయ తృతీయ ఆకర్షణీయ బహుమతులు అందజేస్తామని సిఐ ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా విజయవాడ తిరువూరు మైలవరం ఎ కొండూరు జాతీయ రహదారి-30పై మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెల్మెట్ ధరించే వాహనాలు నడపాలని వాహన చోదకులకు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సిఐ గిరిబాబు ఎస్సై మహాలక్ష్ముడు కోరారు. సిఐ గిరిబాబు క్రికెట్ ఆడి క్రీడాకారులలో స్ఫూర్తిని నింపి ఉత్సాహపర్చారు.

## అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఆవిష్కరించిన కృష్ణ మాదిగ

**గంపలగూడెం, జనవరి 11, ప్రభాతవార్త:** గంపలగూడెం మండలం పెద్ద కొమెర దళితవాడలో శనివారం రాత్రి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భారత తొలి ఉప రాష్ట్రపతి బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవులు చేపడితే కొందరికే మంచి



జరుగుతుందని, కానీ ఉద్యమం అనే యుద్ధంలో గెలిస్తే తమ జాతి యావత్తూ బాగుపడుతుందన్నారు. తనకు ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, లాంటి అనేక పదవులు ఆఫర్స్ వచ్చినప్పటికీ వాటిని తృణపాయంగా వదిలేసినట్లు చెప్పారు. ఉద్యమానికి ముందు దళితులకు ఎటువంటి అవకాశాలు దక్కలేదని, ఉద్యమ ఫలితంగా వచ్చిన ఫలితాలను దక్కించుకోవాలంటే అందరూ చదువుకోవాలని పిలుపునిచ్చారు. ఇక్కడ ఏర్పాటు చేసిన ఇరువురి విగ్రహాల మధ్య మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలని, వీరిద్దరి మహా నాయకులకు ముందే జ్యోతిరావు పూలే దళితులకు చదువు చెప్పే ప్రయత్నంలో అనేక అవమానాలు ఎదుర్కొన్నట్లు వివరించారు. అటువంటి మహానాయకుడి విగ్రహాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేముల కస్తూరి, జడ్పిటిసి సభ్యులు కోట శామ్యూల్, చావల దేవదత్తు, వాసం. మునయ్య, కొంగల మోజెస్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## గోదాదేవికి సారె సమర్పణ

**గంపలగూడెం, జనవరి 11, ప్రభాతవార్త:** గంపలగూడెం మండలం ఊటుకూరు కోదండ రామాలయంలో ధనుర్మాసోత్సవాల సందర్భంగా ఆదివారం గోదాదేవికి సారె సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. తెల్లవారుఝామున తిరుప్పావై, విశేషపూజల అనంతరం 108 గంగాళాలతో పాయసం నివేదించి కూడారై ఉత్సవం జరిపారు. గోదాదేవి విశేషపూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**గుంటూరు కార్పొరేషన్, జనవరి 11,ప్రభాతవార్త :** గుంటూరు తూర్పు నియోజకవర్గం లో వల్లూరి వారి తోటలో ఉన్న కార్మిక శాఖ స్థలంలో నిర్వహించనున్న సంక్రాంతి సంబరాల కోసం చేపడుతున్న ఏర్పాటు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, స్థానిక శాసనసభ్యులు నసీర్ అహ్మద్ తో కలిసి అక్కడ దొరుకుతున్న పనులను ఆదివారం పరిశీలించారు. 11వ తేదీ నుంచి పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న ఎన్టీఆర్ స్టేడియంలో సంక్రాంతి సంబరాలు ప్రారంభమవుతాయని, అదేవిధంగా 13 నుంచి 15 వరకు తూర్పు నియోజకవర్గానికి సంబంధించి కార్మిక శాఖ స్థలంలో సంబరాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ పండుగ వాతావరణం లో ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

**గంపలగూడెం జనవరి 11, ప్రభాతవార్త:** గంపలగూడెం మండలం పెనుగొలను కోట మార్కండేయ జడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమా వేశం ఆదివారం స్కూల్ ఆవరణలో జరిగింది. 1961 నుంచి 2025 వరకు (65 ఏళ్లు) బడిలో చదివిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని గత జ్ఞాపకాలను నెమ్మరు వేసుకున్నారు. చిన్ననాటి చిలిపిశాష్టలను తలుచుకొని సంతోషించారు. పాఠశాలలో చదివిన 65 బ్యాచ్ ల విద్యార్థులను ఒకే వేదిక పైకి తీసుకొచ్చేందుకు చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమం నిర్వహించిన పూర్వ విద్యార్థులను అభినందించారు. గురువుల ఆశీర్వాదాలను అందుకున్న పూర్వ విద్యార్థులు వారిని ఘనంగా సత్కరించారు.



## ఘనంగా వడ్డే ఓటన్న జయంతి

**తిరువూరుటౌన్, జనవరి 11, ప్రభాతవార్త:** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు టౌన్లో పట్టణమండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మల్లెల



శ్రీనివాసరావు దుబ్బాక వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వడ్డే ఓటన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వడ్డేఓటన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు టిడిపి నేతలు, కూటమి నేతలు అర్పించారు. ఈ సందర్భంగా వడ్డే ఓటన్న జయంతి అధికారికంగా జరపాలని జారీ చయడంతో వడ్డెర పెద్దలు హర్షం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా వడ్డెర పెద్దలను శాలువా పూల బొకేలతో కూటమి నేతలు సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి నేతలు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త

## అమరావతి విధ్వంసం, పోలవరం విచ్ఛిన్నం కోరే ఏకైక తెలుగు వ్యక్తి జగనే : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జనవరి 11, ప్రభాతవార్తలి అమరావతి విచ్ఛిన్నం, పోలవరం విధ్వంసం, ఆంధ్రుల నాశనాన్ని కోరే ఏకైక తెలుగువ్యక్తి జగన్ మాత్రమే. పరిపాలన... సంక్షేమం.. ప్రజాభిప్రాయాలపై స్పష్టత లేని ఏకైక నాయకుడూ ఆయనే. మంచిని సహించలేని తనం.. అభివృద్ధిని స్వాగతించలేని



జగన్ నైజం చూస్తుంటే..ఆయన శరీరంలో రక్తమాంసాల స్థానంలో కుట్ర, కుతంత్రం, అసూయ, అహంకారం నిండి ఉన్నాయేమో అనే సందేహం కలుగుతోందని పత్తిపాటి పేర్కొన్నారు. రీకాల్ అవకాశం లేకే ప్రజలు ఐదేళ్లు జగన్ ను భరించారు.రాజధాని అమరావతిపై జగన్.. వైసీపీ వైఖరి ఆదినుంచీ వివాదాస్పదంగానే ఉంది. 2014, 2019 ఎన్నికల వేళ అమరావతికి జై కొట్టారు.. మా నాయకుడు ఇల్లు కట్టుకుంటున్నాడు.. అమరావతిని పూర్తిచేస్తాడని ఊదరగొట్టారు.....అధికారంలోకి రాగానే మూడు ముక్కలాట ఆడారు,. ప్రజలు ముంచేస్తారనే భయంతో చివరకు.విశాఖ జపం మొదలెట్టారు. నిండా మునిగినా ఇప్పటికీ అవగాహనా లేమితో అవస్థలు పడుతున్నారు. ప్రజా రాజధాని అమరావతిపై జగన్..ప్రధాన వైసీపీ నేతల వ్యాఖ్యలు గజిబిజి మేళం.. గందరగోళం అన్నతీరుగా ఉన్నాయి. ఇంత అస్పష్టత.. అవగాహనా రాహిత్యం.. అజ్ఞానం. ఉన్న రాజకీయ నాయకుడు ప్రపంచంలోనే లేరు. తనకు తాను తెలుసుకోడు... ఎవరైనా మంచి చెబితే వినడు.. ప్రజలు మెచ్చేది కాదంటాడు... చంద్రబాబు చేసేది తప్పంటాడు.. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటాడు.. అతడే జగన్. ఇంతటి విభిన్న మనస్తత్వం..విపరీత స్వభావం.. వికృత పోకడలున్న నాయకుడిని భరిస్తున్న వైసీపీనేతల్ని చూస్తే జాలేస్తోంది. రీకాల్ అవకాం లేకనే రాష్ట్రప్రజలు ఐదేళ్లు జగన్ ను భరించారు.. ఉండుంటే ఐదురోజులకే దండంపెట్టి సాగనంపేవారు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు

## సంక్రాంతి సంబరాలలో భాగంగా రెండవ రోజు ముగ్గుల పోటీలు



చిలకలూరిపేట, జనవరి 11, ప్రభాతవార్త: చిలకలూరిపేట : టిట్కో గృహ సముదాయాలలో సంక్రాంతి సంబరాలలో భాగంగా రెండవ రోజు ముగ్గుల పోటీలను నిర్వహించారు ,ముగ్గుల పోటీలను తిలకిస్తున్న మునిసిపల్ చైర్మన్ షేక్ రఫాని.మాజీ మార్కెటింగ్ యార్డు చైర్మన్ నెల్లూరి సదాశివరావు. మండల పార్టీ అధ్యక్షులు జవాజి మదన్మోహన్ . మునిసిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు , మున్సిపల్ కౌన్సిలర్లు,తెలుగు మహిళా నాయకులు, మెప్మా సివోలు,ఆర్.పి.లు పాల్గొన్నారు

## ఘనంగా టీడీపీ కరీముల్లా జన్మదిన వేడుకలు

చిలకలూరిపేట, జనవరి 11, ప్రభాతవార్త: చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరీముల్లా జన్మదిన వేడుకలను ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలోపార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. 19 వ వార్డు అధ్యక్షుడు షేక్ అబ్దుల్లా భాష, రాష్ట్ర టి. ఎన్.ఎస్.ఎఫ్. నాయకులు షేక్ జాకీర్ (బ్రదర్స్) ఏర్పాటు చేసిన కేక్ ను



మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నెల్లూరి సదాశివరావు,విద్యా సంఘ అధ్యక్షులు సీనియర్ రాజకీయ నాయకులు తేళ్ల సుబ్బారావు లతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి నిరంతర శ్రమిస్తున్నారని గంట పదంగా చెప్పవచ్చని , ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ లో ప్రత్తిపాటి ముందు ఆయన వచ్చిన తర్వాత అని ఆలోచన చేసే పార్టీ ఆవిర్భావం నుండి అందరితో కలసి ఎంతో నిబద్ధతో పని చేసిన ఏకైక నాయకుడు టీడీపీ కరిముల్లా యేనని కొనియాడారు,17 ఏళ్ల పాటు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా సుదీర్ఘ కాలం పని చేసింది కూడా కరిముల్లానేనని అన్నారు,పార్టీకి ఆయన చేసిన సేవలకు మార్కెట్ యార్డు చైర్మన్ పదవి అనేది నామమాత్రంగా లాంటిదని వారు పార్టీ కోసం జీవితకాలం ధారపోసారని వారికి రాష్ట్ర స్థాయిలో చైర్మన్ పదవి ఇప్పించుకోవాలని శాసన సభ్యుల వారు తీవ్రంగా కృషి చేశారని మారిన సమీకరణాల నేపథ్యంలో ప్రస్తుతం సాధ్యపడలేదని భవిష్యత్తులో రాష్ట్ర స్థాయి పదవి చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని తెలుగుదేశం పార్టీకి ఉన్నతికి ఇదేవిధంగా కృషి చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మాజీ జె డి సి సి బ్యాంక్ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పఠాన్ సమద్ ఖాన్ , పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దు మాల రవి, రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, యడ్లపాడు మండలం అధ్యక్షులు కామినేని సాయిబాబా,మున్సిపల్ కౌన్సిలర్లు,మార్కెట్ యార్డు కమిటీ సభ్యులు ,క్లస్టర్ ఇంచార్జీ లు,యూనిట్ ఇంచార్జీలు, వార్డు అధ్యక్ష కార్యదర్శులు . టీడీపీ అనుబంధ కమిటీల సభ్యులు,బూత్ కమిటీ కన్వీనర్లు. వివిధ హోదాలలో ఉన్న నాయకులు పాల్గొని షేక్ కరీముల్లా కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

## శ్రమజీవుల స్వాభిమానానికి ప్రతీక వడ్డే ఓబన్న

చిలకలూరిపేట, జనవరి 11, ప్రభాతవార్త: శ్రమజీవుల స్వాభిమానానికి ప్రతీక స్వర్గీయ "వడ్డే ఓబన్న' 2019 జయంతి సందర్భంగా ఘనంగా నిర్వహించడం జరిగింది భారతీయ జనతా పార్టీ పల్నాడు



జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు పల్లపు శివయ్య ఆధ్వర్యంలో చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ గారు మాట్లాడుతూ ఒక గొప్ప దేశానికి స్వతంత్ర సమయోధుడు ఓబన్న గారి చిత్ర పటానికి పూలమాల వేసి కొబ్బరికాయ కొట్టారు వారిని స్మరించుకోవాలి. ఓబన్న గారి జయంతి ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది కావున అధికారిక కార్యక్రమాల్లో జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నాగేశ్వరావు గారు జిల్లా కార్యదర్శి గట్టా హేమకుమార్ గారు నక్క పోతురాజు కల్లూరి కిరణ్ శివశంకర్ కార్యకర్తలు అందరూ పాల్గొనడం జరిగింది

## వివాహ వేడుకల్లో హాజరైన ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జనవరి 11, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలో ఇబ్రహీం ఖలీల్ కూతురి వివాహం మహోత్సవానికి హాజరై, ఆ నూతన వధూవరులు డాక్టర్ యాస్మిన్ ఫైజల్ బాషా గార్లను ఆశీర్వదించి, వారికి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియచేసిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు .



## వివాహ వేడుకల్లో హాజరైన మర్రి రాజశేఖర్



చిలకలూరిపేట, జనవరి 11, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలోషేక్ ఇబ్రహీం ఖలీలుల్లా కుమార్తె వివాహం పట్టణంలోని పాలంబుడే ముస్లిం షాదీఖానా నందు జరుగుచుండగా ఆ వేడుకకు హాజరై నూతన వధూవరులు డాక్టర్ యాస్మిన్ షేక్ ఫైసల్ బాషా సయ్యద్ లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్. ఈ కార్యక్రమంలో వారివెంట తిజులీ సుభాని గారు,సయ్యద్ హిదాయితుల్లా , షేక్ రసూల్ తదితరులున్నారు

## బిజేపిలో చేరాలని కోరుతూ సమావేశం



చిలకలూరిపేట, జనవరి 11, ప్రభాతవార్త: చిలకలూరిపేట నియోజకవర్గంలోని పలువురు ముఖ్య నాయకులను కలిసి బిజెపి పార్టీలో చేరవలసిందిగా దేశ అభివృద్ధికి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరారు . దీనికి అందరూ ఆమోదం తెలిపినారు. వారిని పార్టీలోకి ఆహ్వానం పలికిన బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీనివాసరావు బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు అడుసుమల్లి వెంకటేశ్వరరావు పట్టణ ప్రధాన కార్యదర్శి కుప్పం కళ్యాణదుర్గారావు మరియు ముఖ్యులు తదితరులున్నారు

## చిరు సత్కారం

చిలకలూరిపేట, జనవరి 11, ప్రభాతవార్త: 29వ వార్డుకు చెందిన షేక్ జానీ పట్టణ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులుగా నియమించి నందుకు కృతజ్ఞతలు తెలియ జేస్తూ చిరు సత్కారం చేయడం జరిగినది చిలకలూరిపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ కరీముల్లా చేతుల మీదుగా ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పటాన్ సమద్ ఖాన్ సెక్రటరీ మధు మాల రవి 29వ వార్డు పార్టీ అధ్యక్షులు కరిముల్లా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బేరి మోలాలి మరియు 29 వ వార్డు తెలుగుదేశం నాయకులు.. తదితరులున్నారు





## కొండవీడు..పర్యాటకులకు కనువిందు

### .ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లు అధికారులకు తలకు మించిన భారంగా కానున్నది

### ..పర్యాటకుల రద్దీ ఉన్నా..పరిశుభ్రతా లోపం

యడ్లపాడు, జనవరి 11, ప్రభాతవార్త : రెడ్డి రాజులు కొండవీడు కోటను రాజధానిగా చేసుకుని సా.శ. 1325 నుండి 1425వరకు పరిపాలన సాగించారు. 14వ శతాబ్దంలో రెడ్డి రాజులు పరిపాలన సాగించిన కాలంలో ఈ కోటను నిర్మించారు. 21 నిర్మాణాలు ఉన్నట్లుగా తెలుస్తుంది. ఇందులో చాలా వరకు నేడు శిథిలమైపోయాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో కొండవీడు కోటకు ప్రత్యేక మైన స్దానం ఉంది. ఈ ప్రదేశం ట్రెక్కింగ్, హైకింగ్ చేయడానికి కూడా అనువుగా ఉండటం వల్ల నిత్యం ఇక్కడకు పర్యాటకుల రద్దీ ఉంటుంది. ముఖ్యంగా సెలవు రోజుల్లోనైతే చెప్పాల్సి న పనిలేదు. ప్రపంచ పర్యాటక కేంద్రంగా కొండవీడు కోట గుర్తింపు పొందింది. అంధ్రప్రదేశ్ పర్యటక రంగానికి ముఖ్యంగా ఈ ప్రాంతానికి ఘనకీర్తిగా కొండవీడు కోట తలమానికంగా నిలుస్తోంది.



**నిర్మాణ శైలి :** కోట నిర్మాణశైలి అద్భుతంగా ఉంటుంది. గిరి దుర్గం చుట్టూ ఉన్న ప్రాకారం పొడవు 20కిలోమీటర్లు. ప్రతి కొండ శిఖరాన్నుండి మరో కొండ శిఖరాన్ని తాకుతూ కొండవీడు కోటలోని అన్ని శిఖరాలను, మధ్యలో వచ్చే బురుజులను కలుపుతో ప్రాకారం ఉంది. కొండ దిగువన చుట్టూ భారీ కందకాలు ఏర్పాటు చేసి వాటి నిండా నీటిని నింపి మొసళ్లను వదిలి అగడ్తగా రూపొదించారు. ప్రాకారం మధ్యలో అనేక నిర్మాణాలను రెడ్డిరాజులు అద్భుతంగా తీర్చిదిద్దారు. కొండలపై రాజు, రాణిల కోటలు, ధాన్యాగారం, వజ్రాగారం, కారాగారం, అశ్వ, గజ శాలలు, నేతి కొట్టు, తీర్పుల మందిరాలను ఏర్పాటు చేశారు. కొండలపై రాజప్రాసాదాలలో నివసించే వారికి, సైనికులకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా ముత్యాలమ్మన, పుట్టలమ్మ, వెదుళ్ల చెరువులు తవ్వించారు. వర్షాలు కురిసినప్పుడు ఒక్క దాని తరువాత ఒకటి నిండేలా వాటిని మరల్చడం, ఎక్కువైన నీటిని బయటకు పంపేందుకు తూములు ఏర్పాటుచేయటం జరిగింది. కొండవీడులో అన్నిటికన్నా అసక్తిని కలిగించేవి ఇక్కడి బావులు. ఇంత ఎత్తైన కొండపై ఇంతింత లోతు బావుల్ని ఎలా తవ్వించారన్నది ఊహకందదు.



..అధ్భుత శిల్పాలు : కొండవీడు రెడ్డి రాజులు నిర్మించిన గోపినాధస్వామి దేవాలయాన్నే కత్తులబావి, చీకటి కోనేరు అని పిలుస్తారు. వెన్నముద్దల బాలకృష్ణుని విగ్రహం తొలిగా ప్రతిష్టించింది గోపినాధస్వామి అలయంలోనే. కొండవీడు ప్రాంతంలో ఉన్న అపార శిల్ప సంపద నాటి అధ్భుత కళలకు ప్రతీకలు. ఎక్కడ చూసినా రాతి శిల్పాలు, దేవతామూర్తుల విగ్రహాలు, విశిష్ట కట్టడాలు అకట్టుకుంటాయి.

**..దర్శనీయ ప్రదేశాలు :** ఇక్కడ ఒకపురాతన కోట ఉంది. కోటకు వెళ్లేందుకు రెండువైపుల నుంచి నేలమెట్లు ఉన్నాయి. కొండమీద మూడు చెరువులు, కొండ మీద చారిత్రక అనవాళ్లుగా నిలిచిన అనేక కట్టడాలు, 44కోట బురుజులు, 32 మైళ్ల ప్రాకారాలు, రెండు ధాన్యాగారాలు, 5దేవాలయాలు, గుర్రపు శాలలు, అయుధశాల, నేతికోట్లు, మసీదు, ఖజానా, వంటి చారిత్రక సంపద ఉంది.





**..ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లు అధికారులకు తలకు మించిన భారంగా కానున్నది :** ప్రభుత్వం కొండవీడు కోట ప్రాంత ములో ఉత్సవాలను ఏర్పాటు చేయాలని తలంచి ఈ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 7,8 తేదీలను నిర్ణయించింది. గత ప్రభుత్వం 2025 కొండవీడు ఫెస్ట్ను ఏర్పాటు చేసిన తదుపరి మరలా 2026లో ఏర్పాటు చేయాలని తలంచటం అభినందనీయ మైనది. నిత్యం ఎంతో మంది పర్యాటకులు విచ్చేసి కొండవీడు అందాలను తిలకించుకుంటున్నారు. అయితే నాటి నుండి నేటి వరకు కొండవీడు ప్రాంతములో ఎన్నో మార్పులు చోటుచేసు కున్నాయి. నాడు విశాలమైన మైదాన ప్రాంతములు ఉండేవి కాని అవి రాను రాను పరిరక్షణ లేకపోవటంతో మరలా భారీ వృక్ష సంపద అలుము కుంది. మరలా వీటన్నింటి తొలగించు కుంటూ ముందుకు పోవాల్సి న అవసరం ఏర్పడింది. నిత్యం పర్యాటకులు వచ్చే ప్రాంతమైనా అభివృద్ధిపై దృష్టి సారించక పోవటం ప్రధాన సమస్యగా మారింది. దీనన్నిటిపై ప్రత్యేక దృష్టి సారించాల్సి న పరిస్దితి నెలకొంది.

**పర్యాటకుల రద్దీ ఉన్నా..పరిశుభ్రతా లోపం స్పష్టంగా :** నిత్యం పర్యాటకులు వేల సంఖ్యలో వస్తూన్న పరిశుభ్రతకు మాత్రం ఏమాత్రం పట్టించుకొనక పోవటం వల్ల నేడు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రహదారుల వెంట ఏపుగా పెరిగిపోతున్న చెట్లు, పరిశుభ్రత లోపం, చెరువులు నిండుగా ప్రవహించుతున్నా వాటికి పరిరక్షణ చర్యలు లేకపోవటం, గతంలో అర్భాటంగా ఏర్పాటుచేసిన కొండవీడు నగరవనం అటకెక్కించటం, ఈ ప్రాంతములో ఉన్న శిలా ఫలకాల ధ్వంసం, ఎక్కడ పడితే అక్కడ మొక్కలు ఏపుగా పెరిగి పర్యాటకులకు ఇబ్బంది కరంగా మారటం వంటివి అనేకంగా ఉన్నాయి. ఇక్కడ రోజు వారీ అటవీ శాఖ అధ్వర్యంలో 15మంది విధులు నిర్వహించుతున్నారు. మరి వీరు చేస్తున్నది ఏమిటి, వీరి చేత చేయించుతున్నది ఏమిటి అన్నదే ప్రశ్నార్ధకంగా ఉంది. నిత్యం పరిశుభ్రతపై దృష్టి సారించితే ఇప్పుడు వీటిపై ఇంత సమాలోచన చేయనవసరం లేదు.

..ఘాటరోడ్డు టోల్ వసూలేగాని..పరిశుభ్రతకు తూట్లు : కొండవీడు కోటకు ప్రధానంగా ఏర్పాటుచేసిన ఘాట్ రోడ్డు నేడు పూర్తిగా రూపు రేఖలు మారిపోతున్నాయి. అడపా దడపా పడుతున్న కొండ చర్యల వల్ల రోడ్డు దెబ్బతింటం వల్ల మరలా అక్కడ బాగుచేయటం లేదు. దీనికితోడు ఘాట్ రోడ్డు మొత్తం సైడ్ వాల్స్ దాటి మొక్కలు రోడ్డుపైకి రావటం, రోడ్డు అంతా ఎండిపోయిన చెత్తా చదారంతో నిండిపోవటం, రోజు వారీ పరిశుభ్రతా పాటించక పోవటం వల్ల ఇబ్బందులు వస్తున్నాయి. పర్యాటకుల వద్ద టోల్ వసూలు మాత్రం వసూలు చేస్తున్న అధికారులు వీటిపై ఎందుకు నిర్లక్ష్యం చూపుతున్నారు. మరి ఈ టోల్ టాక్సు ఎక్కడి పోతుంది. దీనిని ఎవరు ఎందుకు పట్టించుకోవటం లేదు అన్నదే ప్రధాన ప్రశ్నగా మారుతుంది. పరిశుభ్రతకు ప్రభుత్వం నుండి నిధులు అవసరం లేదు. రోజు వారీగా వచ్చే పర్యాటకులు చెల్లించే టోల్ వసూలు మాత్రమే ఖర్చుచేస్తే చాలని ఇటు పర్యాటకులు, స్దానికులు తెలుపుతున్నారు. వీటన్నిటిని సరిదిద్దుకుంటూ రానున్న కొండవీడు కోట ఉత్సవాలను అధికారులు నిర్వహించవల్సి ఉంది. దీనిపై పూర్తిస్దాయిలో కసరత్తు చేస్తూగాని చేసిన కార్యక్రమాలకు ప్రజల నుండి మంచి స్పందన వచ్చే అవకాశాలు మెండుగా ఉంటాయి.

## సంక్రాంతి వేళ ప్రత్యేక నిఘా



పెదకూరపాడు,జనవరి 11, ప్రభాతవార్త : సంక్రాంతి పండుగను శాంతియుతంగా, సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఎస్సై గిరిబాబు ప్రజలను కోరారు. పల్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావు, ఆదేశాల మేరకు, సత్తనపల్లి డీఎస్పీ హనుమంతరావు, పర్యవేక్షణలో, క్రోసూరు, సీఐ సురేష్ బాబు, సూచనలతో సంక్రాంతి పండుగ సందర్భంగా పెదకూరపాడు పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.సంక్రాంతి రోజుల్లో కోడి పందాలు, జూదం, గుండాట వంటి నిషేధిత ఆటలు నిర్వహించినా, వాటిలో పాల్గొన్నా చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్సై గిరిబాబు హెచ్చరించారు. అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు మండల పరిధి అంతటా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.నిర్మానుష ప్రాంతాలు, పొలాలు, గ్రామ శివార్లలో నిషేధిత ఆటలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. అవసరమైతే ప్రత్యేక పోలీస్ బృందాలతో దాడులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా యువత బైక్ రైడింగ్ లు కోడి పందాలు, జూదం వంటి చట్ట వ్యతిరేక అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని యువతకు సూచించారు. ఇవి కుటుంబాలను, సమాజాన్ని నష్టపరిచే ప్రమాదం ఉందని ఈ సందర్భంగా ఎస్సై ప్రజలకు తెలిపారు. అదేవిధంగా మద్యం సేవించి అల్లరి సృష్టించే అసాంఘిక శక్తులపై కూడా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 వరకు కరెంటు కోత

పెదకూరపాడు,జనవరి 11, ప్రభాతవార్త : విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని లింగంగుంట్ల, పెదకూరపాడు, పొడపాడు, ముసాపురం, పాడిబండ్ల,వరగాని గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు కరెంటు కోత ఉంటుందని ఏఈ రామకృష్ణ తెలిపారు. మరమ్మతుల కారణంగా మీ అసౌకర్యం జరుగుతుందని వినియోగదారులు గమనించి విద్యుత్ అసౌకర్యానికి సహకరించాలని ఏఈ రామకృష్ణ కోరారు.

## మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి, వడ్డే ఓబన్నకి నివాళులర్పించిన వైకాపా నాయకులు

సత్తెనపల్లి, జనవరి 11, ప్రభాతవార్త: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మాజీ ప్రధాని మంత్రి స్వతంత్ర సమరయోధులు లాల్ బహుదూర్ శాస్త్రి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.



అనంతరం స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర జాతి ఆరాధ్య దైవం వడ్డెర ఓబన్న జయంతి సందర్భంగా నియోజకవర్గ వైసీపీ వడ్డెర సంఘ నాయకుల ఆధ్వర్యంలో పార్టీ ఆఫీసు నందు ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ షేక్ మోలాలి, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి అచ్యుత శివప్రసాద్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి గుంటూరు జానీ, పల్నాడు జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు సయ్యద్ ఘోర, జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షుడు జానీ జేఎస్కే, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు తుమ్మల వెంకటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్ గుజ్జర్లపూడి సతీష్, పెద్దింటి చిట్టి, మల్లికార్జున్ రెడ్డి, సిరిగిరి వెంకట్రావు, సత్తెనపల్లి మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ జలీల్ నాయకులు,పులహరి బానుజి, సంకుల తిరుమలరావు, సెగ్గం ఆంజనేయులు, విప్పర్ల కొండలు, వడ్డెర సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కందులూరి నాగేశ్వరరావు, వడ్డెర సంక్షేమ సంఘం పట్టణ ప్రెసిడెంట్ వేముల వరప్రసాదరావు, వేముల శ్రీదేవి, ఒంటి పులి నాగేశ్వరరావు, పల్లపు అంకమ్మరావు, తమ్మిశెట్టి శ్రీనివాసరావు, మన్యం వెంకటేశ్వర్లు, పల్లపు కోటేశ్వరరావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో సీతారాములు వారు



సత్తెనపల్లి, జనవరి 11, ప్రభాతవార్త: ముప్పాళ్ళ మండలం ఇరుకు పాలెం గ్రామం లో సీత రామ స్వామి వారి దేవాలయం ధనుర్మాసం సందర్భంగా సీతారాముల వారిని దేవాలయ అర్చకులు పూసులూరి సంపత్ కుమార్ గారు ప్రత్యేక అలంకరణ చేశారు... స్వామివారి అలంకరణ చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థం ప్రసాదాలు స్వీకరించారు

## జ్యోతి ఫౌండేషన్ లో వృద్ధులకు రగ్గులు, పండ్లు పంపిణీ

సత్తెనపల్లి, జనవరి 11, ప్రభాతవార్త: భారతదేశ గొప్పతనాన్ని నూటముప్పై సంవత్సరాల క్రితమే నలుదిశలు చాటి చెప్పటంతో పాటు యువతకు స్ఫూర్తినిచ్చి మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద నవ చైతన్య వివేకా సేవా సమితి అధ్యక్షులు నోముల వెంకట చలపతి, తెలంగాణ కు చెందిన ఉపాధ్యాయులు విప్పర్ల రమేష్ లు పేర్కొన్నారు. స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా



ఆదివారం పన్నాడు జిల్లా సత్తెనపల్లి జ్యోతి ఫౌండేషన్ లో వృద్ధులకు రగ్గులు , పండ్లు పంపిణీలో వారు మాట్లాడారు. అలాంటి స్వామి వివేకానంద 25 అడుగుల విగ్రహం సత్తెనపల్లిలో ఉంటం మనందరికి గర్వకారమణి వారు పేర్కొన్నారు. సోమవారం ఉదయం 10 గంటలకు వివేకానంద విగ్రహం వద్ద163 వ వివేకానంద జయంతి కార్యక్రమం, స్వీట్లు పంపిణీ చేస్తున్నామని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.. లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్ ) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ మాట్లాడారు. అనంతరం వృద్ధులకు రగ్గులు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విప్పర్ల రమేష్, మిరియాల వెంకటయ్య లు ఫౌండేషన్ నిర్వాహకులు కుమారికి రూ. వెయ్యి చొప్పున రూ. 2 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమం విప్పర్ల పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో వడ్డవల్లి శ్రీవారు



సత్తెనపల్లి, జనవరి 11, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణంలో కూరగాయల మార్కెట్ వద్ద వున్న శ్రీ రామాలయం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ధనుర్మాసంలో భాగంగా 27 వ రోజున స్వామి వారికి ఆదివారం ప్రత్యేక అలంకరణ చేశారు.. అలాగే శ్రీ రామచంద్ర మూర్తిని కూడా ప్రత్యేక అలంకరణ చేశారు స్వామివార్లను చూసేందుకు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు సేకరించారు.

## నోటరీగా రాజారావు నరసింహారావు

సత్తెనపల్లి, జనవరి 11, ప్రభాతవార్త: సత్తెనపల్లి బార్ అసోసియేషన్ చెందిన న్యాయవాది రాజారపు నరసింహారావు నోటరీ గా ఎంపిక అయ్యారు...ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యులు కన్నాని కలిసారు. తనకి సహకరించిన కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు కి మరియు డిప్యూటీ సీఎం పవన్కి స్థానిక శాసన సభ్యులు కన్నా కి ధన్యవాదాలు తెలిపారుఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ నోటరీ గా ఎంపిక అయిన న్యాయవాది రాజారపు నరసింహారావు ను అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా తెలుగేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ధరువూరి నాగేశ్వర రావు కూడా రాజారపు నరసింహారావు కు అభిబంధనలు తెలిపారు..జనసేన సీనియర్ నాయకులు, జిల్లా అధికార ప్రతినిధి తవిటి భావన్నారాయణ,న్యాయవాదులు బోడపాటి చిన్నయ్య, షేక్ జానీ కాజవలీ,నరసింహారావు, అవ్వారు శ్రీనివాసరావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ మస్తాన్ వలి,టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి జానిబాబు, తెలుగదేశం నేత బిక్కి నాగేశ్వర రావు,సత్తెనపల్లి రూరల్ మండలం అధ్యక్షుడు ఆళ్ల అమరేశ్వర రావు ఉన్నారు.



## ధనుర్మాస ప్రత్యేక పూజలు

సత్తెనపల్లి, జనవరి 11, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణంలో రైల్వేస్టేషన్ రోడ్డు లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ధనుర్మాస పూజలలోని భాగంగా ఈరోజు శ్రీవారికి """ శ్రీరాముని బాణాలలో ఒకటైన """ చంద్రవంక బాణం """ ( దీనిని అర్థచంద్రబాణం ) యుద్ధంలో శత్రువుల శరీర భాగాలను లేదా ఆయుధాలను ఖండించడానికి ప్రత్యేకంగా ఉపయోగించబడేది .. ఆకారం ఉపయోగం ఈ బాణం ముఖ భాగం చంద్రుని వంక ( నెలవంక ) ఆకారంలో ఉండి కత్తిలాగా




పదునుగా ఉంటుంది యుద్ధ సమయంలో శత్రువుల తలలు నరకడానికి లేదా చేతులు ఖండించడానికి లేదా వాళ్ళు ఉపయోగించే బాణాలను మధ్యలోనే తుంచి వేయడానికి శ్రీరామచంద్రుల వారు దీనిని ఉపయోగించేవారు అయితే ఈ భాను విశిష్టత ఏమిటంటే మన మనసులో ఏదైనా కోరిక ఉంటే రాముని పాదాలు తిలకించి స్మరించి ఈ బాణం తిలకిస్తే మనకి శత్రు భయం ఉండదని ఒక నమ్మకం ఒక విశ్వాసం .... ఈరోజు కూడారై సందర్భంగా గోదా మాత చేతుల మీదుగా స్వామివారికి అమృతం లాంటి పాయసాన్ని శ్రీరంగనాథుడికి నివేదించిన రోజు ఈరోజు వైష్ణవ దేవాలయాల్లో రంగనాథుడికి పాయసాన్ని నివేదించి అర్చక స్వామి చేత ఈ ప్రసాదాన్ని అందరికీ అందజేస్తారు

## కారంపూడిలో ఘనంగా గోదాదేవి మహోత్సవం



కారంపూడి, జనవరి 11 ప్రభాతవార్త: ధనుర్మాస పూజల్లో భాగంగా స్థానిక శ్రీదేవిభూదేవి సమేత చెన్నకేశవ స్వామి ఆలయంలో ఆదివారం గోదాదేవి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో గ్రామ ప్రజలు, మహిళా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. గోదాదేవికి ఇష్టమైన శ్రీకృష్ణుని విగ్రహాలను దాతలకు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా అన్నదానం చేపట్టారు. ఆలయ అర్చకులు కొమండూరి సత్యనారాయణాచార్యులు, ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మన్ బడిగొడుగుల లక్ష్మీనారాయణలు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు.

# పల్నాడు జిల్లా వార్త



## గీతాంజలి స్కూల్ 25ఏళ్ళ కృషి అభినందనీయం
### చీఫ్‌విప్ జీ.వీ.ఎమ్మెల్యే ధూళిపాళ్ళ,డీసీసీబీ మక్కెన

వినుకొండ,జనవరి11,ప్రభాతవార్త: విద్యకు పేదరికం అడ్డుకాదని,విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంలో గీతాంజలి స్కూల్ 25ఏళ్లుగా చేస్తున్న విశేష కృషి అభినందనీయమని చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ,డీసీసీబీ ఛైర్మన్ మక్కెన కొనియాడారు. స్థానిక కారంపూడి రోడ్డులోని గీతాంజలి గ్రౌండ్స్ నందు స్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ,డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లిఖార్జునరావు,పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర,ఏపీ టెక్స్‌టైల్స్ కార్పొరేషన్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ,గ్రంధాలయ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు,మున్సిపల్ ఛైర్మన్ షకీలా దస్తగిరి తదితర ప్రముఖులు విచ్చేశారు. జీ.వీ మాట్లాడుతూ ఈ 25 వసంతాలు విద్యా ప్రయాణంలో గీతాంజలి ఎన్నో మైలురాళ్ళని అధిగమించి ఈ స్థాయికి చేరుకుందని భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. ధూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతూ గీతాంజలి ఈ స్థాయికి రావడం వెనుక ఎంతో కృషి ఉందన్నారు. మక్కెన మాట్లాడుతూ తమ పిల్లలు ఇదే గీతాంజలి పాఠశాలల్లో విద్యనభ్యసించి ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చక్కగా చదువుకొని మంచి స్థాయికి చేరుకోవాలని కోరారు.







మన్నవమో మోహన్ కృష్ణ మాట్లాడుతూ తనకు విద్యార్థులు అంటే ఎంతో ఇష్టమని వారితో గడపటం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని చెప్పారు. గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ తాను ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చానని అది కేవలం విద్య వల్లే సాధ్యమైందని కాబట్టి విద్యార్థులందరూ మంచి లక్ష్యాలతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో గీతాంజలి వ్యవస్థాపకులు వై.శేషగిరిరావు, కరస్పాండెంట్ కిషోర్,ప్రిన్సిపల్ కృష్ణవేణి,ఉపాధ్యాయులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

## శ్రీ విజేత కాన్సెప్ట్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

వినుకొండ,జనవరి11,ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీ విజేత కాన్సెప్ట్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. భోగి,మకర సంక్రాంతి,కనుమ పండుగల విశిష్టతను చాటేలా విద్యార్థిని విద్యార్థులకు విశేషాలు తెలియజేశారు. చిన్నారులకు భోగిపళ్ళు పోశారు. భోగి మంటలు వేశారు.పొంగళ్ళు పొంగించి పశు సంపద విశిష్టతను తెలిపేలా ఆయా కార్యక్రమాలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ సంబరాల్లో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను భాగస్వాములను చేసి క్రీడా పోటీలు సాంస్కృతిక పోటీలు ఏర్పాటు చేసి విజేతలైన తల్లిదండ్రులకు బహుమతులు అందజేశారు. వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్ కావూరి సాయికుమార్,మేనేజింగ్ డైరెక్టర్ ఆవులమంద బ్రహ్మయ్య,అధ్యాపక అధ్యాపకేతర బృందం,విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కేసీపీ కాలనీలో ఘనంగా ముగ్గుల పోటీలు

మాచర్ల, జనవరి 11 ప్రభాతవార్త: సంక్రాంతి సందర్భంగా స్థానిక కేపీసీ ఆఫీసర్స్ యాజమాన్యం, రోటరీక్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో కేసీపీ కాలనీలో ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు.





పోటీల్లో 100 మందికిపైగా మహిళలు సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబేలా ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. పోటీలకు జడ్జిలుగా సమస్థితి మహిళా మండలి అధ్యక్షురాలు వి.సుశీల, జాగృతి మహిళా మండలి సభ్యురాళ్లు తుమ్మల రాధ, అన్నపురెడ్డి లక్ష్మీ, రోటరీక్లబ్ మాజీ అధ్యక్షురాలు కొండవీటి కృష్ణకుమారిలు వ్యవహరించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సమస్థితి, జాగృతి మహిళా మండలి, రోటరీక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

మాచర్ల, జనవరి 11 ప్రభాతవార్త: బ్రిటిష్ పాలకుల గుండెల్లో నిద్రపోయిన స్వాతంత్ర్య సమరయోధుడు, వడ్డెర కులం ఆరాధ్య దైవం వడ్డె ఓబన్న జయంతి వేడుకలు బత్తుల బాబురావు ఆధ్వర్యంలో మాచర్లలో ఘనంగా నిర్వహించారు. ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ బ్రిటిష్ సైన్యాన్ని గడగడలాడించిన ఓబన్న జీవిత చరిత్రను భావితరాలకు అందజేయాలన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యంలో సేనాధిపతిగా ఉండి, దేశం కోసం ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి ఓబన్న అని కొనియాడారు. వడ్డె ఓబన్న ఆశయ సాధన కోసం పోరాడాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో రిటైర్డు ఎంఈఓ వేముల నాగయ్య, అడ్వకేట్ ఉయ్యాల సత్యం, ఉప్పు లక్ష్మీనారాయణ, మంజుల అంకయ్య, ఒర్సు క్రాంతికుమార్, వల్లా రాజారత్నం, గుంజా కృష్ణ, ఉప్పుతోళ్ల భవానీ ప్రసాద్, బత్తుల భవానీ ప్రసాద్, బత్తుల శివ, కొమెర శ్రీను, రమణయ్య, యువజన సంఘాల ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.



## జనసేన ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

మాచర్ల, జనవరి 11 ప్రభాతవార్త: సంక్రాంతి సంబరాలలో ప్రతిఒక్కరి లోగిళ్లు శోభిల్లాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీమణి శోభారాణి ఆకాంక్షించారు. ఆదివారం పట్టణంలో 26వ వార్డులో జనసేన ఆధ్వర్యంలో, 15వ వార్డులో వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథులుగా శోభారాణి, యువ నాయకులు గౌతమ్‌రెడ్డి, అక్షిరెడ్డిలు పాల్గొన్నారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. గౌతమ్‌రెడ్డి, అక్షిరెడ్డిలు పండుగనుద్దేశించి ప్రసంగించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, వాసవీ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.





## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: జూలకంటి శోభారాణి

విజయపురిసౌత్, జనవరి 11 ప్రభాతవార్త: మహిళలు అన్ని రంగాల్లో రాణించి సత్తా చాటాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీమణి జూలకంటి శోభారాణి అన్నారు. సంక్రాంతి సందర్భంగా ఆదివారం స్థానిక స్పైటెక్ విలేజ్‌లో సీఈఓ మమత ఆధ్వర్యంలో విజయపురిసౌత్‌లో ముగ్గులు, ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జూలకంటి శోభారాణి, జూలకంటి గౌతమ్‌రెడ్డిలు హాజరయ్యారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ మహిళలు అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైభవంగా కూడారై ఉత్సవం

గురజాల, జనవరి 11 ప్రభాతవార్త : గురజాల నగర పంచాయతీ పరిధిలోని జంగమహేశ్వరపురంలో వేంచేసియున్న పల్నాడు యాదాద్రి శ్రీదేవి భూదేవి సమేత నరసింహస్వామి ఆలయంలో ఆదివారం కూడారై ఉత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు.

## ఎస్‌కేఆర్‌బిఆర్ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నకరికల్లు, జనవరి 11 ప్రభాత వార్త ::: ఎస్ కే ఆర్ బి ఆర్ కళాశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 1985. 1988 కాలంలో డిగ్రీ పూర్తి చేసుకున్న బి.ఎ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ చెరెడ్డి మస్తాన్ రెడ్డితో పాటు సీనియర్ అధ్యాపకులు లంకా సత్యనారాయణ. ఎం కోటిరెడ్డి, వై అప్పిరెడ్డి, రామకృష్ణారెడ్డి లు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు వారిని ఘనంగా సత్కరించారు.

## కోడి పందాలు, జూదం, పందెం బరులు ఏర్పాటు చేసినా కఠిన చర్యలు : పల్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావు



నరసరావుపేట క్రైమ్, జనవరి 11 ప్రభాతవార్త :: సంక్రాంతి పండుగ సందర్భంగా జూదం, కోడి పందాలు మరియు గుండాట తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు హెచ్చరించారు. కోడిపందేలు, జూదం జరిగే అవకాశమున్న అనుమానిత ప్రాంతాల్లో అత్యాధునిక డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఉంచడం జరుగుతుందని, వారిపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.కోడి పందేల నిర్వహణ వేదికలకు ఎవరైనా తోటలు,స్థలాలు ఇస్తే వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఏ ప్రాంతంలోనైనా కోడి పందాలు జరుగుతున్నా,జరిగే అవకాశం ఉన్నా వెంటనే డయల్ 112 కు ఫోన్ చేస్తే తక్షణం చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

## భీమలింగేశ్వర స్వామి రథోత్సవ పునరుద్ధరణ పనుల పరిశీలన

నరసరావుపేట, జనవరి 11 ప్రభాతవార్త : : స్థానిక పాతురులోని గంగా పార్వతి సమేత భీమలింగేశ్వర స్వామి వారి రథోత్సవం నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆదివారం పరిశీలించారు. సుమారు 50 సంవత్సరాల క్రితం నిలిచిపోయిన స్వామివారి రథోత్సవం పునఃప్రారంభం పనులను ఎమ్మెల్యే అరవింద్ బాబు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, అధికారులతో కలిసి సమీక్షించారు. ఈనెల 14వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు పాతూరు శివాలయం నుంచి రథోత్సవం ప్రారంభం కానుంది. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా స్వామివారి రథం ఊరేగుతూ గంగా మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం వద్దకు చేరుకొని వల్లప్ప చెరువులో తెప్పోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సుమారు 50 సంవత్సరాల క్రితం వివిధ కారణాల వల్ల నిలిచిపోయిన భీమలింగేశ్వర స్వామి రథోత్సవం తిరిగి ప్రారంభం కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇది నరసరావుపేట పట్టణానికి గర్వకారణమన్నారు. సంప్రదాయాలు, ఆధ్యాత్మిక వారసత్వం నిలబెట్టేలా ఈ ఉత్సవాన్ని భక్తుల సహకారంతో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. రథోత్సవం మరియు తెప్పోత్సవం సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కపలవాయి విజయకుమార్, గంగా మహాలక్ష్మి ఆలయం కమిటీ అధ్యక్షులు కుర్రా పాండు రంగారావు, అట్లూరి కోటేశ్వరరావు, వీరయ్య చౌదరి, పాల్గొన్నారు.



## పార్టీ కోసం సమిష్టిగా పని చేద్దాం: జిల్లా టిడిపి అధ్యక్షులు జాన్ సైదా

నకరికల్లు జనవరి 11 ప్రభాతవార్త : : పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సభ్యులందరూ సమన్వయం చేసుకుంటూ సమిష్టిగా పనిచేసి పార్టీని ప్రజల్లోకి ఇంకా బలంగా తీసుకుపోవాలని జిల్లా టిడిపి అధ్యక్షులు షేక్. జాన్ సైదా అన్నారు. పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం నూతనంగా ఎన్నికైన టీడీపి జిల్లా కార్యవర్గ సభ్యులతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సైదా గారు మాట్లాడుతూ జిల్లా కమిటీలో పదవీ బాధ్యతలు స్వీకరించిన 40 మంది సభ్యులు జిల్లా నలుదిశల పార్టీ కార్యక్రమాలను ఉన్నతంగా తీసుకుపోవాలని కోరారు. 14 లక్షల మంది ఓటర్లు ఉన్న పల్నాడు జిల్లాలో పార్టీ మనకు అవకాశం ఇచ్చిందని, దీన్ని అదృష్టంగా భావించాలని అన్నారు. పదవులను బాధ్యతగా తీసుకోని, పార్టీలో ఉన్న లోపాలను, సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించి పార్టీకి మరింత సేవలు అందించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి కార్యాలయం కార్యదర్శి గొట్టిపాటి జనార్ధనరావు, జిల్లా కమిటీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరును కొనసాగించాలి

నరసరావుపేట టౌన్, జనవరి 11 ప్రభాతవార్త :::జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరును కొనసాగించాల్సిందేనని గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే మరియు ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్. షర్మిల రెడ్డి పిలుపు మేరకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును తొలగించటం, పథకంలో ఉన్న ప్రధానమైన ఉద్దేశాలను మార్చడం వంటి చర్యలకు బీజేపీ ప్రభుత్వం పాల్పడటం పట్ల జిల్లా డిసిసి అధ్యక్షులు గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. నియోజకవర్గ ఇన్చార్జిలు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లు బోయపాటి రామాంజనేయులు, మద్దూరి రాధాకృష్ణ, చుక్కా చంద్ర పాల్, నాగేశ్వరావు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎస్.ఎం. బాషా, సత్యనారాయణ, కమ్యూనిస్ట్ రైతు సంఘం నాయకులు గోపాల్, రామారావు, సిలార్, ఎంఐఎం నాయకులు కరిముల్లా పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఐగ్రో తొమ్మిదో వార్షికోత్సవం వేడుకలు

నరసరావుపేట, జనవరి 11 ప్రభాతవార్త:: నరసరావుపేట ఐగ్రో అంతర్జాతీయ పాఠశాల తొమ్మిదవ వార్షికోత్సవం వేడుకలు అట్టహాసంగా జరిగింది. ఏర్పాటు చేసిన వివిద సంస్కృతిక కార్యక్రమాలలో బాల, బాలికలు, చిన్నారులు, ప్రదర్శించిన నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహ కార్యదర్శి వేల్పుల సింహాద్రి యాదవ్, పాఠశాల చైర్మన్ పల్లబోతుల వెంకట్, వైస్ చైర్మన్ పల్లబోతుల మురళి బాబు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అ నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, విచ్చేసి విద్యార్థులను నుద్దేశించి ప్రసంగించారు. ఎస్.కె. జిలాని మాలిక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మీరవలి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కడియాల రమేష్, వేల్పుల శ్రీనివాసరావు, పాఠశాల ప్రిన్సిపల్ దీవి. శేష సాయి,వైస్ ప్రిన్సిపల్ ఎండ్లూరి చంద్ర బాబు, అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది సాయిబాబా, విశ్వనాథ్, సాయి తదితరులు పాల్గొన్నారు.





## నరసరావుపేట మున్సిపాలిటీ పరిస్థితి అధ్వానం: డాక్టర్ గోపిరెడ్డి


నరసరావుపేట, జనవరి11 ప్రభాతవార్త : : నరసరావుపేట మున్సిపాలిటీ చాలా అధ్వాన్నంగా, ఘోరంగా తయారైందని వైసీపీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమంలో భాగంగా ఆదివారం వైసీపీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పట్టణంలోని 4వ వార్డులో పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పరిపాలన సరిగా లేదని, ఎక్కడా చెత్త సేకరణ జరగటం లేదన్నారు. వీధుల్లోనూ, కాల్వల్లోనూ చెత్త పేరుకుపోయి దర్శనమిస్తుం దన్నారు. గతంలో శానిటేషన్ సెక్రటరీ రోజు ఉదయం వచ్చి ఈ శానిటేషన్ గురించి మొత్తం కూడా దగ్గరుండి క్లియర్ చేయించేవారని తెలిపారు. ప్రస్తుతం శానిటేషన్ సెక్రటరీలు ఎక్కడ పని చేయట్లేదని, సచివాలయం సిబ్బంది కనపడట్లేదు. అలాగే ఎమ్మెల్యే ఎడ్ల పందేలు పెట్టి కోటి రూపాయలు కలెక్ట్ చేశారని ఆరోపించారు. డాక్టర్లు, ఎంప్లాయిస్, రియల్ ఎస్టేట్ వెంచర్లను, ఆఖరికి వీఆర్వోలు, ఎంఆర్ఓల నుంచి కూడా వదిలిపెట్టలేదన్నారు. నియోజకవర్గ అడ్మినిస్ట్రేషన్ మీద ఎమ్మెల్యే ఎక్కడా కూడా దృష్టి పెట్టడం లేదన్నారు. దీంతో ఎమ్మెల్యే చెప్పినా అధికారులు వినే పరిస్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీతారామాంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

రొంపిచర్ల జనవరి 11 ప్రభాతవార్త: : పవిత్ర ధనుర్మాసంను పురస్కరించుకుని స్థానిక గాంధీ క్లాత్ మార్కెట్ వద్ద నున్న సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పాల్గొన్నారు. ధర్మ కర్తలు మండవ ఆదినారాయణ రావు కుమారులు సీతారామాంజనేయలు బ్రదర్స్, కపలవాయి విజయకుమార్, అర్చకులు, భక్తులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి దాతల విరాళం



నకరికల్లు,జనవరి 11 ప్రభాతవార్త :: మండలంలోని ఇస్సాపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న మహంకాళి అమ్మవారి ఆలయ నూతన నిర్మాణానికి భక్తులు ఆదివారం విరాళం అందజేశారు. వివరాలను ఆలయ ఈవో నల్లబోతు మాధవి దేవి తెలియజేశారు. నరసరావుపేట వాస్తవ్యులు నూతన ఆలయ నిర్మాణం నిమిత్తం కోవూరు శ్రీనివాసరావు,ధర్మపత్ని రమాదేవి కుమార్తె డాక్టర్ హిమప్రవల్లిక కుమారుడు డాక్టర్ గణేష్ కుమార్ లు 1,00,116/ రూపాయల నగదు ని అందించారు. ఆలయ ఈఓ. నలబోతు మాధవిదేవి దాతలకు అభినందనలు తెలిపారు.

## పట్టాభిరామస్వామి దేవాలయంలో ధనుర్మాస పూజలు



నరసరావుపేట,జనవరి 11 ప్రభాతవార్త :: పట్టాభిరామ స్వామి దేవస్థానంలో ఆదివారం ధనుర్మాస పూజలు అత్యంత = జరిగాయి. ఆలయ ధర్మకర్త, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా తెలియజేశారు. సుబ్బరాయ గుప్తా అనురాధ, రూపేష్ గుప్తా, రామ్ దేవ్ గుప్తా పాల్గొన్నారు

## ప్రజల ఆరోగ్యం కూటమి ప్రభుత్వ బాధ్యత



కారంపూడి, జనవరి 11 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కారంపూడిలో రూ.49 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిలు ఆదివారం శంకుస్థాపన చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు ఆధునిక వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కారంపూడి ప్రాంత ప్రజలకు ఈ ఆరోగ్య కేంద్రం వల్ల ఎంతో మేలు చేకూరుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు, పిల్లలు, వృద్ధులకు సకాలంలో వైద్యసేవలు అందేలా ఈ కేంద్రాన్ని అన్ని సదుపాయాలతో అభివృద్ధి చేస్తామన్నారు. ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, టీడీపీ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భూమి హక్కులు రైతు చేతిలో ఉండాలి: ఎంపీ, ఎమ్మెల్యే

కారంపూడి, జనవరి 11 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఒప్పిచర్లలో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డితో కలిసి రైతులకు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రైతులకు భూహక్కులు స్పష్టంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పాసు పుస్తకాలు రైతుల భూముల భద్రతకు, రుణాల సదుపాయాలు పొందడానికి, వివిధ సంక్షేమ పతకాల ప్రయోజనాలు అందుకోవడానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. రైతు అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ రైతు బలంగా ఉంటేనే రాష్ట్రం బలపడుతుందన్నారు. రైతుల జీవిత స్థాయిని మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతుల భూములకు స్పష్టమైన రికార్డులు ఉండటం భవిష్యత్తులో ఏవైనా సమస్యలు ఎదురుకావడం నుంచి రక్షిస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి డీసీ ఛైర్మన్ పంగులూరి అంజయ్య, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, దుర్గి వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ లింగా బ్రహ్మయ్య, వైస్ ఛైర్మన్ సత్యం, ఎంపీపీ కనకదుర్గ శ్రీనివాసరావు, సర్పంచ్ పుష్పలత శివరావు, జనసేన నాయకుడు బూసా రామంజనేయులు, రాము, సురేష్, లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ పిన్నెల్లి అనంతరామయ్య, పంగులూరి లక్ష్మయ్య, కిలారి పవన్, చిరుమామిళ్ల శ్రీను, బొల్లెడి హరికృష్ణ, పంగులూరి అంజయ్య, కొండపల్లి అప్పారావు, అధికారులు, టీడీపీ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గ్రామీణాభివృద్ధికి నిదర్శనంగా మిర్యాల

కారంపూడి, జనవరి 11 ప్రభాతవార్త: మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆదివారం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డితో కలిసి భారీ జనసందోహం మధ్య అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన సైడ్ డ్రెయిన్లు, రూ.30 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకువస్తూ ప్రారంభించాఉ. అదేవిధంగా రూ.36 లక్షల వ్యయంతో మిర్యాల గ్రామంలో నూతనంగా నిర్మించనున్న హెల్త్ వెల్నెస్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రోడ్లు, కాలువలు, ఆరోగ్య సేవలు వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపరిచి ప్రజల జీవనస్థాయిని పెంచడమే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, టీడీపీ నాయకులు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.



## అభివృద్ధి అంటే విద్యకు ప్రాధాన్యం

కారంపూడి, జనవరి 11 ప్రభాతవార్త: కారంపూడి గురుకుల పాఠశాలలో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిలు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, వీరి భవిష్యత్తు మెరుగుపడేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలతో పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణమే నిజమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గురుకుల పాఠశాల సిబ్బంది, టీడీపీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## నరమాలపాడులో అభివృద్ధి పనులకు శ్రీకారం

కారంపూడి, జనవరి 11 ప్రభాతవార్త: మండల పరిధిలోని నరమాలపాడు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఆదివారం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు ఎంపీ, ఎమ్మెల్యేలు చేశారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో రూ.15 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు, కాలువలను ప్రారంభించారు. రూ.36 లక్షలతో నిర్మించనున్న పీహెచ్‌సీకి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, టీడీపీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఎగువ పల్నాడు అభివృద్ధికి బాటలెయ్యడమే లక్ష్యం
### రూ.230 కోట్లతో అభివృద్ధికి లావు, జూలకంటి శ్రీకారం

కారంపూడి, జనవరి 11 ప్రభాతవార్త: అత్యంత వెనుకబడిన ఎగువ పల్నాడు ప్రాంతాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఉద్ఘాటించారు. ఆదివారం మండల పరిధిలో దాదాపు రూ.230 కోట్ల నిధులతో ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిలు పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యధిక నిధుల కేటాయిస్తోందని, కుప్పంతో సమానంగా అభివృద్ధి చేస్తానని సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీకి కట్టుబడి నిధులు అందజేస్తున్నారని గుర్తు చేశారు. హోరెత్తిన నిధులతో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయన్నారు.



**కారంపూడి మండల పరిధిలో రూ.230 కోట్లతో పనులకు శ్రీకారం:** మండల కేంద్రంలో రూ.49 లక్షలతో సామాజిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి, రూ.50 లక్షలతో గురుకుల పాఠశాలలో అదనపు తరగతి గదులు, రూ.2.30 లక్షల నిధులతో నిర్మించిన మినీ గోకుల షెడ్‌ను ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రారంభించారు. ఒప్పిచర్ల గ్రామంలో రూ.2.30 లక్షలతో నిర్మించిన మినీ గోకుల షెడ్‌ను ప్రారంభించారు. అనంతరం మిర్యాల గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను, కాలువలను ప్రారంభించి, రూ.30 లక్షలతో నిర్మించనున్న పీహెచ్‌సీ కేంద్రానికి భూమిపూజ చేశారు. నరమాలపాడులో రూ.36 లక్షలతో నిర్మించనున్న పీహెచ్‌సీకి, రూ.15 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, కాలువలను ప్రారంభించారు. అలానే రూ.2.30 లక్షలతో నిర్మించిన మినీ గోకుల షెడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కష్టపడితే ఏ రంగంలోనైనా విజయం: యువ పారిశ్రామికవేత్త ,శ్రీశైలం బోర్డు సభ్యులు బీఎస్ఆర్

వినుకొండ,జనవరి11,ప్రభాతవార్త: ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమని క్రమశిక్షణ,కష్టపడే గుణం అలవర్చుకుంటే అనుకున్న ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చు అని యువ పారిశ్రామిక వేత్త,శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యులు బోడేపూడి వెంకట సుబ్బారావు అన్నారు. స్థానిక కారంపూడి రోడ్డులోని గీతాంజలి స్కూల్ గ్రౌండ్స్ నందు జరిగిన ఆ స్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు ముఖ్య అతిథిగా బోడేపూడి వెంకట సుబ్బారావు (బిఎస్ఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఎస్ఆర్ మాట్లాడుతూ గీతాంజలి స్కూల్ 25ఏళ్ళ ప్రస్థానంలో ఎన్నో సవాళ్ళను అధికమించి రాష్ట్రస్థాయి గుర్తింపు సాధించిందన్నారు. విద్యార్థులు విద్యతోపాటు,క్రీడలు,సంస్కృతి సాంప్రదాయలు,నైతిక విలువలు,సామాజిక స్పృహ అలవర్చుకునే విధంగా గీతాంజలి స్కూల్‌లో విద్యాబోధన చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా ఇష్టమైన రంగంలో కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం,ఉపాధ్యాయులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు,బిఎస్ఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు





## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి



వినుకొండ,జనవరి11,ప్రభాతవార్త: స్వాతంత్ర సమరయోధుడు, రేనాటి వీరుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు పట్టణంలో జరిగాయి. స్థానిక నరసరావుపేట రోడ్డులోని వడ్డే ఓబన్న విగ్రహానికి ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు డీసీసీబీ ఛైర్మన్ మక్కెన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జీ.వీ,మక్కెన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన ఇలాంటి మహనీయుల చరిత్రను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వడ్డే ఓబన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు,జనసేన నాయకులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

12-1P8exHMNWJQE 8 VJA_12-1P8exHMNWJQE.qxd 11/Jan/26 11:51 PM Page 1



## హైదరాబాద్‌లో అరైవ్ అలైవ్ కార్యక్రమం

### హాజరుకానున్న సిఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమం సోమవారం హైదరాబాద్‌లో జరగనుంది. యూసుఫ్ గూడలోని కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో మధ్యాహ్నం జరగనున్న కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు. డిజిపి శివధర్‌రెడ్డితోపాటు సిటీ కొత్వాల్ సజ్జనార్ సహా పోలీసు ఉన్నతాధికారులు, అరైవ్ అలైవ్ కార్యక్రమంలో పాలు పంచుకుంటున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఇందులో పాల్గొననున్నారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను కనిష్టస్థాయికి తెచ్చేందుకు పోలీసు శాఖ ఇటీవల ప్రారంభించిన అరైవ్ అలైవ్ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో జరుగుతుందని తెలిపింది. కమిషనరేట్లతోపాటు జిల్లా పోలీసు విభాగాల్లో ఈ కార్యక్రమాన్ని పోలీసులతో పాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు నిర్వహిస్తుండగా ఇందులో విద్యార్థులతో పాటు యువకులు పాలుపంచుకునేలా చేస్తున్నారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమైన మానవ తప్పిదాలు జరగకుండా చూడడం, డ్రంకెన్ డ్రైవింగ్ పూర్తిగా నివారించడం వంటి అంశాలకు ప్రాధాన్యమిస్తున్నారు.

# తలసేమియా రహిత రాష్ట్రంగా తెలంగాణ

### 2035 నాటికి లక్ష్యాన్ని చేరుకోవాలి

### చికిత్స అందించేందుకు మరో 3 సెంటర్ల ఏర్పాటు

### తలసేమియా సమావేశంలో మంత్రి దామోదర రాజనర్సింహ




**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే మొట్ట మొదటి తలసేమియా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. తలసేమియా అండ్ సికిల్‌సెల్ సొసైటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఒక హాస్పిటల్‌లో నిర్వహిస్తున్న ఏసియన్ తలసేమియా కాన్క్లేవ్‌లో మంత్రి ఆదివారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేషెంట్లు, దేశ, విదేశాల నుంచి వచ్చిన డాక్టర్లు, ఇతర నిపుణులను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. తలసేమియా, సికిల్‌సెల్ ఎనీమియా, హీమోఫీలియా వంటి వ్యాధులు కేవలం వైద్యపరమైన నిర్ధారణలు మాత్రమే కావని, అవి బాధిత కుటుంబాలను, సమాజాన్ని జీవితకాలం వెంటాడే తీవ్రమైన సవాళ్లు అని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. రక్తసంబంధీకుల మధ్య వివాహాలు (మేనరికం) చేసుకోవడం వల్ల తల్లిదండ్రుల నుంచి పిల్లలకు ఈ జన్యుపరమైన వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఎక్కువగా ఉందన్నారు. దానిని నివారించడానికి ముందస్తు స్క్రీనింగ్, కౌన్సిలింగ్, సామాజిక అవగాహన కల్పించడమే సరైన మార్గమని, నివారణే అత్యుత్తమ చికిత్స అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ వ్యాధుల నియంత్రణకు, బాధితుల సంక్షేమానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటోందని ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా చికిత్స అందిస్తున్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. తలసేమియా, సికిల్‌సెల్ సొసైటీ సహకారంతో మహబూబ్‌నగర్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో విజయవంతంగా ప్రతి గర్భిణీకి పరీక్షలు చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. తలసేమియా బాధితులకు నిరంతర వైద్య సేవలు అందించేందుకు ఇప్పటికే ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో డే కేర్ సెంటర్లను నిర్వహిస్తున్నామని, త్వరలో ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్‌లలో అదనపు కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో సికిల్‌సెల్ వ్యాధిని గుర్తించేందుకు ఇప్పటివరకు 11 లక్షల మందికి పైగా స్క్రీనింగ్ పూర్తి చేశామని, వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత చికిత్స అందిస్తున్నామని మంత్రి దామోదర తెలిపారు. నిమ్స్ హాస్పిటల్‌లో బోన్ మ్యారో (ట్రాన్స్) ప్లాంటేషన్ వంటి అత్యాధునిక చికిత్సలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. టెస్టులన్నీ ఫ్రీగా చేయిస్తామన్నారు. తెలంగాణ హెల్త్ విజన్ 2047లో భాగంగా అందరికీ అందుబాటులో మెరుగైన వైద్యాన్ని అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి అన్నారు. 10 లక్షల వరకు నగదు రహిత చికిత్స అందిస్తూ పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని గుర్తుచేశారు. టీ-డయాగ్నోస్టిక్ ద్వారా ఉచిత పరీక్షలు చేయిస్తున్నామన్నారు. తలసేమియా, సికిల్‌సెల్, హిమోఫీలియా పేషెంట్లకు అవసరమైన అన్ని రకాల పరీక్షలను డయాగ్నోస్టిక్ సెంటర్లలో ఉచితంగా చేయిస్తున్నామన్నారు. ప్రభుత్వం, వైద్య నిపుణులు, స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా పనిచేసి మిషన్ తలసేమియా ఫ్రీ తెలంగాణ లక్ష్యాన్ని సాకారం చేసుకుందామని మంత్రి పిలుపునిచ్చారు. దేశంలోనే తలసేమియా పేషెంట్లు లేని తొలి రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుదామన్నారు. తలసేమియా, సికిల్ సెల్ పేషెంట్లు అందరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి దామోదర్ రాజనర్సింహ హామీ ఇచ్చారు.

## మహిళా ఐఎఎస్ అధికారిపై అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నాం

### టిజిఒ కేంద్ర సంఘం

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బాధ్యతాయుతమైన విధుల్లో ఉన్న ఒక మహిళా ఐఎఎస్ అధికారిపై ఇటీవల కొన్ని మీడియా సంస్థలు, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న కథనాలను తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం (టిజిఓ) తీవ్రంగా ఖండించింది. సదరు అధికారిణి వ్యక్తిత్వాన్ని హననం చేసేలా, ఆమె గౌరవానికి, పరువుకు భంగం కలిగించేలా ఉన్న ఈ కథనాలు అత్యంత దురదృష్టకరమని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి [illegible] నిజానిజాలు నిర్ధారించుకోకుండా, కేవలం సంచలనం కోసం ఒక మహిళా అధికారిపై ఇటువంటి అసత్య ప్రచారాలు చేయడం అప్రజాస్వామికమని ఆవేదన వ్యక్తంచేశారు. కథనాలు సదరు అధికారి మనోధైర్యాన్ని దెబ్బతీయడమే కాకుండా, విధి నిర్వహణలో ఉన్న అధికారులందరిపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతా యన్నారు. ఇటువంటి తప్పుడు కథనాలను ప్రసారం చేసిన మీడియా సంస్థలు తక్షణమే బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న ఆదిలాబాద్ ఎంపి గొడం నగేష్

## ఆదివాసీల ఆత్మబంధువులు హైమన్ డార్ఫ్‌జెట్టి ఎలిజిబెత్ దంపతులు

### ఆదిలాబాద్ ఎంపి గొడం నగేష్

**ఆసిఫాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** ఆదివాసీల ఆత్మబంధువులు ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ జెట్టి ఎలిజిబెత్ దంపతులని ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యుడు గొడం నగేష్ అన్నారు. ఆదివారం ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ జెట్టి ఎలిజిబెత్ దంపతుల 39వ వర్ధంతి సందర్భంగా జిల్లాలోని జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఎస్పి నితికా పంత్, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్, ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు, గిరిజన సంఘాల నాయకులతో కలిసి ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ జెట్టి ఎలిజిబెత్, కొమురం భీం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ ఎంపీ మాట్లాడుతూ మార్లవాయి ఎంతో చారిత్రాత్మక ప్రాంతమన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఈ ప్రాంతం వారు విద్య, ఉద్యోగ రంగాలలో రాణించాలని, గిరిజనుల అభివృద్ధికి అందరం కలిసికట్టుగా కృషి చేస్తామని తెలిపారు. ఎలాంటి సౌకర్యాలు లేని రోజులలో ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ జెట్టి ఎలిజిబెత్ దంపతులు ఈ ప్రాంతంలో తిరిగి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఒకే నివేదిక తయారుచేసి ఈ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ జెట్టి ఎలిజిబెత్ దంపతులు స్వాతంత్రం రాకముందే ఈ ప్రాంతంలో పర్యటించి గిరిజనులతో మమేకమై ఆదివాసీల చైతన్యం కోసం కృషి చేశారని, హైమన్ మానవ పరిణామ పర్యావరణవేత్త, గొప్ప శాస్త్రవేత్త అని తెలిపారు. ఈ ప్రాంత సమస్యలను గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేశారని, వీరి స్ఫూర్తితో గిరిజనుల అభివృద్ధికి కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైనూర్, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు విశ్వనాథ్, ఇరుకుల్ల మంగ, డిసిసి అధ్యక్షురాలు సుగుణ, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్యాం నాయక్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, మార్లవాయి సర్పంచ్ కనక ప్రభావతి, రాజ్ గోండ్ సేవా సమితి ప్రతినిధి సిడాం అర్జు, రాయి సెంటర్ జిల్లా మేడి కుర్సింగ మోతిరామ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్‌లో రూ.60 కోట్లతో 33 /11 కె.వి సబ్‌స్టేషన్ పనులకు శంకుస్థాపన

### పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జనవరి 11:** నిజామాబాద్ నగర అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తూ మరో కీలక ముందడుగు వేసింది. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ల సమగ్ర అభి వృద్ధి లక్ష్యంగా రూ. 60 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 33/11 కె.వి సబ స్టేషన్ పనులకు శంకు స్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..ప్రతి డివిజన్‌కు కోటి రూపాయల చొప్పున నిధులు కేటాయించి నిజామాబాద్ నగర రూపురేఖలను పూర్తిగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 33/11 కె.వి సబ్‌స్టేషన్ ఏర్పాటు ద్వారా నిజామాబాద్ పట్టణంలో లో వోల్టేజ్ సమస్యలు పూర్తిగా తొలగి, నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ఇది వాణిజ్య, పారిశ్రామిక అభివృద్ధికి కూడా దోహద పడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిజామాబాద్ నగరానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసిందని చెప్పారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం వెనుకడుగు వేయదని టీపీసీసీ చీఫ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిజామాబాద్ పట్టణంలో సీఎం సహాయ నిధి (దిలీళిసీ) చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తున్నామని అన్నారు సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరిస్తున్నామని తెలిపారు.



నిజామాబాద్‌లో ఆదివారం నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో పిసిసి చీఫ్ మహేశ్

# సెప్టెంబరు 4 నుంచి 32వ జాతీయ ఐఎస్‌ఒఐ కాన్ఫరెన్స్

### కాన్ఫరెన్స్ బ్రోచర్‌ను ఆవిష్కరించిన సిఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సెప్టెంబర్ 4 నుంచి 6 వరకు 32వ జాతీయ స్థాయి ఇండియన్ సొసైటీ ఆఫ్ ఓరల్ ఇంప్లాంటాలజిస్ట్స్ (ఐఎస్‌వోఐ-2026) కాన్ఫరెన్స్ జరగనుంది. ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. త సందర్భంగా ముఖ్య మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి వైద్య, దంత వైద్య సదస్సులు నిర్వహించబడటం రాష్ట్రానికి గర్వకారణ మన్నారు. డిజిటల్ యుగానికి అనుగుణంగా రెజినరేట్, రీస్టోర్, రీహాబిలిటేట్ థీమ్‌తో నిర్వహించనున్న ఈ కాన్ఫరెన్స్, ఓరల్ ఇంప్లాంటాలజీ రంగంలో నూతన సాం కేతిక పరిజ్ఞానం, పరిశోధనలు, ఆధునిక చికిత్సా విధానాలను దేశ వ్యాప్తంగా దంత వైద్యులకు చేరువ చేస్తుందని పేర్కొన్నారు. సీనియర్ డెంటల్ సర్జన్ డాక్టర్ సి.శరత్‌బాబు, కాన్ఫరెన్స్ అఫిషియల్ స్పోక్స్ పర్సన్ మాట్లాడుతూ ఐఎస్ వోఐ-2026 కాన్ఫరెన్స్ ద్వారా డిజిటల్ ఇంప్లాంటాలజీ, అడ్వాన్స్‌డ్ రీజనరేటివ్ టెక్నిక్స్, ప్రిసిషన్‌బేస్డ్ రిస్టోరేటివ్ సొల్యూషన్స్‌పై లోతైన అవగాహన కల్పించడమే కాన్ఫరెన్స్ ప్రధాన లక్ష్యమన్నారు. దేశ, విదేశాల నుంచి వచ్చే ప్రముఖ నిపుణులతో జ్ఞాన మార్పిడి జరగడం వల్ల యువ దంత వైద్యులకు ఇది అరుదైన అవకాశంగా నిలవనుందన్నారు. ఐఎస్‌వోఐ-2026 ఆర్గనైజింగ్ ఛైర్మన్ డాక్టర్ విజయ శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ పద్మరాయలు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఓరల్ ఇంప్లాంటాలజీ రంగంలో ఉన్న తాజా పరిజ్ఞానం, క్లినికల్ నైపుణ్యాలు, పరిశోధన ఫలితాలను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ కాన్ఫరెన్స్ ముఖ్య ఉద్దేశమన్నారు. హైదరాబాద్‌లో ఈ స్థాయి జాతీయ సదస్సు నిర్వహించబడటం దంత వైద్య అకడమిక్ రంగానికి మరింత బలాన్నిస్తుందన్నారు. సెప్టెంబర్ 4 నుంచి 6 వరకు హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీ వేదికగా జరగనున్న ఈ జాతీయ సదస్సుకు దేశ, విదేశాల నుంచి ప్రముఖ ఓరల్ ఇంప్లాంటాలజిస్టులు, అకడమిషియన్లు, పరిశోధకులు హాజరుకానున్నట్టు తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాద్ నగరం మరోసారి దేశంలోని ప్రముఖ దంత వైద్య అకడమిక్ హబ్‌గా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటుందని నిర్వాహకులు స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో జాతీయ విద్యావిధానం అమలు చేయాలి

### పెండింగ్‌లో ఉన్న డిఎలను వెంటనే ప్రకటించాలి

### తపస్ నూతన రాష్ట్ర కార్యవర్గం తీర్మానం

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జాతీయ విద్యా విధానం (ఎన్ఈపి)ని అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) డిమాండ్ చేసింది. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న డిఏలను వెంటనే ప్రకటించాలని నూతన కార్యవర్గం డిమాండ్ చేసింది. 2025-28 సంవత్సరాలకు సంబంధించిన నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు.

సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక సమావేశం ఆదివారం అబిడ్స్‌లోని ఒక ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలో జరిగింది. ఈ సమావేశంలో 2025-28 సంవత్సరాల కాల పరిధికి తపస్ నూతన రాష్ట్ర అధ్యక్షులుగా వోడ్నాల రాజశేఖర్ (జగిత్యాల), రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తెల్కల పల్లి పెంటయ్య (యాదాద్రి)లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించినట్టు కొత్తగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జాతీయ విద్యా విధానం అమలుపరచాలని, పెండింగ్లో ఉన్న పిఆర్సి డిఏలను వెంటనే ప్రకటించాలని, పిఆర్సి కమిటీ నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు పరచాలని తీర్మానం చేసినట్టు తెలిపారు. అలాగే. విద్యారంగంలోని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని సమావేశం తీర్మానించిందని తెలిపారు. సమావేశంలో ఏబిఆర్ఎస్‌యం జాతీయ సంఘటన మంత్రి మహేంద్ర కపూర్, ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యవాహ కాచం రమేష్, పూర్వ తపస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హనుమంత్ రావు, నవాత్ సురేషపాల్గొనగా..ఎన్నికల అధికారులుగా పాలేటి వెంకట్ రావు, అయిలినేనినరేందర్ రావు వ్యవహరించారని తెలిపారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు ఓబన్న విగ్రహాన్ని ప్రతిష్ఠించాలి: జాజుల




ఓబన్న చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, పిట్ల శ్రీధర్, గుజ్జ కృష్ణ, ఏడుకొండలు, వేముల భరత్, వల్లపు శివకుమార్ తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), జనవరి 11, ప్రభాతవార్త:** ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, అణగారిన ప్రజల సంక్షేమం కోసం ఎంతో కృషి చేసిన వడ్డె ఓబన్న విగ్రహాన్ని రాష్ట్ర రాజధాని నగరంలో ప్రతిష్టించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షుడు పిట్ల శ్రీధర్ ప్రభుత్వాన్ని కోరారు.

ఈ మేరకు జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన ఓబన్న 219 జయంతి ఉత్సవంలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. వడ్డెరులకు జనాభా ప్రాతిపదిక రాజకీయాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని, నామినేటేడ్ పదవుల్లో, రాజ్యాధికారంలో వాటా ఇవ్వాలని, ఆర్థికంగా ఎదగటానికి ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే మైనింగ్, కాంట్రాక్ట్ పనుల్లో ఖచ్చితంగా 20 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని, వడ్డెర బంధు పథకాన్ని ప్రారంభిం చాలని, సంచార జాతుల్లో ఉన్న వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వారు కోరారు.ల ఈ జయంతి సభలో సంఘం గౌరవ అధ్యక్షుడు రూపని లోక్‌నాథం, యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు వేముల భరత్, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లపు శివకుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బోదాస్ రవి, మహిళా విభాగం అధ్యక్షురాలు మక్కల ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు వారి ఓబన్న చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



ఆదివారం బాలంరాయి లీ ప్యాలెస్‌లో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

## సికిందరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసే వరకు ఉద్యమిస్తాం

### ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

**హైదరాబాద్ (కంటోన్మెంట్), జనవరి 11, ప్రభాతవార్త:** 220 సంవత్సరాల చరిత్ర కలిగిన సికిందరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసే వరకు పోరాటం ఆపేది లేదని, అవసరమైతే ఆమరణ నిరాహారదీక్ష కూడా చేపడ తామని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ హెచ్చరించారు. సికిందరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం బాలంరాయిలోని లీ ప్యాలెస్‌లో లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన సికిందరాబాద్ పేరును అస్తిత్వాన్ని దెబ్బతీయాలని సిఎం రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ నెల 17న 10 వేల మందితో సికిందరాబాద్ స్టేషన్ నుంచి ప్యారడైజ్ ఎంజీ రోడ్డులోని గాంధీ విగ్రహం వరకు నల్ల బ్యాడ్జిలు ధరించి జెండాలతో శాంతి ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే అమరణ నిరాహారదీక్ష చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవన్, బేరేజెస్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్, తలసాని సాయికిరణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నైవేలి లిగ్నైట్‌కు స్కోచ్ గోల్డ్ అవార్డు

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** అత్యుత్తమ ఆర్థిక పనితీరుకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎల్‌సి ఇండియా లిమిటెడ్) ప్రతిష్టాత్మక స్కోచ్ గోల్డ్ అవార్డుకు ఎంపికైంది. న్యూఢిల్లీలోని ఇండియా హాబిటాట్ సెంటర్‌లో వికసిత్ భారత్ అనే థీమ్‌తో జరిగిన 105వ స్కోచ్ సమ్మిట్‌లో ఈ స్కోచ్ గోల్డ్ అవార్డును ప్రదానం చేసింది. ఎన్ఎల్‌సిఐఎల్ బలమైన ఆర్థిక ప్రాథమికాలు, వివేకవంతమైన ఆర్థిక నిర్వహణ, కార్యాచరణ సామర్థ్యం, వాటాదారుల కోసం స్థిరమైన విలువ సృష్టిని గుర్తిస్తూ ఈ అవార్డుకు ఎంపిక చేసింది. క్రమశిక్షణతో కూడిన మూలధన కేటాయింపు, వ్యయ ఆప్టిమైజేషన్, బలమైన పాలన విధానాలు, స్థిరమైన కార్యాచరణ శ్రేష్ఠత ద్వారా ఆర్థిక స్థితిస్థాపకతను ప్రదర్శించింది. ఈ అవార్డు ఎన్ఎల్‌సి సంస్థ పారదర్శకత, జవాబుదారీతనం మరియు దీర్ఘకాలిక స్థిరమైన వృద్ధికి నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఈ సందర్భంగా ఎన్ఎల్‌సిఐఎల్ సిఎండి మోటుపల్లి ప్రసన్న కుమార్ మాట్లా డుతూ ప్రతిష్టాత్మక గుర్తింపు మొత్తం ఎన్ఎల్‌సి ఇండియా లిమి టెడ్ కుటుంబం సమష్టి కృషికి నిదర్శనమన్నారు. ఈ అవార్డును నేను మా ఉద్యోగులకు అంకితం చేస్తున్నాని ప్రకటించారు. వారి అచం చలమైన నిబద్ధత, వృత్తి నైపుణ్యం, సమగ్రత సంస్థకు ఆర్థిక బలం తోపాటు, కార్యాచరణ పనితీరుకు వెన్నెముకగా నిలుస్తాయన్నారు. పున రుత్పాదక ఇంధనం, పర్యావరణపరంగా స్థిరమైన కార్యకలాపాల వైపు దాని వ్యూహాత్మక పరివర్తనను ముందుకు తీసుకువెళుతుందని పేర్కొన్నారు.

## రూ.2,273 కోట్లతో వ్యవసాయ ప్రతిపాదనలు

### కేంద్రానికి రాష్ట్ర సర్కార్ నివేదిక

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** కేంద్రం అమలు చేస్తున్న వ్యవసాయ, సంక్షేమ పథకాల ద్వారా తెలంగాణకు రూ.2,273 కోట్ల మేర నిధులు రాబట్టాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. తద్వారా కేంద్రం నుండి వీలైనన్ని ఎక్కువ నిధులు రాబట్టడంపై రాష్ట్ర సర్కార్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకంపై ప్రత్యేక శ్రద్ధపెట్టిన వ్యవసాయ శాఖ ఇందుకు 2,273 కోట్ల రూపాయలతో రూపొందించిన ప్రతిపాదనలను కేంద్రానికి సమర్పించింది.

కాగా రాష్ట్రాలు తమ స్థానిక అవసరాలకు అనుగుణంగా వ్యవసాయ ప్రణాళికలు రూపొందించటానికి కేంద్ర ప్రభుత్వం సౌలభ్యం కల్పిస్తోంది. రాష్ట్రాలు తయారు చేసిన సంబంధిత ప్రాజెక్టులకు ఆమోదముద్ర వేసి 60:40 నిష్పత్తిలో నిధులు మంజూరు చేస్తోంది.

గత ప్రభుత్వ హయాంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలు అతంత మాత్రంగా ఉండటంతో తెలంగాణలో ఈ పథకం అమలు నిలిచిపోయింది.

2015-16 నుండి ఈ పథకం యొక్క నిధుల సరళిని కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య 60:40 నిష్పత్తిలో మార్చారు. ఈశాన్య రాష్ట్రాలు, హిమాలయ రాష్ట్రాలకు 90:10 నిష్పత్తిలో నిధులు కేటాయిస్తారు.

# పెన్షనర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల జెఎసి ప్రధాన సలహాదారు ప్రొ. కె.కోదండరాం

**హైదరాబాద్ (నాంపల్లి), జనవరి 11, ప్రభాతవార్త:** పెన్షనర్ల సమస్యలను ప్రతీసారి ప్రభుత్వానికి విన్నవించుకోవాల్సి వస్తుందని, ఉద్యోగులంతా ఐక్యంగా ఉంటూ సమస్యలను పరిష్కరించు కోవాల్సిన సమయం ఆసన్నమైందని తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల జెఏసి ప్రధాన సలహాదారు ప్రొఫెసర్ కె.కోదండరాం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇవ్వాల్సిన డి.ఎ/డి.ఆర్ 6 వాయిదాలను విడుదల చేయాల్సిన, పిఆర్‌సి కూడా ప్రకటించాల్సిన అవసరముందని ఆయన అన్నారు. ఇంటర్మీడియట్ బోర్డు విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం 18వ సర్వసభ్య సమావేశం సి.మనోహర్‌రెడ్డి అధ్యక్షతన జరుగగా ప్రత్యేక అతిథులుగా ప్రొఫెసర్ కె.కోదండరాం, జెఏసి ఛైర్మన్ కె.లక్ష్మయ్య, కోఛైర్మన్ ఎ.పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి టి.సత్యనారాయణలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ ముఖ్యంగా పెన్షనర్లకు ఆరోగ్య పథకం ఈహెచ్ఎస్ అమలు చేయకపోవడం వల్ల ఆస్పత్రి బిల్లులు, ఇతరత్రా కారణాల వల్ల చనిపోతున్నారని, ఇప్ప టికైనా ప్రభుత్వం మార్చి 2024 తర్వాత రిటైరైన వారందరికీ వెంటనే రావాల్సిన పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లించాలని కోరారు. ఇంటర్ బోర్డు విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు జెఏసి పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఛైర్మన్ లక్ష్మయ్య పెన్షనర్లకు రావాల్సిన 6 బకాయిల డి.ఆర్.లు, ఈహెచ్ఎస్‌ను తప్పనిసరిగా త్వరలో ప్రకటిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తపరుస్తూ సమస్యల సాధనకై అనేక పోరాటాలు చేస్తున్నామని తెలిపారు. ప్రధాన కార్యదర్శి టి.సత్య నారా యణ మాట్లాడుతూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో పెన్షనర్ల సమస్యలను వివరించారు.

ఈ సమావేశంలో 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న 18మంది పెన్షనర్లను, 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ముగ్గురు పెన్షనర్లను ఘనంగా సన్మానించారు.





సమావేశంలో మాట్లాడుతున్న కోదండరాం, లక్ష్మయ్య, పుల్లయ్య, సత్యనారాయణ తదితరులు

## నాటకరంగమే ఊపిరిగా జీవించిన గొప్ప రంగస్థలనటుడు ముట్నూరి కామేశ్వరరావు

### ప్రభుత్వ మాజీ సలహాదారు డా. కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జనవరి 11, ప్రభాతవార్త :** వృత్తిరీత్యా కెనరా బ్యాంకులో ఎజిఎంగా పనిచేసి ఉద్యోగవిరమణ చేసినా ఎంతో ఆసక్తితో ప్రవృత్తిగా 33 యేళ్లుగా నాటకరంగమే ఊపిరిగా, నాటకరంగ సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా జీవించి మహోన్నత రంగస్థల నటుడు ముట్నూరి కామేశ్వరరావు అని ప్రభుత్వ మాజీ సలహాదారు డా. కె.వి. రమణాచారి అన్నారు. బ్యాంకులో సేవలందిస్తూ కూడా తోటి ఉద్యోగులను ప్రోత్సహిస్తూ ఎన్నో నాటకాలు వేయడం, వేయించడంలో పాటుపడ్డారని వివరించారు. మూడు దశాబ్దాలుగా సుప్రసిద్ధ రంగస్థల సంస్థ రస రంజని మాజీ ప్రధానకార్యదర్శిగా, ప్రస్తుత ఉపాధ్యక్షుడుగా తెలుగు నాటకరంగం అభివృద్ధికి అవిశ్రాంతంగా అహర్నిశలు పాటుపడుతున్న కామేశ్వరరావు ఆదివారం మధ్యాహ్నం నగరంలోని పద్మారావునగర్‌లో సహోదరుడి గృహంలో కాలధర్మం చేయడం చాలా బాధాకరమని వాపోయారు. కామేశ్వరరావు మృతికి యావత్ రసరంజని కార్యదర్శి కె.నటరాజ్ తదితర కార్యవర్గం అశృతప్త నయనాలతో ప్రగాఢ సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. 1948లో కృష్ణాజిల్లాలో జన్మించిన కామేశ్వరరావు వరంగల్‌లో ఎంఎ పట్టాపొందారు. ఆయన వయస్సు 77 సంవత్సరాలు. కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతున్నారు. ఆయనకు కుమార్తె, ఇద్దరు కుమార్తెలు ముగ్గురు మనువలు, మనవరాళ్లు అంతా ప్రస్తుతం అమె రికాలో ఉన్నారు. ముట్నూరి కామేశ్వరరావు మృతికి పలువురు ప్రముఖులు, రంగస్థల నటులు, సాంకేతిక వర్గం, సాంస్కృతిక సంస్థల అధిపతులు తీవ్రసంతాపం తెలియజేశారు.



ముట్నూరి కామేశ్వరరావు

# రష్యాపై సైనిక చర్య ఆలోచన లేదు

## వెనెజులాలో చమురు కంపెనీలకు రక్షణ : ట్రంప్



**వాషింగ్టన్, జనవరి 11:** వెనిజులాలో రష్యా, చైనా ఉనికిని తాము ఏమాత్రం సహించబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. వెనిజులా నేత మదురో మాదిరిగానే రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను కూడా భవిష్యత్తులో బంధించేందుకు అమెరికా సైనిక చర్యలకు దిగుతుందా? అని విలేకరులు ప్రశ్నించగా ఎన్నో యేళ్లుగా తనకు పుతిన్‌తో మంచి స్నేహ సంబంధాలు ఉన్నాయని తెలిపారు. పుతిన్‌ను బంధించేందుకు లేదా రష్యాపై సైనిక చర్యలకు దిగే ఆలోచన తనకు లేదని తేల్చి చెప్పారు. అయితే ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపు దిశగా రష్యాపై రాజకీయ, దౌత్యపరమైన ఒత్తిడి మాత్రం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. నోబెల్ శాంతి పురస్కారం అందుకునేందుకు తనకంటే అర్హుడు చరిత్రలోనే ఎవరూ లేరని ట్రంప్ వ్యాఖ్యానించారు. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఏమీ చేయలేకపోయినా ఆ గౌరవం దక్కిందని అసహనం వ్యక్తం చేశారు. వెనిజులాలో చమురు నిల్వల ప్రణాళికలపై చర్చించేందుకు చమురు, సహజవాయువు సంస్థలకు చెందిన ప్రతినిధులతో శ్వేతసౌధంలో ట్రంప్ శుక్రవారం భేటీ అయ్యారు. వెనిజులా ప్రతిపక్ష నేత మరియా కొరినా మచాడో అమెరికాలో పర్యటించనున్న నేపథ్యంలో నోబెల్‌పై ట్రంప్ మరోసారి ప్రస్తావించారు. వెనిజులాలో పెట్టుబడులు పెట్టే చమురు కంపెనీలకు పూర్తి రక్షణ కల్పిస్తామని ట్రంప్ హామీ ఇచ్చారు. 'మీరు ఇప్పుడు నేరుగా అమెరికాతో ఒప్పందం కుదుర్చుకున్నారు. వెనిజులాతో కాదు. మీకు అక్కడ పూర్తి రక్షణ, భద్రత ఉంటుంది. మీరు వెనిజులాతో సంబంధం కలిగి ఉండాలని మేం కోరుకోవడం లేదు' అని పేర్కొన్నారు.

## డొనాల్డ్ ట్రంప్ హింట్‌తో ఇజ్రాయెల్ హైఅలర్ట్

### సమావేశమైన ఇరాన్ పార్లమెంట్

**టెహ్రాన్, జనవరి 11:** ఇరాన్‌లో కొన్ని రోజులుగా జరుగుతున్న నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు చేసిన పోస్టుపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. తమపై అమెరికా దాడిచేస్తే.. ఆ దేశంతోపాటు ఇజ్రాయెల్ తమ లక్ష్యాలుగా మారతాయని హెచ్చరించింది. ఈ పరిణామాల వేళ ఇజ్రాయెల్ ప్రభుత్వం అత్యంత అప్రమత్తత వ్యవహరిస్తోంది. ఇరాన్ కరెన్సీ రియాల్ విలువ దారుణంగా పడిపోవడం, జీవన వ్యయాలు పెరగడం వంటి సమస్యలపై డిసెంబరు 28 నుంచి ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలియజేస్తున్నారు. ఇంటర్నెట్ సేవలపై నిషేధం కొనసాగుతోంది. ఈ క్రమంలో ట్రంప్.. 'ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా ఇరాన్ స్వేచ్ఛ కోసం ఎదురుచూస్తోంది. వారికి సహాయం చేయడానికి అమెరికా సిద్ధంగా ఉంది' అని నిరసనకారులకు మద్దతుగా పోస్టు పెట్టి కలకలం రేపారు. తాజా పరిణామాల వేళ ఇరాన్ పార్లమెంట్ సమావేశమైంది. ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితులపై చట్టసభ సభ్యులు చర్చించారు. ఈ క్రమంలో ఇరాన్ పార్లమెంట్ స్పీకర్.. అమెరికా, ఇజ్రాయెల్‌లకు హెచ్చరికలు చేశారు. సభలో పలువురు అమెరికాకు వ్యతిరేకంగా, తమ సుప్రీం లీడర్ ఖమేనీకి అనుకూలంగా నినాదాలు చేశారు. మరోవైపు ట్రంప్ పోస్టు నేపథ్యంలో... ఇజ్రాయెల్ అప్రమత్తమైంది. ఇరాన్ మద్దతు ఉన్న హమాస్ మిలిటెంట్లు 2023లో ఈ దేశంపై దాడులకు తెగబడ్డారు, అలాగే మరో గ్రూప్ హెచ్‌బొల్లాతోనూ పోరాడిన సంగతి తెలిసిందే.

## నిరసనకారులంతా దేవుని శత్రువులే!

### కఠిన చర్యలకు ఉపక్రమించిన ఇరాన్

**టెహ్రాన్, జనవరి 11:** ఇరాన్‌లో ఇస్లామిక్ పాలనకు వ్యతిరేకంగా కొనసాగుతున్న నిరసనలు తీవ్రరూపం దాల్చాయి. ఇంటర్నెట్ షట్‌డౌన్, కఠినమైన అణచివేత చర్యలు ఉన్నప్పటికీ ఆందోళనకారులు వెనక్కి తగ్గడం లేదు. ఇరాన్ ప్రభుత్వం నిరసనకారులపై యుద్ధం ప్రకటించినట్లయింది. నిరసనకారులను ఏమాత్రం ఉపేక్షించవద్దని, వారిపై కఠినమైన అభియోగాలు మోపాలని ఇరాన్ అటార్నీ జనరల్ మహ్మద్ మొవాహెదీ ఆజాద్ ప్రాసిక్యూటర్లను ఆదేశించారు. నిరసనల్లో పాల్గొన్న వారే కాకుండా, వారికి సహాయం చేసే వారిని కూడా మొహారెబ్ (దేవుడి శత్రువులు) గా పరిగణిస్తామని, దీనికి ఇరాన్ చట్టాల ప్రకారం మరణశిక్ష పడే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. మరోవైపు, సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ కూడా నిరసనలను విదేశీ కుట్రగా అభివర్ణిస్తూ అణచివేతకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నిరసనల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. అమెరికా పరిస్థితిని నిశితంగా గమనిస్తోంది. శాంతియుత నిరసనకారులను చంపితే తీవ్ర పరిణామాలు ఉంటాచని ట్రంప్ హెచ్చరించారు. మరోవైపు బహిష్కృత యువరాజు రెజా పహ్లావి కూడా శని, ఆదివారాల్లో పెద్ద ఎత్తున వీధుల్లోకి రావాలని, ప్రభుత్వ ఆర్థిక మూలాలను దెబ్బతీయడానికి సమ్మెలు చేపట్టాలని ఇరాన్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఇరాన్ ప్రపంచంతో సంబంధాలు లేకుండా డిజిటల్ చీకట్లో ఉంది. గురువారం నుంచే ఇంటర్నెట్, ఫోన్ సౌకర్యాలను ప్రభుత్వం నిలిపివేసింది. ఈ ముసుగులో భద్రతా దళాలు భారీగా హింసకు పాల్పడే అవకాశం ఉందని మానవ హక్కుల సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే ఆస్ట్రియన్, టర్కిష్ వంటి విదేశీ విమాన సంస్థలు ఇరాన్‌కు తమ విమాన సర్వీసులను రద్దు చేసుకున్నాయి.

## సామూహిక తిరుగుబాటు చేయండి!

### ఇరాన్ ప్రవాస యువరాజు రెజా పహ్లావీ పిలుపు

**టెహ్రాన్, జనవరి 11:** దేశవ్యాప్తంగా సామూహిక తిరుగుబాటు చేయాలని ఇరాన్ ప్రవాస యువరాజు రెజా పహ్లావీ ఇరాన్ ప్రజలకు పిలుపునిచ్చారు. సిటీ సెంటర్లను ముట్టడించాలని, ఆర్థిక వ్యవస్థలోని కీలక రంగాల్లో సమ్మెలు చేయాలని కోరారు. ఇస్లామిక్ రిపబ్లిక్‌ను పతనం చేయడానికి వీధుల్లో నిరసనలు చేపట్టాలన్నారు. "ద్రోహి, క్రిమినల్ అయిన ఇస్లామిక్ రిపబ్లిక్ నేత బెదిరింపులకు దీటైన సమాధానం మీరంతా వీధుల్లోకి పెద్ద ఎత్తున రావడమే అని వారి నిరసనలను ప్రశంసించారు. ఈ నిరసనలు చూసిన తర్వాత సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ భయంతో వణికిపోతున్నారన్నారు. ఇకపై నిరసనలు మరింత సునిశిత లక్ష్యంతో, విధ్వంసకరంగా జరగాలన్నారు. రవాణా, చమురు, గ్యాస్, ఎనర్జీ సహా ముఖ్యమైన రంగాల్లోని ఉద్యోగులు, కార్మికులు దేశవ్యాప్తంగా సమ్మెను ప్రారంభించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీయడం వల్ల అసమ్మతిని అణచివేసే సామర్థ్యాన్ని ప్రభుత్వం కోల్పోతుందని చెప్పారు. వారాంతంలో మళ్లీ నిరసనలు చేపట్టాలని కోరారు. తాను కూడా స్వస్థలానికి తిరిగి రావడానికి సిద్ధమవుతున్నట్లు తెలిపారు. జాతీయ విప్లవ విజయోత్సవ సమయానికి మీ పక్కనే ఉండే విధంగా వస్తానన్నారు. ఇరాన్‌లో రెండు వారాల నుంచి నిరసనలు జరుగుతున్న నేపథ్యంలో పహ్లావీ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఇరాన్ సంక్షోభంపై పహ్లావీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జోక్యాన్ని కోరారు. ఇరాన్‌లో రాజకీయ, ఆర్థిక మార్పుల డిమాండ్‌తో జరుగుతున్న నిరసనలు హింసాత్మకంగా మారుతున్నాయి. దేశాధినేత అయతొల్లా ఖమేనీకి వ్యతిరేకంగా జరుగుతున్న ఈ నిరసనల్లో వందలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. టెహ్రాన్‌లోని ఆరు దవాఖానల్లో దాదాపు 217 మంది మరణించారని ఓ వైద్యుడు తెలిపారు. ఉత్తర టెహ్రాన్ పోలీస్ స్టేషన్ వెలుపల నిరసనకారులపై భద్రతా దళాల కాల్పుల్లో 40 మంది మరణించినట్లు ఆయన తెలిపారు. ఇరాన్‌లో ప్రజల ఉద్యమాల ప్రభావం భారత దేశం నుంచి ఎగుమతి అవుతున్న బాస్మతి బియ్యంపై పడింది. ఇరాన్‌కు ఎగుమతి చేయాల్సిన సుమారు రూ.2 వేలకోట్ల విలువైన ప్రీమియం బాస్మతి బియ్యం భారత గోదాముల్లో నిలిచిపోయాయి. ఇరాన్ స్పష్టమైన హామీ ఇస్తేనే వీటిని ఎగుమతి చేస్తారు. మన దేశంలో పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో బాస్మతి బియ్యం ఎక్కువగా పండుతాయి. డాలర్‌తో ఇరాన్ కరెన్సీ రియాల్ విలువ తీవ్రంగా పతనమైంది. మన దేశం నుంచి బాస్మతి బియ్యాన్ని అత్యధికంగా దిగుమతి చేసుకునే దేశం ఇరాన్. ఏటా దాదాపు 12 లక్షల టన్నుల బియ్యాన్ని ఇరాన్ దిగుమతి చేసుకుంటుంది. వీటి విలువ సుమారు రూ.12,000 కోట్లు. ఇరాన్ ప్రభుత్వంపై ఉద్యమిస్తున్న నిరసనకారులు వినూత్న రీతుల్లో తమ నిరసనను తెలియజేస్తున్నారు. మహిళలు సిగరెట్లు తాగుతూ, ఇరాన్ అధినేత అయతొల్లా ఖమేనీ ఫొటోలను కాల్చేస్తున్నారు. ఈ ఫొటోలు, వీడియోలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేస్తున్నారు. ఇరాన్‌లో 1989 నుంచి కొనసాగుతున్న ఖమేనీ పాలనలో మహిళలపై తీవ్రమైన ఆంక్షలను అమలు చేశారు. సంప్రదాయాలను పాటించని మహిళలను నిర్బంధించి, హింసించారు. దీంతో ప్రజలు గత పాలకుడు షా వారసుడు రెజా పహ్లావీ తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పా టు చేయాలని కోరుకుంటున్నారు.



**రాజ్‌కోట్, జనవరి 11:** భారత్‌లో అభివృద్ధి పరుగులు పెడుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా వేగంగా అభివృద్ధి చెందుతోందని, దేశంలో ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉందన్నారు. రాజ్‌కోట్‌లో వైబ్రంట్ గుజరాత్ సదస్సును ప్రధాని మోడీ ప్రారంభించి, ప్రసంగించారు. భారతదేశ వృద్ధి సంస్కరణ, పనితీరు, పరివర్తన అనే మంత్రం విజయగాథను ప్రతిబింబిస్తుందని అన్నారు. మౌలిక సదుపాయాలతో పాటు పరిశ్రమలకు సిద్ధంగా ఉన్న శ్రామిక శక్తి అతిపెద్ద అవసరమని కూడా ఆయన నొక్కి చెప్పారు. "వైబ్రంట్ గుజరాత్ సమ్మిట్‌కు వేదిక సిద్ధమైనప్పుడల్లా, నేను దానిని మరొక శిఖరాగ్ర సమావేశంగా చూడను. ఆధునిక 21వ శతాబ్దపు భారతదేశం ప్రయాణాన్ని చూస్తున్నాను, ఇది ఒక కలతో ప్రారంభమై నేడు అచంచలమైన విశ్వాసం దశకు చేరుకుంది" అని ఆయన అన్నారు. "భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థ, ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉంది. భారతదేశంలో వ్యవసాయ ఉత్పత్తి కొత్త రికార్డులను సృష్టిస్తోంది. పాల ఉత్పత్తిలో దేశం మొదటి స్థానంలో ఉంది. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాక్సిన్ల ఉత్పత్తిదారు కూడా. గత 11 సంవత్సరాలుగా, భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద మొబైల్ డేటాను వినియోగించే దేశంగా మారింది" అని ఆయన అన్నారు.

# అభివృద్ధిలో భారత్ పరుగులు

అదుపులోనే ద్రవ్యోల్బణం
రికార్డు స్థాయిలో వ్యవసాయ ఉత్పత్తులు
పాల ఉత్పత్తిలో మొదటి స్థానం
వైబ్రంట్ గుజరాత్ సదస్సులో ప్రధాని మోడీ

కేంద్రంలోని తన ప్రభుత్వాన్ని ప్రశంసిస్తూ, బంగ్లాదేశ్, నేపాల్, శ్రీ లంకలో ఇటీవలి రాజకీయ గందర గోళాన్ని ప్రస్తా విస్తూ, ప్రపంచ దేశాల అనిశ్చితి మధ్య భారతదేశం అపూర్వమైన నిశ్చయతను చూస్తోందని ప్రధానమంత్రి అన్నారు.

**దేశానికి అజేయమైన రక్షణ ప్రధాని మోడీ: ముఖేష్ అంబానీ**



రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్, ఎండి ముఖేశ్ అంబానీ ప్రధాని నరేంద్రమోడీపై ప్రశంసలు కురిం చారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగు తున్న అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో భారత్ రక్షించబడిందని, దీనికి కారణం 'నరేంద్రమోడీ అనే అజేయమైన రక్షణ గోడ' ఉందని అన్నారు. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో జరిగిన వైబ్రంట్ గుజరాత్ ప్రాంతీయ సమావేశంలో ప్రసంగించిన అంబానీ.. 'ప్రపచ వ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు ఉన్నప్పటికీ, వాటి ప్రభావం భారతీయులపై పడలేదని, భారతదేశానికి నరేంద్రమోడీ అజేయమైన రక్షణ గోడ ఉంది' అని అన్నారు. ఈ దశాబ్దం భారత దేశ భవిష్యత్తును నిర్వచిస్తుందని ముఖేశ్ అన్నారు. 2036 ఒలింపిక్స్‌ను అహ్మదాబాద్‌కు తీసుకురావాలనే ప్రధానమంత్రి దార్శనికతకు రిలయన్స్ ఫౌండేషన్ మద్దతు ఇస్తుందని, నరన్‌పూరాలోని వీర్‌సావర్కర్ మల్టీస్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను నిర్వహించడానికి, దానిని జాతీయ-అంతర్జాతీయ క్రీడా కార్యక్రమాలు, అథ్లెట్ శిక్షణకు కేంద్రంగా మార్చ డానికి రిలయన్స్ రాష్ట్ర ప్రభుత్వంతో భాగ స్వామ్యం కలిగి ఉంటుందని ఆయన అన్నారు. రిలయన్స్ గత ఐదేళ్లలో రూ. 3.5 లక్షల కోట్లకుపైగా పెట్టుబడుల్ని పెట్టిందని చెప్పారు. ఎఐని అందుబాటులోకి తీసుకువచ్చే లక్ష్యంతో భారత్‌లోనే అతిపెద్ద ఎఐ-రెడీ డేటా సెంటర్‌ను నిర్మించే ప్రణాళికలు ఉన్నట్లు చెప్పారు. జియో భారతదేశం, ప్రపంచం కోసం భారతదేశంలో నిర్మించబడిన 'పీపుల్-ఫస్ట్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభిస్తుందని, ప్రజల రోజువారీ ఉత్పాదకతలను మెరుగుపరచడానికి వారి స్వంత భాషలో, వారి స్వంత పరికరాల్లో ఎఐ సేవలను యాక్సెస్ చేయడానికి వీలుకల్పిస్తుందని ముఖేశ్ అంబానీ ప్రకటించారు.

## ప్రముఖ సింగర్, ఇండియన్ ఐడల్ ప్రశాంత్ తమాంగ్ కన్నుమూత



**న్యూఢిల్లీ, జనవరి 11:** ప్రముఖ సింగర్, ఇండియన్ ఐడల్ మూడవ ఎడిషన్ విజేత ప్రశాంత్ తమాంగ్ కన్నుమూశారు. గుండెపోటుతో ఆయన మరణించినట్లు తెలుస్తోంది. ప్రశాంత్ మరణాన్ని ఆయన స్నేహితుడు, ఇండియన్ ఐడల్ కో కంటెస్టెంట్ భవేన్ ధనాక్ ధ్రువీకరించారు. ఆకస్మాత్తుగా ప్రశాంత్ ఈ లోకాన్ని వీడటం తమనుషాక్‌కు గురి చేసిందని చెప్పారు. గుండెపోటుతో ప్రశాంత్ మరణించినట్లు అనుకుంటున్నామని చెప్పారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని అన్నారు. ప్రశాంత్ కొంతకాలంగా ఢిల్లీలో ఉంటున్నారని ఆయన చెప్పారు. ఇండియన్ ఐడల్ సమయంలో తాము రూమ్‌మేట్స్‌గా ఉండేవాళ్లమని కూడా వివరించారు. ఇండియన్ ఐడల్ ద్వారా పాపులర్ కాకముందు ప్రశాంత్ పశ్చిమ బెంగాల్ పోలీసు శాఖలో కానిస్టేబుల్‌గా పని చేశారు. ఆయనకు భార్య, ఒక కూతురు ఉన్నారు. ఇక ప్రశాంత్ మృతిపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఎక్స్ వేదికగా విచారం వ్యక్తం చేశారు.

# 'సుప్రీం'కు మమత - ఇడి వివాదం

## కోల్‌కతా హైకోర్టులో రభసపై సుప్రీంకు అప్పీలు చేసిన ఇడి



**న్యూఢిల్లీ, జనవరి 11:** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మధ్య తలెత్తిన వివాదం కలకత్తా హైకోర్టులో రసాభాసగా మారిన నేపథ్యంలో ఇరువక్షాలూ సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ కేసు విచారణను హైకోర్టు ఈ నెల 14వ తేదీకి వాయిదా వేసిన క్రమంలో ఈడీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. బొగ్గు స్కామ్ దర్యాప్తులో భాగంగా చేపట్టిన సోదాలు, ఆధారాల సేకరణను సీఎం మమతా బెనర్జీ మద్దతుతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు అడ్డుకున్నారని ఈడీ తన పిటిషన్‌లో ఆరోపించింది. మరో నాలుగు నెలల్లో పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికార టీఎంసీ పార్టీ ఎన్నికల వ్యూహాల కోసం పనిచేస్తున్న ఐప్యాక్ సంస్థ కార్యాలయం, ఆ సంస్థ డైరెక్టర్ ప్రతీక్ జైన్ ఇంట్లో ఈడీ సోదాలు నిర్వహించడం తీవ్ర కలకలాన్ని రేపింది. అయితే తమ ఎన్నికల వ్యూహాలను దోచుకునేందుకే ఈడీ ఈ దాడులు చేపట్టిందని టీఎంసీ ఆరోపించింది. ఈడీ చర్యలకు నిరసనగా మమతా బెనర్జీ భారీ ప్రదర్శన కూడా నిర్వహించారు. సోదాల సమయంలో జరిగిన వరుస ఘటనలను ఈడీ తన పిటిషన్‌లో వివరించింది. రాష్ట్ర ప్రభుత్వ చర్యలను బలప్రదర్శనగా అభివర్ణిస్తూ, పోలీసులు సహా రాష్ట్ర అధికారులు జోక్యం చేసుకోవడం వల్ల బొగ్గు స్మగ్లింగ్ కేసు దర్యాప్తు సమగ్రత దెబ్బతిన్నట్టేనని పేర్కొంది. స్వేచ్ఛాయుతంగా, స్వతంత్రంగా దర్యాప్తు జరిపే తమ హక్కును రాష్ట్ర యంత్రాంగం హరించిందని ఆక్షేపించింది. ఈ ఘటనలపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని సుప్రీంకోర్టును కోరింది. బొగ్గు స్కామ్‌కు సంబంధించిన రూ.20 కోట్లను హవాలా మార్గాల ద్వారా ఐప్యాక్‌కు మళ్లించినట్టు కీలక ఆధారాలు లభించాయని ఈడీ తెలిపింది. అయితే సోదాల సమయంలో ప్రతీక్ జైన్ ఇంట్లోకి మమత ప్రవేశించి కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలను లాక్కెళ్లారని ఆరోపించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద జరుగుతున్న సోదాల్లో జోక్యం చేసుకోవద్దని కోరినప్పటికీ, మమత పోలీసుల సాయంతో బలవంతంగా ఆధారాలను తీసుకెళ్లారని పేర్కొంది. ఐదుగురు సాక్షులను కూడా "సమర్థవంతంగా హైజాక్" చేశారని ఆరోపించింది. స్వాధీనం చేసుకున్న పత్రాలు, డిజిటల్ పరికరాలను వినియోగించ"కుండా, తొలగించకుండా లేదా మార్పుచేర్పులు చేయకుండా మధ్యంతర ఆదేశాలు ఇవ్వాలని ఈడీ కోరింది. ఇదే సమయంలో, తమ వాదన వినకుండా ఎలాంటి ఆదేశాలూ జారీ చేయవద్దని కోరుతూ ప్రభుత్వం కెవియెట్ దాఖలు చేసింది.

## యుపిఎస్‌సి పరీక్షలకు ముఖ గుర్తింపు తప్పనిసరి!

**న్యూఢిల్లీ, జనవరి 11:** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) తమ పరీక్షల నిర్వహణలో మార్పులుచేసింది. పరీక్షల్లో పారదర్శకతను పెంచి, అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఇకపై యూపీఎస్సీ నిర్వహించే అన్ని ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఫేస్ అథెంటికేషన్ (ముఖ గుర్తింపు) తప్పనిసరి చేసింది. యూపీఎస్సీ పరీక్షలకు హాజరయ్యే ప్రతీ అభ్యర్థికి పరీక్షా కేంద్రంలో ఫేస్ అథెంటికేషన్ నిర్వహిస్తాం" అని ప్రకటనలో స్పష్టం చేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత ఫేషియల్ అథెంటికేషన్ టెక్నాలజీని యూపీఎస్సీ ఇప్పటికే ప్రయోగాత్మకంగా పరీక్షించింది. 2025 సెప్టెంబర్ 14న జరిగిన ఎన్‌డీఏ (నేషనల్ డిఫెన్స్ అకాడమీ), ఎన్ఏ (నావల్ అకాడమీ) , సీడీఎస్ (కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్) పరీక్షల్లో ఈ పైలట్ ప్రోగ్రాంను విజయవంతంగా నిర్వహించింది. గురుగ్రామ్‌లోని ఎంపిక చేసిన కేంద్రాల్లో అభ్యర్థుల ముఖాలను డిజిటల్‌గా స్కాన్ చేసి, వారి దరఖాస్తు ఫారాల్లోని ఫొటోలతో సరిపోల్చారు. ఈ కొత్త విధానంపై యూపీఎస్సీ ఛైర్మన్ అజయ్ కుమార్ మాట్లాడుతూ, దీనివల్ల ఒక్కో అభ్యర్థి వెరిఫికేషన్ సమయం సగటున 8 నుంచి 10 సెకన్లకు తగ్గిందని తెలిపారు. ఇది సమయం ఆదా చేయడంతో పాటు పరీక్షలకు అదనపు భద్రతను అందిస్తుందని వివరించారు. దేశంలో ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి ఉన్నత స్థాయి ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ సహా పలు నియామక పరీక్షలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

## ఫోన్, ఇంటర్నెట్ కూడా వాడని ఎన్‌ఎస్‌ఏ అజిత్‌దోవల్!



**న్యూఢిల్లీ, జనవరి 11:** ఇండియన్ జేమ్స్‌బాండ్‌గా పేరు పడిన జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఫోన్, ఇంటర్నెట్ అస్సలు వాడనే వాడరని తేలింది. వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌లో అజిత్ దోవల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తిక వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడిన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాగా, తాను ఇంటర్నెట్ ఉపయోగించననే మాట నిజమే అని అజిత్ దోవల్ వెల్లడించారు. ఫోన్ కూడా వాడనని చెప్పారు. తన కుటుంబ సభ్యులు, ఇతర దేశాల్లోని ప్రజలతో మాట్లాడేందుకు కొన్ని సందర్భాల్లో మాత్రమే ఉపయోగిస్తాని చెప్పారు. అది కూడా అవసరం అనుకుంటేనే వాడతానని చెప్పారు. ప్రతిరోజు ఈ రెండు లేకుండా తన పనులు చేసుకునేలా నిర్వర్తించేలా ప్రణాళిక వేసుకుంటానని భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ అన్నారు. అయితే కమ్యూనికేషన్ కోసం చాలా మార్గాలు ఉన్నాయని అందులో ప్రజలకు తెలియనివి చాలా ఉన్నాయని దోవల్ అన్నారు. ఉత్తరాఖండ్‌లో 1945లో జన్మించిన అజిత్ దోవల్ 1968లో ఐపీఎస్‌లో చేరారు. విధుల్లో చూపిన ధైర్యసాహసాలకుగానూ కీర్తిచక్ర అందుకున్న అతి పిన్న పోలీస్ అధికారిగా నిలిచారు అజిత్ దోవల్. మిజోరం, పంజాబ్, ఈశాన్య ప్రాంతాల్లో చోటుచేసుకున్న తిరుగుబాటు వ్యతిరేక ఆపరేషన్లలో కీలకంగా వ్యవహరించారు ఈ భారత గుఢచారి. కేరళ క్యాడర్‌కు చెందిన అజిత్ దోవల్ నిఘా, అంతర్గత భద్రతా విభాగాల్లో ఎక్కువకాలం పనిచేశారు. జాతీయ భద్రతా నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించారు. 1999లో కాందహార్ ఐసి814 ప్లేన్ హైజాక్ సందర్భంగా చర్చల్లో పాల్గొన్న వారిలో దోవల్ ఒకరు.

# సంక్షిప్తంగా..

## నన్నుచూసి భారత్ భయపడుతోంది:సైఫుల్లా కసూరి



**కరాచి, జనవరి 11:** తన ఉనికి చూసి భారతదేశం భయపడుతోందని లష్కరే తోయిబా టాప్ లీడర్, పహల్గామ్ ఉగ్రదాడి మాస్టర్‌మైండ్ సైఫుల్లా కసూరి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు. పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కశ్మీర్ మిషన్ నుంచి తాము ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని ప్రగల్భాలు పలికాడు. అంతర్జాతీయ సమాజం ముందు ఉగ్రవాదంపై పోరాడుతున్నామని చెబుతున్న పాకిస్థాన్ ముసుగును కసూరి ఈ సందర్భంగా తొలగించాడు. కేవలం ఉగ్రవాద స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకోవడం భారత్ చేసిన పొరపాటని, తమ పోరాటం కొనసాగుతుందని వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. పహల్గామ్ దాడి తర్వాత తన పేరు ప్రపంచవ్యాప్తంగా మారుమోగిపోతోందని కసూరి పేర్కొన్నాడు.

## గోవులను తరలిస్తున్నారని జార్ఖండ్‌లో ముస్లిం వ్యక్తి హత్య

**గొడ్డా(జార్ఖండ్), జనవరి 11:** జార్ఖండ్‌లోని గొడ్డా జిల్లాలో పశువుల దొంగతనం అనుమానంతో 45 ఏళ్ల పప్పు అన్సారీ అనే వ్యక్తిని అల్లరి మూక దారుణంగా కొట్టి చంపింది. మూడు రోజుల క్రితం జరిగిన ఈ ఘటన రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో కలకలం రేపింది. రాణిపూర్ గ్రామానికి చెందిన పప్పు అన్సారీ పశువుల రవాణా వ్యాపారం చేస్తుంటాడు. బీహార్‌లోని శ్యామ్ బజార్ పశువుల సంత నుంచి తిరిగి వస్తుండగా 2025 మంది వ్యక్తులు అతడి వాహనాన్ని ఆపి దాడికి దిగారు. బాధితుడి సోదరుడు నసీమ్ కథనం ప్రకారం నిందితులు పప్పు అన్సారీని వివస్త్రను చేసి, అతడు ముస్లిం అని తెలుసుకున్న తర్వాతే గొడ్డళ్లు, బాణాలతో దాడి చేశారు. నా సోదరుడిని ముస్లిం అని తిడుతూ, గొడ్డలితో తల పగలగొట్టి చంపారు. ముస్లిం కావడం ఈ దేశంలో నేరమా అని నసీమ్ కన్నీటిపర్యంతమయ్యాడు.

## అత్యాచార ఆరోపణలపై కేరళ ఎమ్మెల్యే అరెస్ట్



**తిరువనంతపురం, జనవరి 11:** అత్యాచార ఆరోపణలు ఎదుర్కొంటున్న కేరళ ఎమ్మెల్యే రాహుల్ మామ్‌కుటత్తిల్‌ను ఆదివారం పోలీసులు అరెస్టు చేశారు. పాలక్కాడ్‌లోని ఒక హోటల్ నుంచి కస్టడీలోకి తీసుకున్నారు. ఇటీవల ఓ యువతి అతడిపై అత్యాచార ఆరోపణలు చేసిన నేపథ్యంలో ఈ అరెస్టు చోటు చేసుకుంది. రాహుల్ మామ్‌కుటత్తిల్ తమను లైంగికంగా వేధిస్తున్నట్లు గతంలో ఓ నటి, మరో యువతి అతడి ఫిర్యాదు చేశారు. దాంతో అత్యాచార కేసులు నమోదయ్యాయి. వాటిల్లో ముందస్తు బెయిల్ పొందారు. ఇటీవల మరో యువతి కూడా అతడిపై ఆరోపణలు చేసింది. ఎమ్మెల్యేపై రేప్‌కేసులు నమోదు కావడంతో తాను కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. ఇక అప్పటి నుంచి పరారీలో ఉన్న అతడిని పాలక్కాడ్‌లో తాజాగా అరెస్టు చేశారు. వరుస లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అతడిని బహిష్కరించింది.

## 'గ్రోక్ ' అసభ్య కంటెంట్ వ్యవహారం: 600 ఖాతాలు డిలిట్

**న్యూఢిల్లీ, జనవరి 11:** ఎక్స్‌లోని ఎఐ ప్లాట్‌ఫామ్ గ్రోక్‌ను వాడి కొందరు అసభ్య, అశ్లీల, చట్టవిరుద్ధ కంటెంట్‌ను సృష్టిస్తున్నారంటూ తీవ్ర ఆందోళన వ్యక్తమైన సంగతి తెలిసిందే. ఆ కంటెంట్‌ను తక్షణమే తొలగించాలని కేంద్రం ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో ఎక్స్ చర్యలు చేపట్టింది. 3500 పోస్టులను బ్లాక్ చేయడంతో పాటు 600 ఖాతాలను డిలీట్ చేసింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. అలాగే తమ వేదికపై అసభ్యతకు తావివ్వబోమని, ప్రభుత్వ నిబంధనలను పాటిస్తామని హామీ ఇచ్చిందని పేర్కొన్నాయి. మస్క్‌కు చెందిన సామాజిక మాధ్యమం ఎక్స్ అనుసంధానంగా ఉన్న గ్రోక్ సాయంతో ఇటీవల కొందరు అసభ్యకర చిత్రాలు సృష్టించారు. మహిళల ఫొటోలను ఇబ్బందికరంగా మార్ఫింగ్ చేసి పోస్ట్ చేయడం వివాదాస్పదమైంది. దీనిపై ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి.

## అమెరికాలో కాల్పులు, ఆరుగురి మృతి

**అలబామా, జనవరి 11:** అమెరికాలోని ఈస్టర్న్ మిసిసిపీలో శుక్రవారం రాత్రి జరిగిన వరుస కాల్పుల ఘటనల్లో ఆరుగురు మృతి చెందారు. నిందితుడు ప్రస్తుతం పోలీసుల కస్టడీలో ఉన్నాడు. అలబామా సరిహద్దుకు సమీపంలోని వెస్ట్ పాయింట్ పట్టణంలో ఈ దాడులు జరిగాయి. మొత్తం మూడు చోట్ల నిందితుడు కాల్పులు జరిపినట్లు స్థానిక వార్తా సంస్థలు పేర్కొన్నాయి. "హింస కారణంగా పలువురు అమాయకులు ప్రాణాలు కోల్పోయారు" అని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం నిందితుడు పోలీసుల కస్టడీలో ఉన్నాడని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. దాదాపు 20 వేల జనాభా కలిగిన క్లే కౌంటీలో ఈ దారుణం చోటుచేసుకుంది.

# కేరళ, బెంగాల్‌లో బిజెపి అధికారం తథ్యం - శబరిమల కేసు తటస్థ ఏజెన్సీకి అప్పగించాలి

## కేరళ పర్యటనలో పినరై సర్కార్‌పై అమిత్ షా ధ్వజం



**తిరువనంతపురం, జనవరి 11:** శబరిమల బంగారం చోరీ వ్యవహారంలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ సారథ్యంలోని లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వం బంగారం మాయం చేసినవారి కొమ్ముకాస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆరోపించారు. ఈ కేసును స్వతంత్ర, తటస్థ విచారణ ఏజెన్సీకి అప్పగించాలని డిమాండ్ చేశారు. పినరయి విజయన్ ప్రభుత్వం హయాంలో నిజం బయటకు రాదన్నారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరువనంతపురం కార్పొరేషన్‌ను గెలుచుకుంది. ఈ విజయం అనంతరం తిరువనంతపురంలో అమిత్‌షా తొలిసారి పర్యటించారు. కొత్తగా ఎన్నికైన బీజేపీ ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడటంతో పాటు పార్టీ మిషన్2026 ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ ఏడాది కేరళ అసెంబ్లీ ఎన్నికలు జరుగునున్న నేపథ్యంలో అమిత్‌షా పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. శబరిమల అంశాన్ని ప్రస్తావిస్తూ, ఈ ఘటన కేవలం కేరళకే పరిమితం కాదని, దేశవ్యాప్తంగా ఉన్న భక్తులతో ముడిపడిన అంశమని చెప్పారు. కీలకమైన పుణ్యక్షేత్రంలోని విలువైన వస్తువులను కాపాడటంలో విఫలమైన ప్రభుత్వం ప్రజల మత విశ్వాసాలను ఎలా కాపాడుతుందని ప్రశ్నించారు. ఈ కేసులో నిందితులకు అనుకూలంగా ఎఫ్ఐఆర్ రూపొందించినట్లు కనిపిస్తోందన్నారు. ఎల్‌డీఎఫ్‌తో సంబంధం ఉన్న ఇద్దరు అనుమానితుల్లో ఉన్నారని, ఇలాంటి పరిస్థితుల్లో నిష్పాక్షిక విచారణ ప్రశ్నార్థకమేనని అన్నారు. శబరిమల బంగారం చోరీపై విచారణను తటస్థ విచారణ ఏజెన్సీకి అప్పగించాలని అమిత్‌షా డిమాండ్ చేశారు. ఈ విషయమై బీజేపీ ఇంటింటికి వెళ్లి ప్రచారం సాగిస్తుందని, ప్రజల్లో చైతన్యం కలిగిస్తుందని చెప్పారు.

# బీసీల సైన్యాధ్యక్షుడు"వడ్డే ఓబన్న"చరిత్ర చిరస్మరణీయం : కేసన శంకరరావు

**మంగళగిరి, జనవరి 11, ప్రభాతవార్త:** దక్షిణ భారతాన కర్నూలు జిల్లా రేనాటి ప్రాంతంలో ఆనాటి బ్రిటిష్ ఈస్ట్ ఇండియా సైనికుల భూస్వాముల ఆగడాలకు దౌర్జన్యాలకు అక్రమ శిస్తు వసూళ్లకు వ్యతిరేకంగాపాలెగాళ్ల జీతభత్యాల పెంపు కోసం వీరోచిత పోరాటం చేసిన బీసీల సైన్యాధ్యక్షుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయమంటూ ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ



సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. ఆదివారం వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా స్థానిక మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో వారు, ప్రముఖ సినీ నటులు సుమన్ పలువురు బీసీ నాయకులతో కలిసి, ఓబన్న చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఆనాటి పాలెగాళ్ళ ఉద్యమాలను నిర్దాక్షిణ్యంగా అణచివేస్తున్న సమయంలో నొస్సం పాలెగాడు"ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నాయకత్వంలో రూపొందించబడ్డ 9000 మంది సాయుధ సైన్యానికి అధ్యక్షుడిగా ఓబన్న నియమింపబడ్డారన్నారు. బీసీ వడ్డెర కులానికి చెందిన ఓబన్న భయం ఎరుగని వడ్డెర్లబోయలు చెంచులు ఇతర వెనుకబడిన తరగతుల వారిని సైన్యంలో చేర్చి ఆనాడే బీసీల ఐక్యతను చాటారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో క్రాంతి కుమార్, ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, ఉద్యోగ విభాగ రాష్ట్ర అధ్యక్ష కార్యనిర్వాహక అధ్యక్షులు ఎం బి సి మూర్తి, గుంటుపల్లి ఉమామహేశ్వరరావు, రాష్ట్ర యువజన అధ్యక్షులు పోలేపల్లి మహేష్, రాష్ట్ర నాయకులు మేకా వెంకటేశ్వరరావు, వాకా వెంకటేశ్వరరావు, అడపా శ్రీనివాసరావు, జిల్లా మహిళా నాయకురాలు శారద, పద్మావతి, దానా గౌడ్, తెన్నేటి సోమశేఖర్ పలువురు బీసీ నాయకులు పాల్గొని విప్లవ వీరుడు ఓబన్నకు ఘన నివాళులర్పించారు.

# పంచాయతీ కార్యదర్శుల పదోన్నతులు పై న్యాయపరమైన చిక్కులు ప్రభుత్వం తొలగించాలి

## సంఘం రాష్ట్ర అధ్యక్షులు వైవిడి ప్రసాద్

**గుంటూరు విద్య జనవరి 11 ప్రభాతవార్త:** పదోన్నతులకు అర్హత లేని కొందరు ఉద్యోగులు చేసిన వివాదానికి రాష్ట్రంలోని 1400 మంది పంచాయితీ కార్యదర్శులు పదోన్నతుల అంశంలో నష్టపోతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం




సాహృదయంతో అర్థం చేసుకొని పంచాయతి కార్యదర్శుల ప్రమోషన్లకై చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వైవిడి ప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి గుంటూరు ప్రకాశం నెల్లూరు జిల్లాలకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులతో విస్తృత స్థాయి సమావేశం సంఘం అధ్యక్షులు వైవిడి ప్రసాద్ అధ్యక్షతన ఆదివారం గుంటూరులో జరిగింది. ఈ సందర్భంగా వైవిడి ప్రసాద్ మాట్లాడుతూ రోస్టర్ విధానంలో పంచాయతీ కార్యదర్శులకు ప్రమోషన్ల విషయమై ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్, డిప్యూటీ సీఎం ఓ ఎస్ డి కృష్ణ తేజ తదితరులు సహకారం పంచాయతి కార్యదర్శిలు ఎన్నటికీ మర్చిపోలేరన్నారు. పంచాయతీ కార్యదర్శుల ప్రమోషన్ల విషయంలో సీనియారిటీని పరిగణలో తీసుకోలేదని ఆరోపిస్తూ దాదాపు 41 మంది కోర్టుకు వెళ్ళగా అందరినీ సంఘం తరఫున ఒప్పించే ప్రయత్నం చేయగా నలుగురు మాత్రమే తమకు సహకరించకుండా వివాదాల వైపు నడుస్తున్నారనీ ఆరోపించారు. ఆ నలుగురిని ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకొని సమస్య పరిష్కారం దిశగా చర్యలు చేపడితే గ్రేడ్ 1, గ్రేడ్ 2, గ్రేడ్ 3, గ్రేడ్ 4, గ్రేడ్ 5 వరకు అన్ని కేటగిరీలలోనూ ప్రమోషన్లు లభిస్తాయి అన్నారు. రాష్ట్రంలో జోన్ 3 విభాగంలో ఉన్న ఈ మూడు ఉమ్మడి జిల్లాలలోని పంచాయతీరాజ్ ఉద్యోగులందరూ ప్రభుత్వ పెద్దలను నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఎవరైతే ప్రస్తుతం కోర్టును ఆశ్రయించారో వారికి ప్రమోషన్లలో అర్హత వాస్తవాలను ప్రభుత్వ విచారించి తగు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. కొన్ని టెక్నికల్ విషయాలను చూపెడుతూ అందరు ప్రమోషన్లను ఆపుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న వారి జీవితాలలో వెలుగులు నింపాలన్నారు. ఈ ప్రమోషన్లు ఆగిపోవడం వలన ఒక్కొక్కరికి రెండు ఇంక్రిమెంట్లో చొప్పున నష్టపోయారని ప్రమోషన్ వస్తే రెండు ఇంక్రిమెంట్ల వలన వాళ్ళ జీతాలు పెరిగి వారి కుటుంబాలు ఆనందంగా జీవించడానికి వీలు కలుగుతుందని అభిప్రాయపడ్డారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి జి పి వి రమణ, ట్రెజరర్ కే వెంకటాద్రిగుంటూరు జిల్లా అధ్యక్షులు సయ్యద్ జాన్ పీరా,కార్యదర్శి బోస్, ట్రెజరర్ కే సాంబశివరావు ఆర్గనైజింగ్ సెక్రటరీ : పి శివాజీ, ప్రకాశం జిల్లా అధ్యక్షులు దుర్గ, నెల్లూరు జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆత్మీయతతో విటిపిఎం పూర్వ విద్యార్థుల మహా కలయిక

**వట్టిచెరుకూరు, జనవరి 11, ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, పెదవడ్లపూడి గ్రామంలోని విటి పిఎం ఉన్నత




పాఠశాలలో 19992000 బ్యాచ్‌కి చెందిన పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు తలపించే విధంగా జరిగింది. పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి గత స్మృతులను, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరునొకరు ఆలింగనం చేసుకుని, ఆప్యాయంగా పలకరించుకున్నారు. తమ స్థితిగతులను ఒకరితో ఒకరు పంచుకున్నారు. పిల్లాపాపలతో కుటుంబ సమేతంగా ఉత్సాహంగా, ఉల్లాసంగా పాఠశాల ప్రాంగణంలో ఉదయం నుండి సాయంత్రం వరకు గడిపారు. పదో తరగతి పాసై 25 సంవత్సరాలు గడవడంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుని, విద్యార్థులంతా ఇలా కలుసుకోవడం వల్ల స్నేహాలు బలపడతాయని తెలిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను విద్యార్థులంతా కలిసి మెమొంటోలతో, శాలువాలతో, పూలమాలలతో నాదెండ్ల అప్పారావు, సాంబిరెడ్డి, సెల్వరాజ్, శౌరయ్య, ఇన్నారెడ్డి, లర్దుమేరీ, అన్నపూర్ణ, జోసెఫ్, తదితర ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము విద్యాబుద్ధులు నేర్పిన నాటి విద్యార్థులు తమను గుర్తించుకుని ఈ కార్యక్రమానికి ఆహ్వానించి సత్కరించడం మరపురానిదని సంతోషం వ్యక్తం చేశారు. విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు నాదెండ్ల అప్పారావు కు ఇప్పటివరకు 131వ సన్మానం జరగటం చాలా గర్వంగా ఉందని సాటి ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో 19992000 బ్యాచ్ విద్యార్థులు ప్రకాష్, ఆచారి, సౌజన్య, కోమల, కౌముది, తదితర విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న వాహనం స్వాధీనం

**వట్టిచెరుకూరు, జనవరి 11, ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు జిల్లాలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టే చర్యల్లో భాగంగా టాస్క్ ఫోర్స్ బృందం పలు ప్రాంతాలలో దాడులు నిర్వహించింది. దీనిలో భాగంగా



గుంటూరు రూరల్ మండలం పరిధిలోని ఏటుకూరు గ్రామం వద్దనున్న భారత్ పెట్రోల్ బంకు వద్ద శనివారం అర్ధరాత్రి నంబర్ లేని అక్రమ పీడీఎస్ రైస్ వాహనాన్ని టాస్క్ ఫోర్స్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు.నెంబర్ లేని టాటా విన్టా వాహనంలో పీడీఎస్ రైస్ బ్యాగులు నింపి పార్క్ చేసి ఉన్నట్లు సమాచారం అందిందని టాస్క్ ఫోర్స్ సిబ్బంది తెలిపారు.ఆ సమాచారం మేరకు పెట్రోల్ బంక్ లో నిలిపి ఉన్న వాహనాన్ని తనిఖీ నిర్వహించి, అందులోని 2.5 టన్నులు పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.తదుపరి విచారణ నిమిత్తం వాహనాన్ని నల్లపాడు పోలీస్ స్టేషన్ కు అప్పగించడం జరిగిందని వివరించారు. కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ స్పష్టం చేశారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఈఎన్టీ మరియు దంత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**గుంటూరు కల్చరల్,జనవరి 11,ప్రభాతవార్త :** స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో సంస్థ ఆధ్వర్యం లో ఆరోగ్యసభ జరిగింది.ఆరోగ్యసభలో ఈఎన్టీ వైద్యురాలు డాక్టర్ కొమ్మినేని శ్రావ్య,డెంటల్ సర్జన్ నల్లూరి సాత్విక్‌లు ప్రధాన వక్తలుగా పాల్గొన్నారు.డాక్టర్ శ్రావ్య మాట్లాడుతూ చెవి కి బయట చెవి,మధ్యచెవి,లోపలి చెవి అని మూడు భాగాలుగా ఉంటాయన్నారు.దుమ్ము ధూళి తదితర కారణాల వల్ల గుబిలి ఏర్పడుతుందని దాన్ని శుభ్రం చేసే ప్రక్రియలో పిన్నీసులు తదితర వస్తువులు వాడరాదన్నారు.గుబిలి తనంతట తానే శుభ్రం చేసుకునే ప్రక్రియ భగవంతుడు అమర్చాడన్నారు.డెంటల్ సర్జన్ డాక్టర్ నల్లూరి సాత్విక్ మాట్లాడుతూ దంతాలు శక్తివంతంగా లేకుంటే సరిగా నమిలి తినకుండా మింగి వేయడం ద్వారా జీర్ణవ్యవస్థపై పనిభారం ఎక్కువ అవుతుందని,తద్వారా జీర్ణక్రియ



దెబ్బతింటుందన్నారు.ఆరోగ్యసభలో అవగాహన సంస్థ సభ్యులు అడిగిన ఈఎన్టీ సమస్యలకు డాక్టర్ శ్రావ్య,దంత సమస్యలకు సంబంధించిన సందేహాలను డాక్టర్ నల్లూరి సాత్విక్ లు నివృత్తి చేశారు.ఈ ఆరోగ్యసభకు టివి సాయిరామ్ కోఆర్డినేటర్‌గా వ్యవహరిం చగా,"ందివెలుగు కోఆపరేటివ్ బ్యాంకు కోఆర్డినేటర్ టి.సుబ్బారావు,అనవేమా ట్రస్ట్ అధ్యక్షులు చల్లా అంజిరెడ్డి పాల్గొని ప్రసంగించారు...

# వీనుల విందుగా మహతీ స్వరసుధ రజతోత్సవ ముగింపు

**గుంటూరు కల్చరల్,జనవరి 11,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం పద్మావతి కళ్యాణ వేదికపై ఆదివారం మధ్యాహ్నం 2.30నుంచి ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ అనేక మంది దాతలు, కళాకారులు,ఆలయ పాలకమండలి వార్ల సహాయ, సహకారాలతో 300కార్యక్ర మాలను నిర్వహించా మన్నారు. రజతోత్సవ




మహతీస్వర సుధ వారి రజతోత్సవ ముగింపు కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు పత్రి నిర్మల ఆధ్వర్యంలో వీనుల విందుగా జరిగింది.గాయనీ గాయకులు పత్రి నిర్మల,సురభి శ్రావణీ,రాజ్యలక్ష్మి, సాహిత్య,జరినా,హేమమాధురి,ప్రద్యుమ్న, హరికృష్ణ,రనాల్‌బాబు,కమల్ కిషోర్,వీరయ్య,డాక్టర్ వీరరాఘవ,డాక్టర్ మురళీబాబురావు, ఎస్.కె.వలీ,కృష్ణ ప్రసాద్ అలనాటి సినీగీతాలతో ఉర్రూత లూగించారు.ఈ సందర్భంగా సంస్థ సందర్భంగా గాయనీ గాయకులను దుశ్శాలువా, మెమోంటో లతో ఘనంగా సత్కరించారు. గాయనీ గాయకులు మదన్మోహన్,పత్రి నిర్మల దంపతులను ఘనంగా సత్కరించారు.క "బోర్డుపై కె.రవిబాబు, తబలపై ఎస్.వెంకట్, ప్యాడ్స్‌పై కె.చంద్ర, టి.ఈశ్వర్,సౌండ్స్ బి.ఆంజనేయులు చక్కటి వాయిద్య సహకారం అందించారు.ఆలయ పాలకమండలి ఆశీస్సులతో రజతోత్సవ కార్యక్రమం ముగిసింది.

# ఏపీ మోడల్ స్కూల్స్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ 4 వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం

**గుంటూరు విద్య జనవరి 11 ప్రభాతవార్త :** ఆంధ్ర ప్రదేశ్ మోడల్ స్కూల్స్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ నాలుగవ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం ఆదివారం మారుతీ నగర్ లోని సీతారామ కళ్యాణ మండపం సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనమండలి సభ్యులు ఏ. ఎస్. రామకృష్ణ హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రెటరీ బెజవాడ నాగేశ్వరరావు హాజరయ్యారు. ఏపీ మోడల్ స్కూల్స్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు మినిమం టైం స్కేల్ టీచర్స్ దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న పలు ముఖ్యమైన సమస్యలపై సమావేశంలో చర్చించారు. 12 నెలల వేతనంతో కూడిన ఆటో రెన్యువల్స్ జారీ చేయడం, 60 సంవత్సరాలు సర్వీసుతో కూడిన ఉద్యోగ భద్రత కల్పించడం, ఏడు రోజుల స్పెషల్ క్యాజువల్ లీవ్స్ కల్పించడం, 242 మందిని క్రమబద్ధీకరించడం వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కరిస్తానని మాజీ శాసన మండల సభ్యులు ఎ .ఎస్. రామకృష్ణ హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ మాజీ హామీ ఇవ్వడం పట్ల ఏపీ మోడల్ స్కూల్స్ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బి. దిలీప్ కుమార్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఏ మంజునాథ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి అసోసియేషన్ ఉపాధ్యాయులు, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు హాజరయ్యారు.



# ఉత్కంఠ భరితంగా భాష్యం ఒలంపస్

**గుంటూరు విద్య జనవరి 11 ప్రభాతవార్త:** భాష్యం ఒలంపస్ క్రీడా పోటీల్లో భాష్యం విద్యార్థులు విశేష ప్రతిభ కనబరుస్తున్నారని భాష్యం విద్యా సంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. భాష్యం విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్థానిక వికాస్ నగర్ లోని భాష్యం స్పోర్ట్స్ ఎరీనా గ్రౌండ్లో భాష్యం ఒలంపస్ పేరిట జరుగుతున్న భాష్యం సెంట్రల్ లెవెల్ ఒలంపస్ క్రీడా పోటీల కార్యక్రమం రెండో రోజుకు చేరుకుంది. ఆదివారం క్రీడా పోటీల సెమీఫైనల్స్ ను భాష్యం రామకృష్ణ ప్రారంభించారు. త్రో బాల్, కబడ్డీ, ఖోఖో, క్యారమ్స్, చెస్, రిలే రేస్, భాష్యం ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను రామకృష్ణ ప్రారంభించి క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. క్రీడా పోటీలు ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగాయి. కబడ్డీ పోటీల్లో కృష్ణా నైట్స్ జట్టు, ప్రకాశం పంథర్స్ జట్టు విజయం సాధించాయి. ఖో ఖో పోటీల్లో రాయలసీమ రాయల్స్ జట్టు, నరసరావుపేట నింజాస్ జట్టు విజయం సాధించాయి. త్రో బాల్ పోటీల్లో గుంటూరు గ్లాడియేటర్స్ జట్టు, వెస్ట్ గోదావరి వారియర్స్ జట్టు విజయం సాధించాయి. రిలే రేస్ బాయ్స్ పోటీల్లో గుంటూరు గ్లాడియేటర్స్ జట్టు, హైదరాబాద్ హైలాండర్స్ జట్టు విజయం సాధించాయి. రిలే రేస్ గర్ల్స్ పోటీల్లో వైజాగ్ విక్టర్స్ జట్టు, రాయలసీమ రాయల్స్ జట్టు విజయం సాధించాయి. క్యారమ్స్ బాయ్స్ విభాగంలో గుంటూరు గ్లాడియేటర్స్, ఈస్ట్ గోదావరి ఎలైట్స్ జట్లు, గర్ల్స్




విభాగంలో ఈస్ట్ గోదావరి ఈగల్స్, ప్రకాశం పంథర్స్ జట్టు విజయం సాధించాయి. చెస్ బాయ్స్ విభాగంలో హైదరాబాద్ హైలాండర్స్, రాయలసీమ రాయల్స్ జట్టు, గర్ల్స్ విభాగంలో వైజాగ్ విక్టర్స్, కృష్ణా నైట్స్ జట్టు విజయం సాధించాయి. క్రికెట్ పోటీ ల్లో వైజాగ్ విక్టర్స్, వెస్ట్ గోదావరి ఎలైట్స్ జట్టు విజయం సాధించాయి. తొలుత ఛైర్మన్ రామకృష్ణ క్రీడాజ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోటీల్లో గెలుపొందిన జట్లకు ఛైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ ఛైర్మన్ భాష్యం హనుమంతరావులు ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్ రామ్, భాష్యం ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# హలో మంగళగిరి వారి ఆధ్వర్యంలో ఘనంగా హలో సంక్రాంతి సంబరాలు

**మంగళగిరి, జనవరి 11, ప్రభాతవార్త :** మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ సమీపంలోని ప్రాంగణంలో "హలో మంగళగిరి" వారి ఆధ్వర్యంలో నిర్వహించిన"హలో సంక్రాంతి" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీఎంఎస్ఐడిసి చైర్మన్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.సంక్రాంతి పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకునేలా ఈ కార్యక్రమంలో గాలిపటాల సంబరం, ముగ్గుల పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు, పిల్లల వినోద కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రాంగణం మొత్తం ముగ్గుల రంగులు, భోగి మంటల వేడి, గాలిపటాల హర్షధ్వనులతో నిజమైన సంక్రాంతి పండుగ వాతావరణంతో కళకళలాడింది.ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదనం ఉట్టిపడేలా గ్రామీణ సంప్రదాయాల





సువాసనను పండుగ వాతావరణంతో మేళవించి, నేటి చిన్నారులకు మన సంస్కృతి, సంప్రదాయాలను గుర్తుచేసే లక్ష్యంతో "మన మంగళగిరి - మన సంక్రాంతి కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించడం ఎంతో హర్షణీయమని తెలిపారు .ఈ సందర్భంగా గాలిపటాల పోటీలను శ్రీ చిల్లపల్లి స్వయంగా గాలిపటాన్ని ఎగురవేసి ప్రారంభించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముగ్గుల పోటీలలో ప్రథమ విజేతకు రిఫ్రిజిరేటర్, ద్వితీయ విజేతకు హోమ్ థియేటర్ బహుమతులుగా అందించగా, లక్కీడ్రా ద్వారా ఎంపికైన 25 మంది విజేతలకు పట్టు చీరలు బహుమతులుగా అందజేశారు.ఈ కార్యక్రమం ద్వారా మంగళగిరిలో సంక్రాంతి పండుగను సంప్రదాయబద్ధంగా, ప్రజలందరినీ కలుపుకుంటూ జరుపుకోవడమే కాకుండా, తెలుగు సంస్కృతి గొప్పతనాన్ని చాటిన కార్యక్రమంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

# పేద విద్యార్థులకు ఉపకార వేతనాలుత పంపిణీ

**గుంటూరు వెస్ట్, జనవరి 11,ప్రభాతవార్త:** జనవరి11న ఆదివారం నాడు "కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్డ్ గుంటూరు" మరియు కాపుసేవా సమితి పొన్నూరు వారి సంయుక్త ఆధ్వర్యంలో చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 110 మంది పేద విద్యార్థులకు రూ.4,90,000 నాలుగు లక్షల తొంభై వేల రూపాయలు ఉపకార వేతనాలు గా పంపిణీ చేయనున్నారు. ఇందులో 52 మంది విద్యార్థులకు రెండు లక్షల యాభై వేల రూపాయలు తులసి సీడ్స్ వారు కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్



పూర్ అండ్ అండర్ ప్రివిలెజ్డ్ ద్వారా పేద విద్యార్థులకు అందిస్తున్నారు. ఈ కార్యక్రమం మున్సిపల్ కార్యాలయం దగ్గర గల సాయి దివ్య కళ్యాణ మండపం పొన్నూరు లో మధ్యాహ్నం 2గంటలకు ప్రారంభమోతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తులసి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు హాజరయ్యి వితరణ చేయనున్నారు అని తులసి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగేష్ చంద్ర తెలియజేశారు.

# షుగర్ ,బీపీ బాధితులు రెటినోపతి పట్ల అప్రమత్తంగా ఉండాలి

## డాక్టర్ ప్రసన్న జగన్ జ్యోతి, నేత్ర వైద్య నిపుణులు

**గుంటూరు వెస్ట్, జనవరి 11,ప్రభాతవార్త:** మధుమేహం ,అధిక రక్తపోటు బాధితులు క్రమం తప్పకుండా ప్రతి ఏటా కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా రెటినోపతి వంటి ప్రమాదకర కాంప్లికేషన్లను తొలి దశలోనే గుర్తించవచ్చునని ,చికిత్స ద్వారా చాలావరకు కంటి చూపును పరిరక్షించవచ్చునని డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ నేత్ర వైద్య నిపుణులు, డాక్టర్ ప్రసన్న జగన్ జ్యోతి అన్నారు. ఆదివారం స్థానిక 2/1 బ్రాడీపేట లోని ఎస్ హెచ్ ఓ సమావేశ మందిరంలో ఎస్. హెచ్. ఓ. హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా ప్రతినెల రెండవ ఆదివారం నిర్వహించే స్పెషలిస్టుల ఉచిత వైద్య శిబిరం, ఆరోగ్య పరిరక్షణ సభలో డాక్టర్ ప్రసన్నజగన్ జ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్, వ్యవస్థాపకులు డా. టీ. సేవ కుమార్ అధ్యక్షత వహించారు. డాక్టర్ ప్రసన్నజగన్ జ్యోతి ప్రసంగాన్ని కొనసాగిస్తూ మధుమేహం, అధిక రక్తపోటు గలవారు వాటిని తప్పనిసరిగా నియంత్రణలో ఉంచుకోవాలన్నారు. లేకపోతే కాంప్లికేషన్ ల సమస్యలు తప్పవన్నారు .నేడు క్యాటరాక్ట్ కూడా చిన్న వయసులోనే కనబడుతోంది అన్నారు. ముఖ్యంగా దీర్ఘకాల మధుమేహ బాధితులలో రక్తంలో షుగర్ శాతం ఎక్కువ కాలం అసాధారణంగా ఉండటం, హెచ్చుతగ్గులు ఉండటం రెటినో పతికి దారితీస్తుందన్నారు. కంటిలోని రెటీనాలో అసాధారణ రక్తనాళాలు వృద్ధి చెందడం జరుగుతుందన్నారు, నిర్లక్ష్యం చేస్తే ఆ




రక్తనాళాలు చిట్లి కంటిలో రక్తస్రావం జరగటం, రెటీనా లోని పొరలు విడిపోవడం (రెటినల్ డిటాచ్మెంట్) జరుగుతుందన్నారు. ఆ దశలో కంటిచూపును తిరిగి పునర్ధరించడం చాలా కష్టమన్నారు. తీవ్రతను బట్టి కొందరు కంటి చూపు పూర్తిగా కోల్పోవడం జరుగుతుందన్నారు. రెటినో పతి తొలి దశలో ఎలాంటి లక్షణాలు బయటపడవన్నారు. అందువల్లనే అధిక బిపి , మధుమేహం గలవారు ప్రతి ఆరు నెలలకు ఒకసారి కంటి పరీక్షలు చేయించుకోవడం మంచిదన్నారు.

# అవోపా ఆధ్వర్యంలో గో సేవ ముందస్తు సంక్రాంతి సంబరాలు

**గుంటూరు విద్య జనవరి 11 ప్రభాతవార్త :** గుంటూరు స్థానిక నెహ్రూనగర్ లోని ఆవుల సంఘం గోశాల యందు ఆదివారం నాడు 150 వ వారము గోపూజ మరియు ముందస్తు సంక్రాంతి సంబరాలు అవోపా అధ్యక్షులు కేవీ బ్రహ్మం అధ్యక్షతన ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త కె.వి



కోటేశ్వరరావు పాల్గొన్నారు. కె.వి కోటేశ్వరరావు మాట్లాడుతూ సకల దేవత స్వరూపమైన గోమాతను పూజించడం వలన అష్టఐశ్వర్యాలు సిద్ధిస్తాయని గ్రహదోషాలు నివారించబడతాయని గో ఉత్పత్తులు ఉపయోగించడం వలన ఆరోగ్యంగా ఉంటారని తెలిపినారు. అవోప రాష్ట్ర అధ్యక్షులు తటవర్తి రాంబాబు మాట్లాడుతూ అవోపా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గో సేవలు నిర్వహించటం అభినందనీయమని అన్నారు. ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసినారు. మహిళలు వివిధ భక్తి గీతాలకు కోలాటం వేసినారు. ఈ సందర్భంగా మహిళలు పాల పొంగళ్ళు చేసినారు. సభ్యులు గాలిపటాలు ఎగరవేసి భోగి మంటలు వేసినారు. హరిదాసులు కీర్తనలను గానము చేసినారు. ఈ సందర్భంగా సభ్యులకు గో ఉత్పత్తులు మరియు అరిసెలను పంపిణీ చేసినారు.అవోపా సభ్యులు గోవులను శుభ్రముగా కడిగి పసుపు కుంకుమలతో పూజలను నిర్వహించి గోవులకు ఆహారాన్ని అందించి గోమాత ఆశీస్సులను పొందినారు. ఈ సందర్భంగా మహిళలు తిరుప్పావై గోష్టి నిర్వహించారు. చిన్నారులకు భోగి పళ్ళు పోసినారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి రాధా కృష్ణయ్య, ట్రెజరర్ మహంకాళి శ్రీనివాసరావు, గోపాల్ రావు, ఊటుకూరి నాగేశ్వరరావు, మద్ది సాయి రమేష్, గోశాల నిర్వాహకులు వినోద్ కుమార్ జైన్,సురేష్ కుమార్ జైన్, రమేష్ కుమార్ జైన్ పాల్గొన్నారు మరియు 300 మంది సభ్యులు పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ర్యాలీ

**అమరావతి, జనవరి 11, ప్రభాతవార్త :** బ్రిటిష్ వలస పాలకుల ఆగడాలు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర సమరయోధుడు గెరిల్లాయోధులు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. 1857 సిపాయిల తిరుగుబాటుకు దశాబ్దం ముందే బ్రిటిష్ సామ్రాజ్యవాద పునాదులను వణికించిన మహోద్వాల విప్లవ తెలుగుగడ్డపై ఉద్భవించింది. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యానికి వెన్నెముకల నిలిచిన సర్వ ఆయన సాధించిన



అలుపెరిగిన పోరాటం చారిత్రిక నేపథ్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకం అని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మల్లెల శివశంకర్ ముంజ శ్రీనివాసరావు తన్నీరు శ్రీనివాసరావు కోవూరు వెంకటేశ్వరరావు దుర్గా నాని ఒర్సు సత్యబాబు చల్ల కుమార్ తన్నీరు పోతురాజు దుర్గా శివాజీ వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఓబీసీ మోర్చా గుంటూరు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా పేరేచర్ల గోపి నియామకం

**అమరావతి, జనవరి 11, ప్రభాతవార్త :** అమరావతి మండలం ఉంగుటూరు గ్రామానికి చెందిన పేరేచర్ల గోపి కి భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా ఓబీసీ సోషల్ మీడియా కన్వీనర్ గా జిల్లా అధ్యక్షులు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మిత్రులు గోపికి అభినందనలు తెలిపారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అదేక్షులు రొంగల గోపి శ్రీనివాస్ ఆదేశానూసరం గుంటూరు జిల్లా అధ్యక్షులు తురక రామారావు అధ్యక్షుతన తొలితరం స్వాతంత్ర సమర యోధులు శ్రీశ్రీ వడ్డే ఓబన్న 219 జయంతి కార్యక్రమాన్ని ఆదివారం గుంటూరు



జిల్లాభారతీయ జనతా పార్టీ కార్యాలయం వాజ్పేయి భవనం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తురక రామారావు కోశాధికారి కసినన బోయిన శ్రీనివాసరావు, ఐటీ సెల్ కన్వీనర్ జూపల్లి ఆదిత్య, సోషల్ మీడియా కన్వీనర్ పేదచర్ల గోపి, మీడియా కన్వీనర్ వంకాయలపాటి మోహన్ బాబు, కార్యవర్గ సభ్యులు ఎనుముల రాంబాబు పాల్గొన్నారు.

# తెల్ల దొరల వెన్నులో వణుకు పుట్టించిన ధీరుడు ఓబన్న

**గుంటూరు విద్య జనవరి11 ప్రభాతవార్త :** తెల్లదొరల వెన్నులో వణుకు పుట్టించిన ధీరుడు, మన రేనాటి వీరుడు, వడ్డెర ముద్దుబిడ్డ, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ముఖ్య సేనాధిపతి గా పనిచేసి, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు,సిపాయిల తిరుగుబాటుకు ముందే పోరాటం చేసిన తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న అనీ ఎస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహన్ రావు పేర్కొన్నారు. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా శాఖా గ్రంథాలయం నందు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వాహకులు డి శివ నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మోహనరావు మాట్లాడుతూ వడ్డే ఓబన్న జీవితం, పోరాటం నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని, దేశభక్తిని అలవర్చుకోవాలని, దేశ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల దండలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకులు డి శివ నాగేశ్వరరావు,ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగ అరెస్టు

## - 9.11లక్షల చోరీ సొత్తు స్వాధీనం
## - సిబ్బందిని అభినందించిన ఎస్పీ

**గుంటూరు క్రైమ్, జనవరి11,ప్రభాతవార్త:** చాకచక్యంగా చేతులతో ఇళ్ళ తలుపులు తెరుస్తూ వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని తాడేపల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. అతని వద్ద నుండి 9లక్షల11వేలు చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ మందిరంలో



ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి,వివరాలను వెల్లడించారు..తాడేపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని నులకపేట లో నివాసం ఉంటున్న గోలి సారి ఆనంద్ కుమార్ అనే వ్యక్తి క్రిస్మస్ పండుగ సందర్భంగా తన కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి తాళం వేసి 24-12-25వ తేదీన రాత్రి 11:30 సమయంలో చర్చికి వెళ్ళారు.తిరిగి అర్ధరాత్రి 2:15నిమిషాలకు కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి చేరుకున్నారు. ఇంటి తాళాలు తీసి చూడగా మొదటి అంతస్తులోని వెనక తలుపు గడి విరిగి ఉంది.ఇంటి లోపలికి వెళ్లి చూడగా బీరువలోని 2లక్షల10,000 కనిపించ లేదు.తాడేపల్లి సిఐ వీరేంద్ర బాబుకు ఫిర్యాదు చేశాడు.డియస్పీ మురళి కృష్ణ పరియవేక్షణలో ఎస్.ఐ సాయి సిబ్బంది దర్యాప్తు కొనసాగించారు.దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందుతుల ఆచూకీని కనుగొన్నారు. గతంలో తాడేపల్లి పోలీసు స్టేషన్ లో రౌడీ షీట్ కలిగి ఉండి పలు దొంగతనాలు కేసుల్లో నిందుతుడుగా ఉంటూ జైలుకు వెళ్లిన పాత నేరస్తుడు విజయవాడ కృష్ణ లంక రణధీర్ నగర్,ప్రస్తుతం తాడేపల్లి మండలం నులకపేట కు చెందిన షేక్ హుస్సేన్ బెగ్గర్ ను అదుపులోకి తీసుకుని విచారించారు.తాడేపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో మరో 9 దొంగతనాలు కూడా తనే చేసినట్లు అంగీకరించాడు.10 దొంగతనాలకు సంబంధించి అతని వద్ద నుండి



రూ.4లక్షల79 విలువైన బంగారం, వెండి ఆభరణాలను రూ.4.35 లక్షల నగదు ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు.సంక్రాంతి పండుగ సందర్భంగా ఊర్లు వెళ్లే వారు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. లాకుడ్ హౌస్ మానిటరింగ్ సిస్టం ద్వారా ప్రజలకు సేవ చేసేందుకు ఊర్లు వెళ్లే వారు ముందస్తు సమాచారం ఇవ్వాలన్నారు. అప్పుడు పోలీసులు వారు ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు అమర్చి నిరంతరం పరియవేక్షిస్తూ గస్తీ నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన సిఐ ఆయన బృందం దిశ నిర్దేశం చేసి ముందుకు నడిపించిన నార్త్ డియస్పీని ఎస్పీ అభినందించారు. సిబ్బంది కి ప్రశంసా పత్రాలు అందజేశారు.

# యువత సాంప్రదాయ క్రీడల వైపు మరలాలి : ఎమ్మెల్యే రామాంజనేయులు

**వట్టిచెరుకూరు, జనవరి 11, ప్రభాతవార్త:** నేటి యువత సాంప్రదాయ క్రీడల వైపు మరలాలని ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు, జిల్లా మాజీ కలెక్టర్, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు పిలుపునిచ్చారు. ప్రత్తిపాడు నియోజకవర్గం, గుంటూరు రూరల్




మండలంలోని అతిపెద్ద మేజర్ పంచాయితీ గ్రామం ఏటుకూరులో ఆదివారం ఉగ్గిరాల ఉదయ చంద్రరావు, ఉగ్గిరాల రవి దేవరాజ్ ల జ్ఞాపకార్థం టిడిపి సీనియర్ నేత ఉగ్గిరాల సీతారామయ్య ఆధ్వర్యంలో జరిగే రవిచంద్ర క్రికెట్ టోర్నమెంట్ క్రీడా వేదిక ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ రామాంజనేయులు హాజరై రవిచంద్ర క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..సంక్రాంతి పండుగ పేరుతో జరిగే కోడిపందాలు, జూదం, గుంటాట క్రీడలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యువత సాంప్రదాయ క్రీడల వైపు మళ్ళితే ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత పెరుగుతాయన్నారు. సాంప్రదాయ క్రీడలు భవిష్యత్తుకు మంచిదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సమాజంలో అన్ని కులాలు ఐకమత్యంతో ముందుకు సాగినప్పుడే అభివృద్ధి లక్ష్యాలు సాధించుకోగలమని తెలియజేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు అందరూ నిరంతరం అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నారని వివరించారు. ఉగ్గిరాల సీతారామయ్య గ్రామస్తుల సహకారంతో సంక్రాంతి పండుగ రోజుల్లో ఇలాంటి క్రీడల సందడి వాతావరణం నెలకొల్పినందుకు ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి క్రీడలతో ఇంతమందితో కలిసి తమ వారసులను గుర్తు చేసుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. క్రీడల పట్ల తనకున్న మక్కువను ఈ విధంగా తెలియజేయడం చాలా గర్వంగా ఉందని తెలియజేశారు.టిడిపి సీనియర్ నేత ఉగ్గిరాల సీతారామయ్య మాట్లాడుతూ నేటి యువత సోషల్ మీడియా మాయలో పడి మోసపోవద్దని, సైబర్ నేరాలు పెరిగిపోతున్న తరుణంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా పిల్లల చేతికి సెల్ ఫోన్ ఇస్తే వారి జీవితాలు అంధకారంలోకి వెళ్తాయనేది ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని పితవు పలికారు. ప్రతి ఆటలో గెలుపు, ఓటమి సహజమని గుర్తించాలని క్రీడాకారులకు సూచించారు. ఓటమి మరో గెలుపుగా ప్రతి క్రీడాకారుడు ఛాలెంజ్ గా తీసుకొని మరో ప్రయత్నంతో ముందుకు సాగాలన్నారు. కష్టంతో ఏమి సాధించలేమని ప్రతి క్రీడాకారుడు గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. క్రీడల్లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడు క్రమశిక్షణతో తన ప్రతిభను చాటాలని కోరారు. ఆటలో అత్యుత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతి అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో 16,47 వ డివిజన్లో కార్పొరేటర్లు దాసరి లక్ష్మీ దుర్గ, పద్మజ, గ్రామ మాజీ సర్పంచ్ దేగల ఉదయ చంద్రరావు, ప్రత్తిపాడు యార్డు వైస్ చైర్మన్ నార్నె బాబు, టిడిపి నేత శివాలశెట్టి శ్రీనివాసరావు, 16వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు విష్ణుమొలకల ఆంజనేయులు, 16వ డివిజన్ టిడిపి అధ్యక్షులు బండ్లమూడి వెంకటేష్, తదితర గ్రామ టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# పాలపర్రులో పిఐ కంపెనీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**పెదనందిపాడు జనవరి 11 (ప్రభాతవార్త)** మండలం లోని పాలపర్రు లో పిఐ కంపెనీ ఆధ్వర్యంలో,గ్రామస్తులు సహకారంతో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను తొలత మాజీ ఎంపీటీసీ వెలగా జయమ్మ ప్రారంభించారు. పోటీలు



అనంతరం మాట్లాడుతూ. సంస్కృతి సంప్రదాయాలు అంతరించిపోతున్న ఈ సమయంలో పిఐ కంపెనీ వారు ముగ్గులు పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. మహిళల లో సృజనాత్మకత పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు ఎంతగానో దోహద పడతాయన్నారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల బిసి సెల్ అధ్యక్షులు అద్దంకి శివన్నారాయణ, ఉప ఎంపీపీ కమ్మ సాంబశివరావు, రైతు సంఘం నాయకులు ముద్దన వెంకటేశ్వర్లు, కంపెనీ ప్రతినిధులు వాసుదేవ్, సిహెచ్ శ్రీనివాస్, లావు భాస్కర్ రావు, వై శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# తెల్ల దొరల వెన్నులో వణుకు పుట్టించిన ధీరుడు ఓబన్న

**పెదనందిపాడు జనవరి 11 (ప్రభాతవార్త)** తెల్లదొరల వెన్నులో వణుకు పుట్టించిన ధీరుడు, మన రేనాటి వీరుడు, వడ్డెర ముద్దుబిడ్డ, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ముఖ్య సేనాధిపతి గా పనిచేసి, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు,సిపాయిల తిరుగుబాటుకు ముందే పోరాటం చేసిన తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న అనీ. ఎస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహన్ రావు పేర్కొన్నారు. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా పెదనందిపాడు శాఖా గ్రంథాలయంలో ఆదివారం వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వాహకులు డి. శివ నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మోహనరావు మాట్లాడుతూ వడ్డే ఓబన్న జీవిత పోరాటం నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని, దేశభక్తిని అలవర్చుకోవాలని, దేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మోహన్ రావు తో పాటు పలువురు ప్రముఖులు ఓబన్న చిత్రపటానికి పూల దండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకులు డిశివ నాగేశ్వరరావు,ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు, విశ్రాంత పోస్ట్ మాన్.వి భ్రమరాచారి. పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈఎన్టీ మరియు దంత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**గుంటూరు కల్చరల్,జనవరి 11,ప్రభాతవార్త :** స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో సంస్థ ఆధ్వర్యంలో ఆరోగ్యసభ జరిగింది.ఆరోగ్యసభలో ఈఎన్టీ వైద్యురాలు డాక్టర్ కొమ్మినేని శ్రావ్య,డెంటల్ సర్జన్ నల్లూరి సాత్విక్‌లు ప్రధాన వక్తలుగా పాల్గొన్నారు.డాక్టర్ శ్రావ్య మాట్లాడుతూ చెవికి బయట చెవి,మధ్యచెవి, లోపలి చెవి అని మూడు భాగాలుగా ఉంటాయన్నారు .దుమ్ము ధూళి తదితర కారణాల వల్ల గుబిలి ఏర్పడుతుందని దాన్ని శుభ్రం చేసే ప్రక్రియలో పిన్నీసులు తదితర వస్తువులు వాడరాదన్నారు.గుబిలి తనంతట తానే శుభ్రం చేసుకునే ప్రక్రియ భగవంతుడు అమర్చాడన్నారు.డెంటల్ సర్జన్ డాక్టర్ నల్లూరి సాత్విక్ మాట్లాడుతూ దంతాలు శక్తివంతంగా లేకుంటే సరిగా నమిలి తినకుండా మింగి వేయడం ద్వారా జీర్ణవ్యవస్థపై పనిభారం ఎక్కువ అవుతుందని,తద్వారా జీర్ణక్రియ దెబ్బతింటుందన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం


**పెదనందిపాడు జనవరి 11. (ప్రభాతవార్త):** పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 2011-2014 లో బిఎస్సి పూర్తి చేసుకున్న విద్యార్థుల బ్యాచ్ ఆదివారం తమకు విద్య బుద్ధులు




నేర్పిన కళాశాలలో 12 సంవత్సరాల తర్వాత కలుసుకొని తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమ కుటుంబ సభ్యుల విస్తరణ ఆరోగ్య సమాచారాలతో పాటు తాము ఏ ఏ ఉద్యోగాల్లో స్థిరపడ్డారో స్నేహితులు ఒకరికొకరు తెలియజేసుకుని ఆనంద ఉత్సవాలు కు లోనై అభినందనలు తెలియజేసుకున్నారు. ఆనాడు కళాశాలలో తమకు చదువులు చెప్పి తాము ఉన్నత పదవులకు ఎదగడానికి చేయూత నిచ్చిన గురుతుల్యులు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీర రాఘవయ్య. వైస్ ప్రిన్సిపాల్ కే ప్రతాప్ కుమార్. నాటి భౌతిక శాస్త్ర విభాగాధిపతి శ్రీమతి డి గీతాలక్ష్మి. లను కళాశాల ఆవరణలో ఘనంగా విద్యార్థులు సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి తమ గురువుల ఆశీస్సులు పొందారు. అనంతరం తాము చదువుకున్న తరగతి గదులు. క్యాంపస్ ను సందర్శించారు. ప్రిన్సిపాల్ కోరిక మేరకు కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందజేస్తామన్నారు. తమ అందరి వివరాలు సేకరించి ఈరోజు కళాశాలలో ఆనందంగా గడపడానికి సహకరించిన తోటి విద్యార్థులు నిర్వాహక కమిటీ సభ్యులు. ఉండవల్లి ఆంజనేయులు. నవీన్ కుమార్ .వెంకట్రావు. శ్రీకాంత్ లకు. నాటి విద్యార్థుల బృందం కృతజ్ఞతలు తెలియజేసింది.

# సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్సై బాబురావు

**వట్టిచెరుకూరు, జనవరి 11, ప్రభాతవార్త :** మండల ప్రజలు సంక్రాంతి పండుగను శాంతియుతంగా, సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఎస్సై బాబురావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో ప్రభాతవార్త ప్రతినిధితో ఎస్సై మాట్లాడుతూ..జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు, డీఎస్పీ బానోదయ పర్యవేక్షణలో సీఐ రామానాయక్ సూచనలతో పండుగ సందర్భంగా మండలంలో ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మండలంలో కోడి పందాలు, జూదం, గుంటాట వంటి నిషేధిత ఆటలు నిర్వహించినా, వాటిలో పాల్గొన్నా చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. కోడి పందాలు నిర్వహిస్తే జంతు హింస నిరోధక చట్టం 1960, ఏపీ జూద నిరోధక చట్టం 1974 కింద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు మండల వ్యాప్తంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. నిర్మానుష ప్రాంతాలు, పొలాలు, గ్రామ శివార్లలో నిషేధిత ఆటలు జరగకుండా డ్రోన్ కెమెరాతో ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. అవసరమైతే ప్రత్యేక పోలీస్ బృందాలతో



దాడులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. యువత కోడి పందాలు, జూదం వంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఇవి కుటుంబాలు, సమాజాన్ని నష్టపరిచే ప్రమాదం ఉందని వివరించారు. అదేవిధంగా మద్యం సేవించి అల్లర్లు సృష్టించే అసాంఘిక శక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సంక్రాంతి సెలవుల్లో విహారయాత్రలకు వెళ్లే వారు తమ ఇంటి వివరాలు, కుటుంబ సభ్యుల వివరాలు సమీప పోలీస్ స్టేషన్‌కు ముందుగా తెలియజేయాల న్నారు. ఇది భద్రతాపరంగా ఎంతో ఉపయోగకరమని తెలిపారు.మండల పరిధిలో ఎక్కడైనా కోడి పందాలు లేదా నిషేధిత ఆటలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారు వివరాలు గోప్యంగా ఉంచుతా మన్నారు. ప్రజల సహకారంతోనే పండుగను ప్రశాంతంగా నిర్వహించవచ్చని, పోలీస్ శాఖ ప్రజల భద్రతకే ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఎస్సై స్పష్టం చేశారు.

# రేపల్లె పురపాలక సంఘంలో దారుణంగా మోసపోయిన టిడ్కో ఇళ్ళ లబ్ధిదారులు

5వ పేజీ తరువాయి

ప్రభుత్వం నిర్ణయించింది.ఒక్కో కుటుంబానికి 300 చదరపు అడుగుల విస్తీర్ణం ప్లాటు వంతున 576 కుటుంబాలకు 12 బ్లాకులు,12 బ్లాకులలో 365 చదరపు అడుగుల విస్తీర్ణం ప్లాట్లు 576,నాలుగు బ్లాకులలో 430 చదరపు అడుగుల విస్తీర్ణం ప్లాట్లు 192 కేటాయిస్తూ ప్రణాళికను రూపొందించారు.300 చదరపు అడుగుల ప్లాట్లు పొందాల్సిన లబ్ధిదారుల వద్ద రూ.500 డిపాజిట్,365 చదరపు అడుగుల ప్లాట్ లబ్ధిదారుల వద్ద రూ.25 వేలు డిపాజిట్,430



చదరపు అడుగుల ప్లాట్ లబ్ధిదారుల వద్ద రూ.లక్ష రూపాయల డిపాజిట్ వసూలుకు అధికారులు నిబంధనలు విధించారు.కొందరు డిపాజిట్లు చెల్లించారు.చెల్లించిన డిపాజిట్లలో 50 శాతం తిరిగి చెల్లిస్తామని వెల్లడించినప్పటికీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల రేపల్లె మండలంలోని లంకెవానిదిబ్బ ప్రాంతంలో పర్యటించిన రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి మాట్లాడుతూ రాష్ట్రంలో టిడ్కో ఇళ్ళ నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని ప్రకటించారు.రేపల్లె టిడ్కో ఇళ్ళ నిర్మాణ పనుల వ్యవహారంలో ఇంకా కదలికలు కనిపించడం లేదని లబ్ధిదారులు ఆందోళనతో ఉన్నారు.

# చిన్న సినిమాలను ఆదరించండి

## షార్ట్ ఫిల్మ్ వేడుకల్లో సినీనటుడు సుమన్ పిలుపు



**తెనాలి టౌన్ జనవరి11(ప్రభాతవార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిన్న సినిమాలను బ్రతికించాల్సిన అవసరం ఉందని ప్రముఖ సినీనటుడు సుమన్ చెప్పారు. ఆదివారం తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ వేడుకల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమావేశానికి ముంబైకి చెందిన నిర్మాత ఎస్.ఎన్.రావు అధ్యక్షత వహించారు. ఆంధ్రాలో సబ్సిడీ పెంచాల్సిన అవసరం ఉందని సుమన్ అభిప్రాయం వ్యక్తం చేసారు.ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ ను కేవలం ఆంధ్ర ప్రదేశ్ లోని ఔత్సాహిక కళాకారుల కిసనే ఏర్పటు చేసిన మా ఏపి వ్యవస్థాపకులు సినీదర్శకుడు దిలీప్ రాజా ను అభినందించారు. ఒటీటీన్‌కటెంట్ యజమాని,ప్రముఖ పారిశ్రామిక వేత్త ఎస్.ఎన్.రావు మాట్లాడుతూ,తన ఓటీటీ ప్లాట్‌ఫారంకు అర్హతగల కథలను దర్శకుడు దిలీప్ రాజా ద్వార తీ సుకుం టానన్నారు.సబ్సిడి పెంపుదల అంశం ప్రభుత్వం పరిశీలనలో ఉందని రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్ శ్రీనివాస్నాయక్ చెప్పారు .203 ఎంట్రీలు రాగా 65 ఎంట్రీలను షార్ట్ లిస్ట్ చేసినట్టు నిర్వాహకుడు దిలీప్ రాజా చెప్పారు . సూపర్ స్టార్ కృష్ణ స్మారక ప్రధమ బహుమతిని విశాఖపట్నంకు చెందిందిన" మహావృక్షం" టీమ్ కు రూ 50,000 / నగదు, ద్వితీయ బహుమతిని శ్రీకాకుళంకు చెందిన " సింహాద్రి అప్పన్న " షార్ట్ ఫిల్మ్ కు మహానటి సావిత్రి స్మారక పురస్కారంతో రూ 30,000/ నగదుబహు మతి,తృతీయ ఉత్తమ ప్రదర్శనగా " అబద్ధం వర్సెస్ నిజం" కు రూ 20000/ నగదుబహుమతిలను సినీ నటుడు సుమన్,నిర్మాత రావు,విశ్రాంత ఐ .ఆర్.ఎస్ అధికారి దోనెపూడి మధు బాబు అందజేశారు. రాచూరు సునీత కు స్పెషల్ కాన్సప్ట్ బహుమతి, ఉత్తమ నటుడుగా మోహన్,ఉత్తమ నటిగా సుజిత,ఉత్తమ కెరెక్టర్ ఆర్టిస్ట్ గా సాయి ప్రకర్ష,బాలనటులుగా హర్షతున్నీసా,శ్రీనివాస్, ఉత్తమ కెరెక్టరునటులుగా పవన్ శర్మ,దర్శకులుగా ఈశ్వర్, త్రివిక్రమ్, నిర్మాగా దినేష్ కదిరి, జ్యోరి ప్రత్యేక బహుమతిని యన్. ఎస్.నాయుడు, గంగాధర్ బహుమతులను అందుకొన్నారు .కార్యక్ర మాన్ని మాఏపి వ్యవస్థాపకులు, సినీదర్శకుడు దిలీప్ రాజా పర్యటన చేశారు.కార్యక్రమంలో కో కన్వీనర్ అచ్చన శ్రీనివాస యాదవ్,సహాయ దర్శకులు గాజులపల్లి రాముడు ,నరేష్ దోనే, సత్య వర్ధన్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రజాలు,కళాకారులు భారీ స్థాయిలో హాజరయ్యారు పోలీస్ బందోబస్తు సమర్ధవంతంగా నిర్వహించారు .

# భక్తి శ్రద్ధలతో కూడారై వేడుక

**పొన్నూరు, జనవరి 11,ప్రభాతవార్త:** పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత సాక్షి శ్రీ భావనారాయణ స్వామివారి దేవాలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం కూడైరే వేడుకను అత్యంత భక్తిశ్రద్ధలతో, కన్నుల పండువగా నిర్వహించారు. వేకువ జామునే భక్తులు తలంటు స్నానాలు ఆచరించి కొత్త బట్టలు ధరించి వేడుకను తిలకించేందుకు దేవాలయానికి వచ్చారు. దేవాలయంలో శ్రీ గోదాదేవి అమ్మవారికి విశేషార్చనలు, విశేష అభిషేకాలు, తదితర పూజాధి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వామి గోవర్ధనం రామకృష్ణ మాట్లాడుతూ ధనుర్మాసంలో 27వ రోజున శ్రీ గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం, తిరుప్పావై, తిరుపళ్ళేచ్చి అనే ద్రవడ ప్రబంధాన్ని నివేదించడం ఎప్పటి నుంచో వస్తున్న సాంప్రదాయం, ఆచారమన్నారు. 27వ రోజున జరిగే వేడుకనే కూడారై వేడుక అంటారు. అంటే అమ్మవారికి నూతనంగా వచ్చిన బియ్యంతో పాయసాన్ని తయారు చేసి పాత్రల ద్వారా సమర్పించే ఒక ముఖ్యమైన వేడుకని చెప్పారు. దీన్నే శ్రీకృష్ణుడిని, గోదాదేవిని పూజించే వేడుకగా కూడా చెప్తారన్నారు. కూడారై రోజున ప్రత్యేంగా 108పాయసపు పాత్రలను స్వామివారికి సమర్పిస్తారు. ఈ వేడుకను తిలకిస్తే అంతా మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం అందులో భాగంగానే గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున భక్తులు దేవాలయానికి తరలి వచ్చారు. భక్తులకు చిన్న చిన్న గంగాళాలతో పాయసాన్ని అందజేశారు. ఈ





కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు శిఖాకొల్లి గుర్నాధరావు, గుడివాడ పవన్, పరాశరం రంగవల్లి, ఆకురాతి అనూరాధ తదితరులు పాల్గొన్నారు. భక్తులకు ఏర్పాట్లు చేశారు.

# పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు రావాలి

## -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**చేబ్రోలు(పొన్నూరు), జనవరి 11,ప్రభాతవార్త:** తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని ఎమ్మెల్యే



ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన చేబ్రోలు కే.సీ.స్కూల్ శత వసంత ఉత్సవాలలో ఎమ్మెల్యే నరేంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉన్న ఊరును, కన్నతల్లిని, చదువుకున్న పాఠశాల, కళాశాలను ఎవరూ మరువకూడదన్నారు. విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వారు చదువుకున్నటువంటి పాఠశాల, కళాశాల అభివృద్ధి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మనలాగే మన తర్వాతి తరాలు చదువుకోవాల్సిన ఉన్నందున వారికి అవసరమైన మౌళిక వసతులు కల్పించేందుకు పూర్వ విద్యార్థులు ముందుకు రావాలన్నారు. కెసీ స్కూల్ శత వసంతాలు జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా శ్రీ విద్యాభివర్ధని సంఘం వారు ముందుకు వచ్చి తమ వంతు కర్తవ్యంగా డిజిటల్ రూమ్‌ను ఏర్పాటు చేయడం, దీన్ని తన చేతుల మీదుగా ప్రారంభించడం ఆనందంగా ఉందని నరేంద్ర స్పష్టం చేశారు. పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలు చేయడంలో లయన్స్‌క్లబ్ ముందంజ

**పొన్నూరు, జనవరి 11,ప్రభాతవార్త:** సేవా కార్యక్రమాలు చేయడంలో లయన్స్‌క్లబ్ ఎప్పుడూ ముందంజలో ఉంటుందని క్లబ్ అధ్యక్షుడు నన్నపనేని రఘునాథ్ అన్నారు. పొన్నూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గుంటూరు సమీపంలోని లాల్‌పురం రోడ్డు ప్రక్కన గుడారాలలో జీవనం సాగిస్తున్న 35కుటుంబాలకు




దుప్పట్లు, పిల్లలకు బిస్కట్లు తదితరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అవసరార్థులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లక్ష్మణరావు, కోశాధికారి పబ్బిశెట్టి త్రినాథ్‌గుప్తా, క్యాబినెట్ అడ్వైజర్ ఆకుల సాంబశివరావు, డిస్ట్రిక్ట్ చైర్మన్ కొల్లిపర సాంబశివారు. దాత పాలేటి సత్యనారాయణ, సూరినేని ఆంజనేయులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన మాజీమంత్రి మాకినేని

**వట్టిచెరుకూరు, జనవరి 11, ప్రభాతవార్త :** గుంటూరు రూరల్ మండలం, ఏటుకూరు గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను టిడిపి సీనియర్ నేత, మాజీమంత్రి డాక్టర్ మాకినేని పెద రత్తయ్య పార్టీ నేతలతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాకినేని మాట్లాడుతూ..సమాజంలో అన్ని కులాలు, మతాలు ఐక్యమత్యంతో ముందుకు సాగినప్పుడే అభివృద్ధి లక్ష్యాలు సాధించుకోగలమని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులందరూ నిరంతరం అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలియజేశారు. గ్రామంలో ఇంకా పలు అభివృద్ధి పనులు చేయించి ప్రజలలో కూటమి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చేయాలని స్థానిక నేతలను కోరారు. పనుల పురోగతిని నాణ్యతను స్వయంగా పరిశీలించి నేతలకు పలు సూచనలు చేశారు.



పనులు త్వరగా పూర్తి చేయాలని, నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మౌళిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చెప్పారు. పనులు వేగవంతం చేయాలని, నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి ఉగ్గిరాల మార్కండేయులు, గుంటూరు నగర కార్యదర్శి నిశ్శంకరావు అమర్నాథ్, ఉగ్గిరాల పూర్ణ, ఆళ్ళ శ్రీను, నల్లక స్వామి, గూడపాటి రమేష్, సుధాకర్, తదితర టిడిపి నేతలు, పాల్గొన్నారు.

# అద్భుతఎడిషన్తో ముగిసిన బ్లెండర్స్‌ప్రైడ్ ఫ్యాషన్ టూర్ 2025

**అమరావతి, జనవరి 11, ప్రభాతవార్త :** బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ 2025, తన అద్భుతమైన ఎడిషన్ తో ముగిసిందని సంస్థ ప్రతినిథులు తెలిపారు. గురుగ్రామ్, జైపూర్, కోల్కతాల వ్యాప్తంగా ఫ్యాషన్ అనుభవాలకు కొత్త ప్రమాణాన్ని నిర్ధారించిందని రాబోయే పరిణామాలకు నాంది పలికే ద వన్ ఎండ్ ఓన్లీ (ఒకే ఒక్కటి)ని సృష్టించిన ఈ టూర్ మూడు వినూత్నమైన కథనాలను సమర్పించిందని, భవిష్యత్విశ్వంలోకి గురుగ్రామ్ ఫ్యాషన్ ను చొప్పించిందన్నారు.

# లయన్స్ జిల్లా చైర్‌పర్సన్‌గా మన్నవ అనసూయాదేవి

**పొన్నూరు, జనవరి 11,ప్రభాతవార్త:** లయన్స్ సాంస్కృతిక విభాగం జిల్లా చైర్‌పర్సన్‌గా పట్టణానికి చెందిన మన్నవ అనసూయాదేవిని నియమిస్తూ లయన్స్‌క్లబ్ పెద్దలు ఉత్తర్వులు జారీ చేశారు. అనసూయాదేవి లయన్స్‌క్లబ్‌లో సభ్యత్వం తీసుకున్న తర్వాత లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళ అధ్యక్షురాలు పనిచేసి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి



లయన్స్‌క్లబ్ ఉన్నత నాయకుల గుర్తింపు పొందారు. దీంతో అనసూయాదేవి సేవలను జిల్లాస్థాయిలో ఉపయోగించుకనేందుకు సాంస్కృతిక విభాగం చైర్‌పర్సన్‌గా నియమించారు. ఈ సందర్భంగా అనసూయాదేవి మాట్లాడుతూ తనపై నమ్మకంతో చైర్‌పర్సన్‌గా నియమించడం ఆనందంగా ఉందన్నారు. లయన్స్ పెద్దల నమ్మకాన్ని వమ్ము చేయకుండా శక్తివంచన లేకుండా ఇచ్చిన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తానన్నారు. చైర్‌పర్సన్‌గా నియమించడం అంటే తన బాధ్యత మరింత పెరిగినట్లు భావిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా అనసూయాదేవిని స్వర్ణపురి మహిళా క్లబ్ సభ్యులు అభినందించారు.

# కష్టపడి పనిచేసే కార్యకర్తకు న్యాయం చేస్తాం


## -వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

**పొన్నూరు, జనవరి 11,ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి



మురళీకృష్ణ అన్నారు. కొత్తగా నియామకమైన అనుబంధ విభాగాల నాయకులు ఆదివారం అంబటి మురళీకృష్ణను కలిసి కృతజ ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో కూడా వివిధ అనుబంధ విభాగాలను త్వరితగతిన పూర్తి చేసి పార్టీ పటిష్టతకు ఐకమత్యంతో కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అధికార పార్టీ చేస్తున్న అరాచకాలు, అక్రమాలు, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. చేబ్రోలు మండలంలో నూతనంగా నియామకమైన వారు అంబటిని కలిసిన వారిలో ఉన్నారు.

## మహిళల హాకీ ఇండియా లీగ్‌లో
# ఛాంపియన్‌గా ఎస్‌జి పైపర్స్
### ఫైనల్లో బెంగాల్ టైగర్స్ ఓటమి




**న్యూఢిల్లీ:** మహిళల హాకీ ఇండియా లీగ్, 2025-26 ఫైనల్లో ఎస్‌జి పైపర్స్ ఛాంపియన్‌గా నిలిచింది. మ్యాచ్ 1-1తో డ్రాగా ముగిసిన తర్వాత షూటౌట్‌లో 3-2 తేడాతో శ్రాచి బెంగాల్ టైగర్స్‌ను ఓడించి పైపర్స్ మహిళల హీరో హాకీ ఇండియా లీగ్ టైటిల్‌ను దక్కించుకుంది. హోరాహోరీగా జరిగిన ఫైనల్లో రెండు జట్లు 1-1 గోల్స్ తో సరిపెట్టుకున్నాయి ఆ తర్వాత నిర్ణయాత్మక షూటౌట్‌లో పైపర్స్ పైచేయి సాధించింది. 16వ నిమిషంలో శ్రాచి బెంగాల్ టైగర్స్ మొదటి గోల్ చేసింది. టైగర్స్ హాఫ్ టైమ్ వరకు స్వల్ప ఆధిక్యాన్ని కొనసాగించింది, పెనాల్టీ కార్నర్‌ల ద్వారా స్కోరును పెంచకుండా మరిన్ని అవకాశాలను సృష్టించింది. 53వ నిమిషంలో ప్రీతి దూబే బ్యాక్‌హ్యాండ్ ప్రయత్నం గోల్ కీపర్ స్టిక్ నుండి తప్పించుకుని నెట్‌లోకి దూసుకెళ్లి సమానత్వాన్ని పునరుద్ధరించడంతో వారి పట్టుదల ఫలించి స్కోరు సమం చేసింది. నిర్ణీత సమయంలో ఏ జట్టు విజేతను కనుగొనలేక పోవడంతో, ఛాంపియన్‌షిప్‌ను షూటౌట్‌లో నిర్ణయించారు. పైపర్స్ టైటిల్‌ను దక్కించుకోవడంలో సోలంకి మెరిశాడు. షూటౌట్‌లో పైపర్స్ కెప్టెన్ నవనీత్ కౌర్, జువానా కాస్టెల్లారో, లోలా రియరా తమ ప్రయత్నాలను గోల్‌గా మార్చగా, గోల్ కీపర్ బన్సారి సోలంకి పెనాల్టీ స్ట్రోక్‌తో సహా మూడు కీలకమైన సేవ్‌లతో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది. ఫలితంగా 3-2 షూటౌట్ విజయంతో పైపర్స్ ప్రతిష్ఠాత్మక లీగ్ టైటిల్‌ను కైవసం చేసుకుంది.

## జాతీయ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో
# జాదుమణికి కిరీటం



**న్యూఢిల్లీ:** బాక్సింగ్ ప్రపంచ కప్ ఫైనల్స్ రజత పతక విజేత జాదుమణి సింగ్ దూకుడుతో అంతర్జాతీయ, ఎస్‌ఎస్‌సిబి సహచరుడు పవన్ బర్త్వాల్‌ను ఓడించి పురుషుల 50-55 కిలోల విభాగంలో తన తొలి సీనియర్ జాతీయ కిరీటాన్ని గెలుచుకున్నాడు. పోటీల చివరి రోజున జదుమణి, పవన్ మధ్య పోరు ఉత్కంఠంగా సాగింది. చివరకు జదుమణి చేతిలో పవన్ ఓటమి చెందడంతో 5:0 తేడాతో బంగారు పతకాన్ని సాధించాడు. ఇక కొన్ని నిమిషాల తర్వాత ఎస్‌ఎస్‌సిబికి చెందిన ఆదిత్య ప్రతాప్ (పురుషుల 60-65 కిలోలు) హిమాచల్‌కు చెందిన అభినాష్ జామ్వాల్‌పై 3:2 తేడాతో విజయం సాధించగా, అంకుష్ (పురుషుల 75-80 కిలోలు) మల్సామ్‌త్లుంగాను ఓడించి తమ తొలి సీనియర్ జాతీయ టైటిళ్లను కైవసం చేసుకున్నాడు. మహిళల విభాగంలో, ఎస్‌ఎస్‌సిబి కి చెందిన ప్రీతి (51-54), ప్రాంజల్ యాదవ్ (60-65), రైల్వేస్‌కు చెందిన ప్రియా (57-60), అల్ఫియాన్ ఖాన్ (80+) తమ తొలి సీనియర్ జాతీయ బంగారు పతకాలను సాధించారు. అలాగే ప్రపంచ ఛాంపియన్ మీనాక్షి మహిళల 4548 కిలోల బరువు విభాగంలో ఆర్‌ఎస్‌పిబికి చెందిన మంజు రాణిపై 5:0 తేడాతో విజయం సాధించి తన ఆధిపత్యాన్ని చాటుకుంది.

# న్యూజిలాండ్ వన్డేల్లో రన్నింగ్ బ్యాటర్స్
### 150 పైన రన్స్ చేసిన భారత్ ప్లేయర్స్




**న్యూఢిల్లీ:** భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగే వన్డే సిరీస్‌లో చాలా రికార్డులు బద్దలవుతాయి. కానీ ఏ భారతీయ బ్యాట్స్‌మన్ అయినా అత్యధిక స్కోరు రికార్డు చేస్తాడా లేదా అనే దానిపై అందరి దృష్టి ఉంటుంది. భారత్, న్యూజిలాండ్ మధ్య వన్డేల్లో తలపడినప్పుడల్లా ఇప్పటి వరకూ అత్యధిక స్కోర్లు నమోదయ్యాయి. ముఖ్యంగా భారత గడ్డపై జరిగిన మ్యాచ్‌లలో పరుగులు పుష్కలంగా ఉన్నాయి. న్యూజిలాండ్‌తో జరిగిన స్వదేశీ వన్డేల్లో కూడా భారత బ్యాట్స్‌మెన్ ఐదుగురు 150, అంతకంటే ఎక్కువ పరుగుల స్కోర్లు సాధించారు. ఇందులో ఒక డబుల్ సెంచరీ కూడా నమోదైంది.

భారత వన్డే కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ న్యూజిలాండ్‌తో జరిగిన స్వదేశీ వన్డే మ్యాచ్‌లో డబుల్ సెంచరీ చేసిన జాబితాలో చేరాడు. జనవరి 2023లో న్యూజిలాండ్‌తో హైదరాబాద్ జరిగిన వన్డేలో గిల్ 149 బంతుల్లో 19 ఫోర్లు, 9 సిక్సర్లతో 208 పరుగులు చేశాడు. ఇది ఇప్పటివరకు కివీస్ జట్టుపై భారత బ్యాట్స్‌మన్ చేసిన అత్యధిక వన్డే స్కోరు. టీమ్ ఇండియా 9 వికెట్లకు 349 పరుగులు చేయగా, న్యూజిలాండ్ కూడా 337 పరుగులు చేసింది. అలాగే న్యూజిలాండ్‌పై భారత్ బ్యాట్స్‌మెన్ సచిన్ టెండూల్కర్ అత్యధిక వన్డే స్కోరు రికార్డును కలిగి ఉన్నాడు. 1999లో హైదరాబాద్ వన్డేలో న్యూజిలాండ్‌పై సచిన్ టెండూల్కర్ 186 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. కేవలం 150 బంతుల్లోనే మాస్టర్ బ్లాస్టర్ 20 ఫోర్లు, 3 సిక్సర్లు బాదాడు. ఇక వన్డే రికార్డుల గురించి విరాట్ కోహ్లి గురించి ప్రస్తావించకుండా మాట్లాడటం అసాధ్యం. 2016 అక్టోబర్‌లో జరిగిన సిరీస్‌లోని మూడవ వన్డేలో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో కోహ్లి అజేయంగా 154 పరుగులు చేశాడు. మొహాలీలో జరిగిన ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ 285 పరుగులు చేసింది. లక్ష్యాన్ని ఛేజ్ చేసిన కోహ్లి 134 బంతుల్లో 16 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 154 పరుగులు చేశాడు. భారత్ మాజీ కెప్టెన్, మాజీ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ 1999 నంబరులో హైదరాబాద్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 153 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 376/2 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. హైదరాబాద్‌లో 3వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన ద్రవిడ్ 196 నిముషాల ఆటలో 15 ఫోర్లు, 2 సిక్సులు ఉన్నాయి. అగే 1999 నవంబరులో గ్వాలియర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లోని మూడవ వన్డేలో భారత్ మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ అజేయంగా 153 పరుగులు చేశాడు. క్రీజులో 225 నిముషాల్లో 18 ఫోర్లు, 3 సిక్సర్లు బాదాడు.

## బ్రిస్బేన్ ఇంటర్నేషనల్ రాణిగా సబలెంకా



**న్యూఢిల్లీ:** వరల్డ్ నంబర్ 1 అరినా సబలెంకా బ్రిస్బేన్ ఇంటర్నేషనల్ రాణిగా నిలిచింది. తన కెరీర్‌లో 22వ డబ్ల్యూటిఎ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఆదివారం పాట్ రాఫ్టర్ అరీనాలో జరిగిన పోటీలో 1 గంటా 18 నిమిషాల్లో మార్తా కోస్ట్యుక్‌ను 6-4, 6-3 తేడాతో ఓడించిన సబలెంకా తన బ్రిస్బేన్ ఇంటర్నేషనల్ కిరీటాన్ని విజయవంతంగా తిరిగి పొందింది. సబలెంకా తొలి సెట్‌లో 3-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లడంతో ఆమె ప్రారంభంలోనే ఒత్తిడిని పెంచింది. కానీ కోస్ట్యుక్ వరుసగా మూడు గేమ్‌లను గెలిచి సెట్‌ను 3-ఆల్‌తో సమం చేసింది. కానీ 23 ఏళ్ల సబలెంకా స్వల్ప సమయంలో కోలుకుని తీవ్రతను పెంచి ఐదు బ్రేక్ పాయింట్లలో రెండవదాన్ని 40 నిమిషాల మొదటి సెట్‌ను కైవసం చేసుకుంది. సబలెంకా వరుసగా ఆరు గేమ్‌లతో రెండో సెట్‌ను తన ఆధిక్యంలోకి తెచ్చుకుని 3-0తో దూసుకువెళ్లింది. కాంబినేషన్ డ్రాప్ షాట్ ప్లస్ క్రాస్‌కోర్ట్ ఫోర్‌హ్యాండ్ విన్నర్‌తో ఆమె 4-1తో తన హోల్డ్‌ను కొనసాగించింది, తదుపరి కొన్ని గేమ్‌ల తర్వాత మ్యాచ్‌ను సునాయాసంగా ముగించింది. కాగా ఈ వారం అంతా ఒక్క సెట్ కూడా కోల్పోకుండానే బెలారసియన్ క్రీడాకారిణి ట్రోఫీని గెలుచుకుంది. ఆస్ట్రేలియాలో సబలెంకాకు ఇది ఐదవ టైటిల్ మరియు ఆమె కెరీర్‌లో మొత్తం 22వ టైటిల్. వీనస్ విలియమ్స్ మరియుఇగా స్వియాటెక్ తర్వాత,క్రియాశీల క్రీడాకారిణులలో మూడవ అత్యధిక డబ్ల్యూటిఎ టూర్‌టైటిళ్లకోసం విక్టోరియా అజరెంకాను అధిగమించింది.సీజన్‌ఓపెనింగ్ డబ్ల్యూటిఎ 500 టైటిల్‌ను నిలబెట్టుకున్న ముగ్గురు మహిళలలో సబలెంకా ఒకరిగా నిలిచింది.

# యుపి కబడ్డీ లీగ్‌లో ఛాంపియన్‌గా కాశీ కింగ్స్
### లక్నో లయన్స్ ఓటమి



**న్యూఢిల్లీ:** ఉత్తరప్రదేశ్ కబడ్డీ లీగ్ హైప్రెజర్ ఫైనల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన తర్వాత లక్నో లయన్స్‌ను 38-32 తేడాతో ఓడించిన కాశీ కింగ్స్ సీజన్ 2 ఛాంపియన్‌గా నిలిచింది. ఆదివారం జరిగిన ఈ ఫైనల్ భారీ అంచనాలతో రెండు జట్లు సీజన్‌లో ప్రవేశించాయి. కాశీ కింగ్స్ తన ప్రత్యర్థి లక్నో లయన్స్ రక్షణాత్మక లోపాలను తమకు అనుకూలంగా మార్చుకుంది. ముఖ్యంగా లక్నో లయన్స్ రక్షణాత్మకంగా స్థిరపడటంలో ఎదుర్కొన్న అనిశ్చితిని కాశీ కింగ్స్ ఉపయోగించుకుంది. లక్నో డిఫెన్స్ నుంచి పదే పదే తప్పులు చేస్తూ మొదటి అర్థభాగం అంతా ఒక్క టాకిల్ పాయింట్ కూడా నమోదు చేయకపోవడంతో ఈ ప్రభావం స్కోరు బోర్డుపై స్పష్టంగా కనిపించింది. కింగ్స్ నియంత్రిత దాడులు, తెలివైన ఆట నిర్వహణ ద్వారా నిరంతర ఒత్తిడిని ప్రయోగించడంతో లక్నో మొదటి అర్థభాగంలో ఆలౌట్ అయింది. దీని వలన కాశీ విరామ సమయానికి 6 పాయింట్ల ఆధిక్యంలోకి వెళ్ళింది. రెండవ అర్థభాగంలో కూడా కింగ్స్ తమ జోరును కొనసాగించింది. పునఃప్రారంభమైన మూడు నిమిషాల్లోనే, వారు లక్నో లయన్స్‌పై మరో ఆలౌట్ చేసి, వారి ఆధిక్యాన్ని 11 పాయింట్లకు పెంచి పట్టును మరింత పెంచుకున్నారు. లక్నో లయన్స్ దూకుడుగా రైడింగ్ చేయడం, వేగవంతమైన పరివర్తనల ద్వారా తిరిగి రావడానికి ప్రయత్నించింది, మార్జిన్‌ను క్లుప్తంగా తగ్గించి పోటీని సజీవంగా ఉంచింది. అయితే చివరి క్షణాల్లో నిర్ణయాత్మక సూపర్ టాకిల్ లక్నో యొక్క చివరి పుష్‌ను నిలిపివేసి, ఛాంపియన్‌షిప్‌ను సమర్థవంతంగా ముగించింది. కాశీ కింగ్స్ 38-32 విజయంతో ఫైనల్‌ను ముగించింది.



# త్రైమాసిక రాబడులు, ద్రవ్యోల్బణ గణాంకాలే కీలకం

**ముంబయి, జనవరి 11:** స్టాక్ మార్కెట్లకు ఈవారం మూడో త్రైమాసిక కార్పొరేట్ లాభాలు, అనేక బ్లూచిప్ కంపెనీల ఆదాయ వ్యయాల వివరాలు కీలకం కానున్నాయి. అలాగే ప్రపంచ మార్కెట్లధోరణులు, ద్రవ్యోల్బణ గణాంకాలు వంటివికూడా ఇన్వెస్టర్లకు దిక్సూచిగా ఉంటాయని తెలుస్తోంది. విదేశీ ఇన్వెస్టర్ల ట్రేడింగ్ కార్యకలాపాలుకూడా సెన్సెక్స్ నిఫ్టీకు కీలకం అవుతాయి. ఇన్వెస్టర్లు ఈవారంలో రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాలపై ఫోకస్‌పెంచుతారు. అలాగే టోకుధరలసూచీ ద్రవ్యోల్బణం, ఐటి, బ్యాంకింగ్, ఆర్థికసేవలు, ఇంధన రంగాల కంపెనీల త్రైమాసిక ఫలితాలు కూడా కీలకం అవుతాయని రెలిగేర్ బ్రోకింగ్ ఎస్వీపీ అజిత్‌మిశ్రా పేర్కొన్నారు. ఇక అంతర్జాతీయ మార్కెట్ల ధోరణులు, ట్రంప్ సుంకాలపై అమెరికా సుప్రీంకోర్టు ఇవ్వబోయే తీర్పులు కూడా కీలకం అవుతాయని అంచనా. వీటికితోడు ప్రపంచ దేశాల్లో కొనసాగుతున్న భౌగోళిక ఉద్రిక్తతలు ఒకింత ప్రభావం పడే అవకాశం ఉంది. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు, అమెరికా ముడి చమురుధరలు, ఎంసిఎక్స్‌లో పసిడిధరలు వంటివి ఈ వారం మార్కెట్లకు దిశానిర్దేశం చేస్తాయని అంచనా.

# ఏడు కంపెనీల్లో రూ.3.64లక్షల కోట్లు క్షీణించిన మార్కెట్ క్యాప్

**న్యూఢిల్లీ, జనవరి 11:** దేశంలోని టాప్ పది భారీ కంపెనీల్లో ఏడు కంపెనీల మార్కెట్ విలువలు 3.64 లక్షలకోట్లు క్షీణించాయి. వీటిలో రిలయన్స్‌ఎ క్కువ నష్టపోయింది. గత వారంలో బిఎస్‌ఇ బెంచ్‌మార్క్ సూచీ 2185.77పాయింట్లు క్షీణించింది. భారతీయ ఈక్విటీ మార్కెట్లు గత వారం మొత్తంప్రతికూలంగానేనడిచాయి. అమెరికా సుంకాల హెచ్చరికలు, భౌగోళిక ఉద్రిక్తతలు మార్కెట్లకు ప్రతికూలం అయినట్లు ఎన్‌రిచ్ మనీ సిఇఒ పోన్ముడి ఆర్ వెల్లడించారు. రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టిసిఎస్, భారతి ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, బజాజ్‌ఫైనాన్స్, ఎల్‌అండ్‌టి కంపెనీలు మార్కెట్ విలువలు భారీగా క్షీణించాయి. ఐసిఐసిఐబ్యాంకు, భారతీయ స్టేట్‌బ్యాంకు, హిందూస్థాన్‌యూనిలీవర్లు మాత్రమే లాభపడ్డాయి. రిలయన్స్ మార్కెట్ విలువలు 1,58,532.91 కోట్లు క్షీణించి రూ.19,96, 445.69 కోట్లకు చేరింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు విలువలు కూడా 96,153.61 కోట్లు క్షీణించి రూ.14,44,150.26 కోట్లకు చేరింది. భారతి ఎయిర్‌టెల్ 45,274.72 కోట్లు క్షీణించి రూ.11,55,987.81 కోట్లకు చేరింది. బజాజ్‌ఫైనాన్స్‌కూడా 18,729.68 కోట్లు క్షీణించి 5,97,700.75 కోట్లకు చేరినట్లు డేటా చెపుతోంది. ఇక ఎల్‌అండ్‌టి మార్కెట్ విలువలు 18,728.53 కోట్లు క్షీణించి రూ.5,53,912.03 కోట్లకు చేరింది. టిసిఎస్ రూ.15,232.14 కోట్లు క్షీణించి రూ.11,60,682.48 కోట్లుగా ఉందని తేలింది. ఇక ఇన్ఫోసిస్ మార్కెట్ విలువలుకూడా 10,760.59 కోట్లు క్షీణించి రూ.6,70,875 కోట్లకు చేరింది. ఇక ఐసిఐసిఐబానయంకు మార్కెట్‌క్యాప్ మాత్రంరూ.34,901.81 కోట్లు పెరిగి రూ.10,03,674.95 కోట్లుగా ఉంది. ఇక హిందూస్థాన్ యూనిలీవర్ ఎంకాప్ 6097.19 కోట్లు క్షీణించి రూ.5,57,734.23కోట్లకు చేరింది ఎస్‌బిఐ కూడా రూ.599.99 కోట్లు పెరిగి 9,23,061.76 కోట్లకు చేరింది. నష్టాలు ఎదురయినా టాప్ పదిలో రిలయన్స్ ఇప్పటికీ టాప్‌స్థాయిలోనే ఉంది. హెచ్‌డిఫ్‌సి, టిసిఎస్, భారతి ఎయిర్‌టెల్,ఐసిసిఐబ్యాంకు, ఎస్‌బిఐ, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, హిందూస్తాన్ యూనిలీవర్, ఎల్‌అండ్‌టిలు తర్వాతి స్థానాల్లో నిలిచాయి.





# ప్రాధాన్యేతర పిఎస్‌ఇలను ప్రైవేటీకరించడమే మేలు



### కేంద్రానికి సిఐఐ ప్రతిపాదనలు

**ముంబయి, జనవరి 19:** లాభదాయకత లేని ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడంద్వారా పారిశ్రామిక ప్రగతికి బాటలు వేయాలని, దీనివల్లస్థిరమైన మూలధన వ్యయం కూడా అందుతుందని పారిశ్రామిక సంఘాల సమాఖ్య సిఐఐ కేంద్రానికి విజ్ఞప్తిచేసింది. ప్రభుత్వరంగ సంస్థలప్రైవేటీకకరణ అనేది ఫాస్ట్‌ట్రాక్‌లో జరగాలని సూచించింది. కేంద్ర బడ్జెట్‌కు సంబంధించి ముందస్తుప్రతిపాదనలను సిఐఐ అందించింది. ప్రైవేటీకరణ వ్యూహం వల్ల ప్రభుత్వం నిధులు సమీకరిస్తుందని, అభివృద్ధి ప్రాధాన్యతలు పెరుగుతాయని సూచించింది. సామర్థ్యం పెరిగి, టెక్నాలజీ వర్తింపు కూడా సాధ్యం అవుతుందని, ప్రపంచస్థాయి పోటీతత్వం అలవడుతుందని సూచించింది. అంతేకాకుండా విదేశీ ఇన్వెస్టర్ల రాకతో ప్రైవేటు భాగస్వామ్యం కూడా పెరుగుతుందని సిఐఐ సూచించింది. సిఐఐ డైరెక్టర్‌జనరల్ చంద్రజీత్ బె.ర్జీ మాట్లాడుతూ ప్రైవేటు సంస్థల భాగస్వామ్యం, కొత్తకొత్త సృజనాత్మక ఒరవడులతోనే భారత్ వృద్ధి ఆధారపడి ఉందని, ప్రైవేటీకరణ పాలసీ ఇపుడు కీలకంగామారుతోందని, వికసిత్‌భారత్ లక్ష్యసాధనలో పారిశ్రామి కరంగ వృద్ధికూడా అవసరమని సూచించింది. ప్రభుత్వ వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహరణను వేగవంతంచేయాలని, ప్రస్తుతం ఉన్న అన్ని పిఎస్‌ఇల్లో లాభదాయకత లేని ప్రధానం కాని రంగాలనుప్రైవేటీకరించాలని లేదా పెట్టుబడులను ఉపసంహరించడంశ్రేయస్కరమని సూచించింది. ఇందుకు నాలుగంచెల వ్యూహం అవసరమని డిమాండ్ ఆధారిత వైఖరి అవసరమిన,ఎంపికచేసిన ప్రభుత్వరంగసంస్థలనే ముందు పెట్టుబడులు విత్‌డ్రా చేయాలని, ఇన్వెస్టర్ల ఆసక్తిని కూడా గమనించాలని, డిమాండ్ తగ్గితే వేచిచూసే ధోరణి అవసరమని బెనర్జీ సూచించారు. ప్రైవేటీకరణ పైప్‌లైన్‌కు మూడేళ్ల కాలవ్యవధి ఉండాలని,దఈనివల్ల వాటి లావాదేవీలు కూడాప ఎరుగుతాయన్నారు. ఈ ప్రైవేటీకరణ పర్యవేక్షించేందుకు ఒక స్పష్టమైన సంస్థాగత వ్యవస్థను ఏర్పాటుచేయాలనిసూచించింది.ఈ బోర్డులో పారిశ్రామికరంగం, లీగల్ నిపుణులు కూడా ఉండాలన్నారు. ఇకకీలకంగా లేని ప్రభుత్వరంగసంస్థలను పూర్తిస్థాయిలో ప్రైవేటీకరించడమే మేలని లేనిపక్షంలో ముందు ప్రభుత్వం తన వాటాను 51శాతానికి తగ్గించుకోవాలనిసూచించింది. ఆ తర్వాత క్రమేపీ 33శాతం, 26శాతానికికూడా తగ్గించాలని సిఐఐ సూచించింది. మొత్తం 78 పిఎస్‌ఇల్లో ప్రభుత్వ వాటాను 51శాతానికి తగ్గించుకుంటే రూ.10 లక్షలకోట్లు రాబడులు వస్తాయని అంచనావేసింది. మొదటి రెండేళ్లలో 55 పిఎస్‌ఇల్లో ప్రభుత్వ వాటా 75శాతం లేదా అంతకుమించి తగ్గిస్తే 4.6 లక్షల కోట్లు వస్తాయని, దశలవారీగా తగ్గించుకుంటే మరో 5.4లక్షలకోట్లు రాగలవని సిఐఐ వెల్లడించింది.



## మైక్రో ఫర్టిలైజర్స్‌పై 5% జిఎస్టీని అమలు చేయాలి

**న్యూఢిల్లీ, జనవరి 11:** భారతీయ సూక్ష్మ ఎరువుల ఉత్పత్తి సంఘం జిఎస్టీని అన్ని ఎరువులపైనా ఐదుశాతానికి తగ్గించాలని సూచించింది. ఎరువుల నియంత్రణ ఉత్తర్వుల కింద ఈ మినహాయింపు ఇవ్వాలని, అలాగే అదనంగా వసూలుచేసిన జిఎస్టీని రీఫండ్ చేయాలని సూచించింది. అంతేకాకుండా మైక్రో ఫర్టిలైజర్ కంపెనీలకోసం ఏకీకృత లైసెన్సింగ్ వ్యవస్థ అను నసరించాలని కోరింది. జిఎస్టీ 2.0ఒక చరిత్రాత్మక సంస్కరణ అని జిఎస్టీని 12నుంచి ఐదుశాతానికి తగ్గించడంవల్ల ఒకటో షెడ్యూలులోని ఉత్పత్తులు అన్నీ కూడా ఈ ప్రయోజనం పొందుతాయని వెల్లడించింది. అయితే ఈ మైక్రో ఫర్టిలైజర్ ఉత్పత్తిదారులు ఇన్వర్టడ్ సుంకాల వ్యవస్థను ఎదుర్కొనాల్సి వస్తోందని, ముడిసురుకులు, సేవలపై అత్యధిక జిఎస్టీ పడుతోందని ఆందోళన వ్యక్తంచేసారు. దీనివల్ల ఉత్పత్తిదారులకు వర్కింగ్ క్యాపిటల్ లాక్‌అవుతోందని సంఘ అధ్యక్షుడు రాహుల్ మిర్చందాని చెప్పారు. ఇందుకోసంముందు ఒకేవిధమైన ఐదుశాతం జిఎస్టీని అన్ని ఎరువులపైనా అమలు చేయాలని కోరారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14